విజ్ఞాపనము.

"ఒనరసద్విద్య యెందున్నఁ గొనఁగవలయు"

ఆర్యవర్యులారా !

నేనొకసారి, మూఁడేండ్ల క్రిందటఁ గాకినాడకు రెండుక్రోసుల దూరమునంగల కరపయనుగ్రామమునకు బంధువులింటజరగిన వివాహమునకుఁ జనియుంటిని. అపుడందొక యీడిగెకులమునాతఁడు భారతకథను రాత్రులయందు "ఆకపద" మని పాడఁజొచ్చెను. పెండ్లిపందిరికి సమీపమున నిది జరగుచుండుటచే నేనక్కడఁ గూర్చుండి వింటిని, భారతములోనున్న కొన్ని విషయములు వేఱువిధముగాఁ గారణముల నూర్చి చెప్పఁబడియుండుట వినినప్పటినుండియు నాకీతీరే యిట్లుగా నొక నాటకము వ్రాయవలయునని బుద్ధిపుట్టినది. ఇక్కాలంబున విద్యాధికులమనుకొనువారు పూర్వులమార్గముననుసరింపఁ జాలక యీ సంగతి వెల్లడికాకుండఁ దామేదో క్రొత్తమార్గముం ద్రొక్కితిమనియు నెల్లరు నామార్గముననే నడువవలయుననియుఁ జెప్పుచుండుటచే నశక్తియుదుర్జనత్వమను న్యాయమున నేనును బుక్కిటిపురాణములంగ్రహించి వ్రాయుటయు నాగ్రంథమునే గౌరవింపఁదనుటయు లోకమునకు రుచింపదనియు నాకిప్పుడు తెలిసినది. మఱియు రాజశేఖరాదిపూర్వపండితవిరచితంబులగు భారతనాటకములుండ నిప్పటికవిరాజశేఖరులగు తిరుపతి వేంకటేశ్వర కవుల భారతనాటకము లనేకములుండ నాయీ యల్పగ్రంథమును బైటఁబెట్టుట యతిసాహసమనియు గ్రహించితిని.

"చ. తెలివియొకింతలేని యెడఁ దృప్తుఁడనై కరిభంగిసర్వముం
దెలిసితినంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లి యిప్పుడు
జ్వలమతులైన పండితులసన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాఁడనై మెలఁగి తెంగతమయ్యె నితాంతగర్వముల్."

ఇట్లు విద్వద్విధేయుఁడు,

క్రొత్తపల్లి సూర్యారావు.

శ్రీమదుమారమణాయనమః.

దుర్యోధనాభిమానము.

ప్రథమాంకము.

చ. సవనముఁ జూడఁ బిల్వని విచారముచే జనకుండు చేసెఁ ద
న్నవమతి యంచు; వచ్చిన ననాదృతిఁ జూపెను మామ యంచు; మే
నువిడువ, యజ్ఞవాటమును నగ్గొనరింపఁగ, మూలమూచు కాం
భవిని గిరీశుఁ గొన్న యభిమానము మీయవమాన మీఁగుతన్. 1

గీ. అలకుమారాస్త్రసందర్శనార్థకృతస, మయసముద్భూతసంతోషమయహృదబ్జు
నాంబికేయుని గని మందహాసరుచిర, మైనహరుమోము సభ్యులకనయమోము. 2

నాంద్యంతమున సూత్రధారుఁడు—(ఆలోచించుచు నిలువంబడును)

నటి—(ప్రవేశించి) నాథా! మొదటనే యిట్టి సందేహాస్పదమగు నాశీర్వాదము వినఁబడినదేమి?

సూత్ర—ప్రాణేశ్వరి! నాదోషమిందిసుమంతయు లేదు.

నటి—(చేతులునలఁచుకొనుచు) దీనికాదికారణు లింకొకరున్నారా?

సూత్ర—ఒకరా, యిద్దఱా, ముగ్గురా! కులవృద్ధుల నేమియనుటకుం జాలను.

నటి—కులవృద్ధులనఁగా?

సూత్ర—అది తెలియకయే నీవు తొట్రుపడుచున్నదానవు.

నటి—స్త్రీసహజమగు నల్పజ్ఞానముచే నీప్రస్తావన సభవారికిఁగూడఁ దొట్రుపాటుఁ గలిగించునేమో యని వెఱచుచు వారియెడ నపచారముం గావించుచుంటిని.

సూత్ర—ఆయపచారమునకై సభాస్తారులను బ్రార్థించి ప్రసన్నులం జేసికొనుము.

చ. వినుము ప్రదర్శనం బనిన వెన్కటిగాథలఁ బొల్లుమాటలం
బనువుచుఁ బూనగ్రుచ్చినటు పల్కుటగా దితివృత్తచిత్ర సం
జనితమునంబు వేత్తలఁ బ్రసాదరసాంబుధిఁ దేల్పఁగాఁదగుం
గనవె వినంగలేదె రసికప్రవరుల్నుఁగాంచి మెచ్చుటల్. 3

నటి—అట్లయిన నే నాటకముఁ బ్రయోగించుట కార్యులు నియోగించిరి.

సూత్ర—అదినీవు ముందుగ వినఁదగినదిదే.

గీ. ఒక్కఁడానికంటెఁ నొక్కటియెక్కటి, యీఁడుదీయవంచుఁ నెల్లజనులుఁ
బ్రస్తుతించునట్టిఁ రామననూర్యరా, యాభిధేయ నాటఁకాళి వెలయు.

అందు నాల్గవదానిం బ్రవీణులరగు మీరుప్రదర్శింపవలసిన దని సెలవిచ్చిరి.

నటి—మేలు, మేలు, దుర్యోధనాభిమానమా! (ఆలోచించి) తెలిసినది. నాథా! మీ
రనిన ముప్వురిలో గ్రంథకర్తయైనంతనె వ్యాసమహర్షిం జేర్చినారే!

సూత్ర—ఆగ్రంథకర్తయే యీగ్రంథకర్త! కారణుఁడే యాతఁడు.

నటి—(ఆలోచించి) సుబలరాజు తనమనుముల నూర్వుర శపించెంగావున నతండొక కార
ణము కావచ్చునుగాని యేపాపమెఱుఁగని భీష్ముని జేర్చినారేల?

సూత్ర—వ్యాసమహర్షి యుఁగాక భీష్ముండునుగాకున్న నొరులెవ్వరు?

నటి—శాంతనవుని దోషమిందేమి కలదు?

సూత్ర—వారమృతవాక్కులు. వారిదిదోషమనరాదు. దైవచోదితులై యట్లందురు.

నటి—పాపము శాంతించుఁగాక! దైవప్రేరణముచే దేవవ్రతుఁడేమి విరుద్ధవాక్యముం బ
లికినాఁడో!

సూత్ర—చ. జనపతి యాంబికేయునకుఁ సౌబలఁ బెండ్లియొనర్తు మేని వ
ర్ధనమగు వంశమంచును బృఁథాసతిఁ బాండునిగూర్తు మేని వె
ల్గును గులమం చయుత్నముగఁ గొల్వునఁబల్కెను నాఁడుగోలె నా
కనవరతంబును న్మదికిఁనందు స్ఫురించు నమంగళార్థముల్. 5

నటి—నాథా! యీపండితమండలి యెదుట నే నీమాటలలోని శ్లేషార్థములు తీయసా
హసించుచున్నదానను. వర్ధనమగునన్న వృద్ధియగుననియు ఛేదనమగు ననియుం గ
లదుగాని వెల్గుననినఁ దప్పేమి ప్రకాశించుననికాదా! ఒక యశుభవాక్య మొకశు
భవాక్యముచేఁ గొట్టుఁబడునేమో.

సూత్ర—వెల్గునఁ బ్రకటముగ మండునని తోఁచుటలేదా.

నటి—(నిశ్చేష్టతదోఁప) ఎంతవారైననేమి. దైవవిలసితమున నోరుజాఱినదిగదా!

సూత్ర—అందులకై విచారింపకుము. ప్రస్తుతాంశమునకై కడఁగుము.

గీ. ఎఱుఁగరాక పుట్టుఁ నెడరున కెద్దియో, ప్రతివిధాన మార్యుఁలతిరయమునఁ
జేసికొంద్రు గాదెఁచీకురాజద్దాని, నెఱిఁగి రాఁజఁబెట్టెఁ నేర్పుకున్నె. 6

నటి—నాకీ వృత్తిధృతరాష్ట్రుఁడే యందఱికంటె నెక్కుడు కారణముగాఁ గనఁబడు
చున్నాఁడు.

సూత్ర—ఈతఁడే కాఁడు. పోల విచారించినచో లోకమంతయు నేదియొకొంత దీనికి
మూలమగుచునే యున్నది.

నటి—ఎఱిఁగి కొందఱు నెఱుఁగక కొందఱు దీనికి సాహాయ్యముఁ జేయుచున్నారు.

సూత్ర—అధృతరాష్ట్రుఁడు-

చ. ఎఱిఁగిన యట్ల పల్కు విబుధేంద్రుల చెంగటఁ బుత్రులొద్ద వే
మఱుఁ బురివెట్టి వారిపయి మక్కువ నొందఁడ లేఁడు; వానికిం
దఱచు కనుంగొన స్మృతి సుతప్రజ ముత్కట సౌఖ్యభాజనం
బుఱఁడు సుయోధనుం డరుల నోర్చ్వ నటంచని యుండ నోపెడున్. 7

నటి—ఆర్యపుత్ర! ఇఁక రండు. పండితులు మన యాలస్యమునకు సహింపరు.

సూత్ర—నిజమే.

గీ. వలదు వల దటంచు వారింప దానినే, పెనఁగి చేసి వసటు మునుఁగు వారిఁ
జూడ లేదె యిప్డు చూచుచుండుట లేదె, యేల యింత వంత యింతి మనకు. 8

దారమ్ము. మనవా రేమి చేయుచున్నారో (అని సభార్యుఁడై నిష్క్రమించుచున్నాఁడు)

(పిమ్మట బరశురామునితో బ్రాహ్మణవేషధారియైన కర్ణుఁడును బ్రచ్ఛన్నుఁడై యింద్రదూతయుం బ్రవేశించుచున్నారు)

పర—వత్సా! అప్పటికి నిప్పటికిఁ గాల మెంత వ్యత్యాసముగా నున్నది!

కర్ణ—ఆచార్యోత్తమ! ఏవిషయమై యానతిచ్చుచున్నారు?

పర—సర్వవిషయములు నట్లే కనఁబడుచున్నవి.

కర్ణ—విప్రోత్తమ! (సంశయముతోఁ దనలో) అయ్యో! ఇట్లు సంబోధించితి నేమి! (ప్రకాశముగ) యుగభేదముండదా!. సంధియందే యిట్లుండినఁ గలిప్రవేశించిన పిమ్మట నెట్లుండునో.

పర—ఇప్పటివారికిఁ జిన్నఁగా మాటలాడుటయైనఁ దెలియదు.

కర్ణ—(తనలో) విప్రులయందుఁ గూడ నిక్కాలమున నుచితజ్ఞానము లేదని కాని యేనన్న మాటపైఁ బల్కినట్లు తోఁపదు.

పర—అన్నిటియందలి వ్యత్యయము నట్లుండనిమ్ము.

మ. నృపదుష్టుం డలపోక యొక్కరుఁడు తండ్రింజంపినం గోపినై
శపథంబుం బచరించి తల్లికతనక్షత్రాన్వయం బేదు మూఁ
డు పరుల్ దున్మింతిఁ జిన్నపెద్దలను నాఁడున్నాఁడుఁ; బ్రాణంబుపైఁ
గృపణుల్ గాజులు చేతులం దొడిగి నారీవేషముల్ దాల్పఁగన్.

కర్ణ—మహాత్మ! ఈపరాక్రమకార్యము త్రిలోకముల నాబాలగోపాలమునకుఁ దెలియును,

పర—వత్స! బ్రిదుకుదు మేమో యనునాసచేఁ బరశుహస్తుండనై కృతాంతాకృతి నున్న నాపైఁ గవిసి యీఁచపుల్లలవంటి నారాచములం బఱపి నాచే మడిసిన యొక రాజౌఘము నైనం బోలినవాఁ డిపుడు పొడసూపుటలేదు.

కర్ణ—దైవముతో నెదిరించువాఁ డెందున్నాఁడు!

పర—అట్టిపట్టులలో నున్న నన్నుం గాంచి-

మ. అతిఘోరం బిది బ్రాహ్మణోచితముకాదంచు న్మనువిప్రులుం
బతిమాల న్విరమించి వారికి ధరాభాగంబు నర్పించి యుం
డితినిప్డీక్రియ మాటకైనఁ గలవో క్షాత్రమీ దేహము
ల్పతమం బెన్ని నృపాలు రాఁడుమళయాళం బీభువిం జేసిరో. 10

కర్ణ—(తనలో) కురుకుమారులనీతఁ డెఱుఁగఁడు. (ప్రకాశముగ) గురువర్య! ఆదియట్టిదియే.

పర—రఘురామునివంటి క్షత్రియకుమారుఁడే కనఁబడుటలేదు. అట్టిచో బ్రాహ్మణుఁడవై శస్త్రాస్త్రవిద్యలతో నేమిప్రయోజనం బని యభ్యసించుచున్నాఁడవు?

కర్ణ—(భయముతోఁ దనలో) "బ్రాహ్మణుఁడవై" యనుట చూడ నామాయఁ గని పెట్టినా యేమి. అట్లయిన నేల శపింపఁడు. (ప్రకాశముగ) దేశికవరిష్ఠ! భార్గవ రామశిష్యుఁడ! నను! ప్రఖ్యాతికే కాని వేఱు కాదు.

పర—ఎఱిఁగియుండుట మేలే కాని నీకివి యనుపయోగము లగును.

కర్ణ—(తనలో) అక్కటా! యీవిప్రవరువాక్యములు నాకన్నియు సంశయాస్పదములై యగుచున్నవి. "అనుపయోగములగు" నని యేయర్థమునం బలికెనో?

పర—అప్పటిసుఖములుఁ గోపములు యుద్ధములుఁ దలంపునఁ బాటిన నిర్లిప్తుఁడనై యున్న నాకిపుడు కన్నులనిండ నిద్రవచ్చుచున్నది. (అని యావలించుచున్నాఁడు.)

కర్ణ—ఆచార్యవర్య! నాయంకతలమున నొరఁగి శయనింపుఁడు. (అని తొడ నమరించుచున్నాఁడు)

పర—(పండుకొని నిద్రను బొందును)

కర్ణ—(ఉత్తరీయముతో విసరుచు) ఆకారము చూడఁగా నీయది గాఢనిద్రవలె నగపడుచున్నది. సందియము లేదు. రాజకుమారులతో నాటలాడుచు నంగడికాండ్రయి యుండఁ గొందఱిని సేవకులై యుండఁ గొందఱిని ధృతరాష్ట్రమహారాజు నియమించుతఱిఁ బ్రకటనానుసరణంబుగఁ జెలికాఁడనై యుండి వారలతోపాటు కృపద్రోణులయొద్దఁ గలయంత విద్యయు నేర్చితిని. కుమారాస్త్రసందర్శనాదిసమయములలో సుయోధనుఁడు నాపైఁ గనఁబఱచిన గౌరవమునకుఁ గా సమయమువచ్చిన

వు డక్కుఱకు వచ్చిన, ట్లీతఁడు బ్రాహ్మణేతరులను శిక్షింపఁడు కావునఁ గపటవేషమున నశేషము నేర్చుకొంటిని. ఇంతదనుక నెట్లో బ్రాహ్మణాచారములు భాషణంబులు నీషద్భేదంబుగా వాడుచుఁ గడపితిని. ఇది యెఱింగి తొలఁగిపోవున్నను భయములేదు. నిద్రనుండి యీఘనుఁడు లేచినతోడనే యెద్దియేని మిషఁ గల్పించుకొని పోవలయును.

ఇంద్రదూత—(ప్రవేశించి) తిరస్కరిణీవిద్యచే బ్రచ్ఛన్నుఁడనైయున్న నన్నొరులు చూడలేరు. ఏనొరులం గాంతును. పలుకు లాలింతును. నామాట లితరులకు వినఁబడవు. అక్కటతన నెట్లువర్తిలిన నెగ్గులేదు. త్రికాలవేదియగు నాస్వామి యింద్రుఁడు స్వాంశాసంభూతుఁడగు నర్జునున కెప్పుడో యీకర్ణుఁడు విరోధియగునని తెలిసికొని యిచ్చట వీని యభ్యాసభంగముం గావింపఁ బంపిన వచ్చితిని. నాయజమానుని యూహలకు దగినట్లే యీదుర్నయుని మాటలు వినఁబడినవి. ఏయుపాయము పన్నుదును.! ఇక్కుటిలుని శరీరమున నావేశించి భార్గవుని యెదుట సూతకులాచారములం బ్రకటింతునా! లేక నిద్రపోవుచున్న యీతనికి స్వప్నములోఁ గర్ణుని బ్రాహ్మణేతరత్వముఁ దేటపఱతునా! (ఆలోచించి)

ఉ. ఇట్టియలంతికార్యమున కేనరుగం దగ దీవుచాలవా
యెట్టులొనర్చెదో పరుల కించుకయుం గనరాకయుండి యం
చట్టిటు వీఁపు తట్టి కడు నర్మిలినంపిన వచ్చినాఁడనీ
పట్టునస్వామికార్యము శుభంబుగఁ దీర్ప నుపాయమెద్దియో.

గాఢనిద్రలో నున్నవానికి నిద్రాభంగముఁ జేసితినా లేచి నన్నేల ప్రబోధించితివని వీ నిందిట్టును- ఇది యంత మంచియూహ కాదు. మహాత్ముఁడగుట నన్నెఱిఁగిన నాపైఁ గినియఁగలఁడు. కర్ణుఁడు కాలుకదల్చు నుపాయము చేయవలయును. స్వామికార్యనిర్వహణపరాయణుఁడనగు నన్ను దైవము కాపాడుం గాక!

కర్ణ—(నలువంకలఁ గాంచి) గురువుగారు సెలవిచ్చినట్లెవ్వరియొద్దను నర్మసహామైన కాఠ్మకమే లేదు. అదితలంచియే యిందీవరాక్షుఁ డాయుర్వేదమును బలె నే నధర్వణవేదమునకై యింత యొనర్చితిని.

ఇంద్రదూ—మాయయని తెలిసినపిమ్మట వానికిఁ బ్రాప్తించినశాప మెఱుఁగవా?

కర్ణ—(దీనముగ) నాకాలిక్రింద నేదియో పురుగు ప్రాఁకుచున్నది.

ఇంద్రదూ—బళిరా! దానిచే నాకాయాసములేకుండ నీతఁడు కదలును. (ఆలోచనతో) పౌరుషశాలియగుటచే నీయులంతిపురుగును లక్ష్యము చేయకుండవచ్చును. కావున నే

నర్దాని శరీరమునం జొచ్చి తగినట్లు కావించెదను. ఈకీటము నాకుఁ బరమోపకారి యైనది. బళిరా! దైవకార్యములకు క్షుద్రకీటకములును సాహాయ్యమొనరించుచున్నవి. (అని పరిక్రమించుచున్నాఁడు)

కర్ణ—అకటా! ఈపుర్వు నాకనర్థముం దెచ్చునేమో. నాకాలుఁ గొఱుకుచున్నది.

క. కాలుకదల్చిన నీన, చ్ఛీలుఁడు మేలుకొని నిద్రఁ జెఱచితినని రో
షాలాపియగునయేని, న్నేమెల్లం జెడదొకో నిమిషకాలమునన్. 12

కటకటా! ఈపుర్వు నేలవిడిచి సాముచేయుచున్నది. అకిమిపట్టియుంతమున్న నలవి కాకుండ మాంసగతమైనది. దేహమందంతట సంచరించుచున్నట్లున్నది. (ముఖవికారముతో) నరములు త్రుంచుచున్నది. ఎముకలు దుంబోళ్ళు కావించుచున్నయది. (నేల నానుకొనిన చేయియెత్తి నెత్తురుచూచి) ఏమైనఁ గానిమ్ము కాలుకదల్పను.

క. మిడుతవలె మున్నదోఁచెం, బడబాగ్నిం బోలె నిపుడు బగ్గునమండం
దొడఁగల మాంసుబెల్లం, జెడఁదినుచున్నయిది కీటచిహ్నంబగునే. 13

(రెండవచేయియెత్తి) భూమియెల్లం బనగలియు నీరక్తమెక్కడిది. పరిశ్రమకఠినంబైన నాదేహమును క్షుద్రకీటము బాధించుట యచ్చెరువు. ఇంతరక్తమెట్లువచ్చినది!

గీ. వెల్లువలుగట్టె నింతటి వింతగలదె, నల్లయను పేరు దీనికిఁ జెల్లదిచట
శోణితముచేసి భువియెల్లఁ జోద్యముగను, నక్తమై హస్తమంతయుఁ రక్తమయ్యె. 14

ఇంద్ర—(మరలవచ్చి) కొఱికిన దొక్కనిమేషమే యయినను బ్రహ్మారంధ్రమంటించితిని. అమితవేదనకలిగినను గురువుగారు లేచెదరని కదలలేదు. అప్పటికి నాకుఁదోఁచిన కొంటెయూహతో నెవ్వరికిఁ గనఁబడకుండ నెత్తురు చాఁపక్రింద నీరువలెఁ జల్లఁగఁ బరశురాముని క్రిందిప్రక్క తడిసి మెలఁకువవచ్చునట్లు చేసి యీవలకు వచ్చితిని. మొదటిపురుగు భూమిలోఁ జొచ్చినది. ఇపుడేమిజరగునో చూచుచుండెదను.

కర్ణ—(అదరుపాటుగ గురువుం జూచి వినయుచు)

సీ. శ్వాపముండియుండి వ్యత్యస్తముగవచ్చు, ముకుపుటంబు లెగురు ముఖము విఱుగు
చున్నయది యొకింత చూచెడునట్లులఁ, గన్నుఱెప్ప లెగసెఁ గదలు నేమొ. 15

ఇంద్ర—ఏ నీవలకు వచ్చినను మండుటకై విషప్రయోగము కూడఁ గావించితిని.

ఉ. పాపము మా గురూత్తముని పైఁగల యాతనిభక్తి పెంపొ యొ
వ్వారయినం దరంబె గున పంబున వ్రేసినకంటెఁ బెట్టిదం
బైరహియించు శారదన మంటినపోటు సహింప; నింతయుం
జీరికిఁగోఁడు ముందెటులఁ జిష్ణుఁడు విష్ణుఁడు వీనిగెల్తురో!

పర—(ఇటునటు కదలుచున్నాఁడు)
కర్ణ—మహాత్మ! శయనింపుఁడు. ఇంకను నిద్దురబద్దకము తీఱలేదు.
పర—(కన్నులుమూసి యొడలు తడవికొనును)
కర్ణ—(వస్త్రముంగప్పి) ఒకింత నిద్రింపుఁడు. ఇంకను బ్రబోధకాలము కాలేదు.
పర—(చటాలునం జేయి నేలయాని లేచి యొకచేయి చూచికొని యద్భుతపడును.)
కర్ణ—(నిలువంబడి చేతులుజోడించి) గురువర్య! లేచినారేల?
పర—(రెండవచేయిచూచుకొని) ఇదియేమి?
కర్ణ—ఏమనివిన్నవించికొందును.
పర—(కోపముతో)

మ. లవణాంభోనిధులట్టివై దునృపకీలాలంబునం జెర్వులన్
భువిలో నిల్పితిఁ బాపనాశనముగా భోగేచ్ఛ నర్జించితిం
దవులంబో నొకట న్నిరీహుఁడను హా! తాపంబు గావింపఁ బా
పివిగాకున్నను నెత్తుటం జొనుపుదే ప్రేరేపవే లేవఁగన్. 17

ఇంద్ర—కోపముపుట్టినది. కర్ణుఁడేమిసమాధానము చెప్పునో.
కర్ణ—నిద్రాభంగమగునని వెఱచితిని.
పర—ఓరినీచుఁడా! బ్రాహ్మణాని నెత్రుటేఱులం దేలి తేలి యసహ్యించి విడిచిన క్షుద్రకార్యమున న్మరల దింపఁజూచుచున్నాఁడవా!
కర్ణ—(చేతులునలచుఁచు) నాయపరాధమును క్షమింపవలయును.
పర—నికృష్టుఁడా! నీయపవిత్రరక్తమునం దడిసిన యీదేహమున కేమి ప్రాయశ్చిత్తమున్నది!
కర్ణ—ప్రపంచమునంతను బవిత్రముచేయు మీదివ్యతనువునకును బ్రాయశ్చిత్తమా!
ఇంద్ర—నూతకులజుండవగు నీస్పర్శకు ముందు ప్రాయశ్చిత్తము కావలయు.
పర—(నేలంజూపి) ఇన్నెత్తు రెట్లు పొడమినది?
కర్ణ—ఆర్యవరేణ్యా! ఏమి విన్నవించుకొనుటకుం జాలను.
పర—(శరీరముం దడవికొని) నన్నుఁ జంపుటకేమైన యత్నించితివా?
కర్ణ—(చెవులుమూసికొని) శివశివ! అదియొక్కటి నాదుష్ట జన్మమునకుఁ గొఱఁతపడినదా.
పర—ఎట్టియవస్థ నాకుఁ బ్రాప్తించినది?
కర్ణ—(బెదరుచు) మీకుపధానముం గావించిన నాతొడ క్రింద నేదియో పురువు దొలిచినది.

పర—తోడనే నన్నేల పరిశోధింప వైతివి ?
కర్ణ—నిద్రాచ్ఛేదమునం గోపింతురని.
ఇంద్రి—యిప్పుడైన నీపైఁగోపము తప్పినదా ! నీగురువు కోపమును విడువలేదు.
పర—(కర్ణుని కాలుచూచి) ఇంతవఱకును నాకు నిద్రాభంగ మనియే సహించితివా.
కర్ణ—సర్వజ్ఞులగు మీ కెఱుఁగరానిది కలదా !
ఇంద్రి—నీవు బ్రాహ్మణుఁడవు కావని కూడఁ దెలిసినది.
పర—(ఆలోచించి)

గీ. అగ్ని చల్లఁబడుట యమృతంబు చంపుట, విషము జీవమిడుట వినఁగవచ్చుఁ
గనఁగరాదు నెందు వినరాదు నింతటి, పౌరుషంబు నోర్మి బ్రాహ్మణునకు.

కర్ణ—(నేలంబడి మ్రొక్కి) విద్యాభిలాష నన్నింత యొప్పమి చేయించినది.
ఇంద్రి—ఇంకను జేయింపనున్న దనియుం జెప్పుము.
పర—నిజమంతయు విదితమైనది. ఓరోరి ! యసత్యవాది ! క్షత్రియాధ-సూతాధమ !
అగ్రవర్ణదురభిలాషీ ! పరశ్రేయసానహిష్ణూ !
ఇంద్రి— అయ్యయ్యో ! కమండలువు దగ్గఱ లేకపోయినదిగదా !
పర—నిన్నుం జంపినం బాతకము లేదు. కాని—

మ. సకలక్షత్రశిరోనికృంతనసుదక్షుండైన నాకే లిసీ
వికటక్షత్రియకష్టసూతత ద్విజాకృతిన్ సిగ్గులే కిట్లు కో
కకతాల్పం ద్విజరూప మేసరణినిన్ ఖండించి మున్బ్రాహ్మణ
ప్రకరం బౌనని మెచ్చఁ గొన్నపతిసన్యమ్మాగతిం జేసెదన్. 19

నే నంతటి పాపకృత్యముం జేయఁజాలను.
కర్ణ—మీదాసుఁడను నన్నేమి చేసినను జేయవచ్చును.
ఇంద్ర—ద్రోహము చేయఁడుగాని శాపమిచ్చునట్లు తోఁచుచున్నది. నిజమే యిట్టివా
రిం జంపఁ బనిలేదు.

ఉ. స్వాతిశయంబు హెచ్చిన కుజన్ముఁడు చెట్టలు చేయఁబూని తా
నేతతి నెవ్వరేమనిన నించుకయుం గణియింపకున్నచో
నాతని ద్రుంప నేల జను లందఱు ఛీయని దూఱఁగా నసు
వ్రాతము పైనమైన బలవద్గతి నానుధయాపఁ జాలు నే. 20

పర—(కోపముతో) ఓరోరి దుష్టాత్ముఁడా ! నన్ను వంచించి నాయొద్దఁ బేరాసతో
నేర్చుకొనిన విద్యయంతయు నీకు నిష్ఫలంబగుఁ గాత !

ఇంద్రదూ—బళి! బళి! ఏనే స్వామికార్యనిర్వాహకుఁడను

గీ. ఎఱుకలేనివారికిఁ గత్తులు వెట్టుదుఁ, జేయరాని పనులఁ జేయువాని
నెవ్వఁడైన దక్షుఁ డీశిచికొట్టిన, వాఁడు దాను గూడఁ దారిఁ బడరె

ఇఁక నాకుఁ జాలును. శీఘ్రముగా నాస్వామికి వినిపింపవలయును (అనినిష్క్రమించుచున్నాఁడు)

కర్ణు—(పాదములపైఁబడి) జగదాధార రక్షింపవలయును.

పర—(దూరముగఁ దొలఁగి) నాత్రోవలనుండి తొలఁగిపోయితివా రక్షింపఁబడెదవు. ఛీ! నీయట్టి యసత్యవాది యెదుటినుండి నేనే తొలఁగెదను. (అని కోపముతో నిష్క్రమించుచున్నాఁడు)

కర్ణు—అక్కటా! కుమ్మరి కొక్కయేఁడును గుదె కొక్కపెట్టు నన్నట్లు వచ్చినది. ఎంత సంతసపడితినో యంత వ్యర్థమైనది. దుర్యోధనాదుల యానందపఱచుటకై యత్నించి నాయానందముఁ గూడఁ బాడుచేసికొంటిని. గోష్పదంశితులలో నిట్టి పక్షపాతము చాలతావులఁగలదు.

ఉ. ఏగతిఁ దాము నేర్చుకొని యెల్లకళల్ మరల్ శిష్యుల
న్బాగుగఁ దీర్పఁ బండితులు పాల్పడ రొక్కని కల్మికోర్వరి
ట్లేగుచునుండఁ గాలము మహిం గళలన్నియు నంతరింపవే
సాగునె లోకయాత్ర సదసజ్జనభేదము రూపుమాయదే. 22

గురులకు నమ్మకపుట్టెనా శిష్యుని దమయంతవానిం జేయుదు రనుటకు సాక్ష్యము ద్రోణాచార్యునియొద్ది యర్జునుఁడే. ఇదియును నేననవలసినదియే. గురువులను వంచించి లోకమంతయు బుగ్గఁబెట్టుకొనఁ దలఁచినవాని శృంగభంగమున కిప్పటి నేనే నిదర్శనము. ఇఁక నేమిచేయుదును. నాకిట్టిశాపము వచ్చినట్లు దుర్యోధనాదులకుఁ దెలియకుండ నటించుచు బరశురామునివలన సంప్రాప్తమైన చమత్కారవిద్యయంతయు వారి యెదుటఁ గనఁబఱచెదను. యుద్ధములో నిష్ప్రయోజనమైన నగుం గాక వినోదము చూపుటకైన నుపకరింపకపోవునా! అలవడినవిద్య యంతరింపకుండఁ గ్రమక్రమాభ్యాసమునఁ గాపాడుచుండెదను. వృద్ధి కాకున్నం బోయె, నిల్చియున్నం జాలును.

ఉ. సూతుఁడ నన్న దుఃఖ మెదఁ జాఁడుచునుండఁగ విప్రశాపము
న్బాతముఁ దెచ్చెన న్భయము సగ్రముగాఁ బులిమీఁదిపుట్ర యీ
రీతిని జామదగ్న్యుఁడు పరిస్ఫుటశాపరసాబ్ధిముంచె నే
జేతమి సిగ్గుమాలి తలయెత్తెదనో యిదిమొదలో పలె.

(నిష్క్రమించుచున్నాఁ

శ్రీమదుమారమణాయనమః

దుర్యోధనాభిమానము.

ద్వితీయాంకము.

(దుర్యోధనదుశ్శాసనులు ప్రవేశించుచున్నారు.)

దుర్యో—తమ్ముఁడా! అనుదినంబును దండ్రిగారు చేయు నీయవమానమును భరింపఁ దరముకాకున్నయది.

దుశ్శా—అన్నయ్యా! తండ్రిలేనివా రనియుఁ దన కత్యంత సాహాయ్యముం గావించిన ప్రియసోదరుని పుత్రులనియుం వారిపై నట్టిప్రేమఁ జూపుచుండెనేమో.

దుర్యో—ఆత్మజులపై కంటె నొరులపై నెక్కుడు ప్రేమ యెవ్వరికైన నుండునా.

దుశ్శా—ఉ. ఉండిన నేమిహాని మనయున్నతిఁ బాండవు లాఁపఁజాల రా
ఖండలవైభవంబును నఖండమహీవలయాధిపత్య మీ
రెండును వారి కెట్లొదవుం గేవలఁ గల్లరిప్రేమ చూపి కూ
ర్చుండఁగఁ బెట్టుకొన్ననె మహోన్నతుల న్భయమంద నేటికిన్.

దుర్యో—భయపడుచుంటివా! ఆగును! నీవనినట్లు భయపడవలసినదే. ఇంకమీఁద నీవనిన యఖండమహీవలయాధిపత్యమును కౌరవరాజ్యవిశేషణమునకుఁ జెఱుపుకలుగ నున్నదని నీవెఱుంగవు.

దుశ్శా—భ్రాతృవత్సల! అది నేనెన్నఁడు నెఱుంగను.

మ. పితృపైతామహమైనయట్టి నిఖిలోర్వీభాగము న్లోకవా
ర్తతృణీకార్యము గాని పాండుధనుర్వ్యాఘోషణాయత్తము
ర్వీతలం బాతని యాత్మజాతులకు వర్తిల్లం గదు న్యాయ్య మె
ట్టితతి న్వారును నిన్నుఁ గొల్చెదరు తండ్రిం బోలె నీవేలినన్. 2

అని ధర్మజు నొద్దనే కలహాశనుండు చెప్పుచు నారాకఁ గాంచి కుమారాస్త్రవిద్యాప్రసంగంబునకుం దింపినాఁడు. ఆమాటలకు గర్వము హెచ్చి యేమొ యాయైదుగురు నేను సమీపించినపుడైనఁ బీఠములపై నుండి కదలరు.

దుశ్శా—(చిఱునవ్వుతో) దానికేమిలే.

దుర్యో—అంతయభిమానము చచ్చినవారమనుకొనిరా!

దుశ్శా—అన్నయ్యా! మనలో మనమె గౌరవము తెంచుకొనవలయునా!

దుర్యో—వెఱ్ఱివాఁడ! మనలో మనమైన హానిలేదు, నారదాదులున్నపుడైనవలదా!

దుశ్శా—అట్టి యభిమానవంతు లక్కడికిఁ బోరాదని తలంచెదను.

దుర్యో—నీకీవిషయము తెలియదు. కర్ణునితో నాలోచింపవలయును. క్షత్రియోత్తరుం డగుటఁ బక్షపాతమువిడిచి చెప్పును.

దుశ్శా—ఇట్టివిషయములతోఁ జెప్పఁగూడదు. కర్ణుఁడు మననిమిత్తమై మనోవ్యథం దెచ్చి పెట్టుకొని కృశించుచున్నవాఁడు. అతఁడేమి సూక్ష్మములం జెప్పఁజాలును!

దుర్యో—స్నేహితుఁడన్న నతనివంటివాఁడు వేఱొకఁడులేఁడు. (అంతటఁ గర్ణుఁడు దైన్యముతోఁ బ్రవేశించుచున్నాఁడు.)

దుశ్శా—అన్నా! రారమ్ము. తలంపులోనే వచ్చితివి. కూరుచుండుము.

కర్ణ—(కూరుచుండును.)

దుర్యో—నారదునివాక్యములని మేము విశ్వసింపలేదుగాని యస్త్రసందర్శనావసరంబున నీసంకోచభావము మాత్రము మాకుసందేహముఁ దోఁపించినది.

కర్ణ—అన్నియు ననుగుణముగానె యున్నవి. (అనితలవాంచును.)

దుశ్శా—రాధేయ! ఏలవిచారము. ఈపేరుపెట్టుకొన్న ధానుష్కులందఱుఁ బరశురామశిష్యులేనా?

కర్ణ—తమ్ముఁడా! అట్లే నేనును నలువురిలోనివాఁడను గానైతినిగదా!

దుర్యో—ఎగిపంబనిలేదు. ఇప్పటినీధనుఃకౌశలంబు పార్థుని గెల్వంజాలునటే.

కర్ణ—ఇంటనుండియే నీవు భీముం జయించునంతవాఁడ వైతివి. అఖిలశస్త్రముల కగ్గముయ్యును గొఱగాకపోయితిని.

దుర్యో—అట్లైనన్నఁటికిఁ దలంపకుము. నినుబోలు వీరుఁడెవ్వఁడు?

దుశ్శా—కాకేమి ఆవిచారమున కవకాశములేదు.

కర్ణ—(నిట్టూర్చి) కానిండు! జరగఁదలఁచిన దేదియో మానదు. కర్తవ్యం బేమి.

దుర్యో—రాధేయ! చక్కఁగఁ దలంపునకుఁ దెచ్చితివి.

క. ఎవ రధికారం బిచ్చిరొ, యెవరింటం బాముగలరొ యిది మఱచినదా
యవమానముఁ జేసెదుపాం, డవదుష్టులగర్వ మే నడంపన్వలయున్.

దుశ్శా—(నవ్వుచు) అధికారమిచ్చినవారియెడ వినయముగా నుండవలయుం గాని వచ్చినవారికెల్ల వంగివంగి సంచరించుట కెవ్వరితరము.

కర్ణ—అధికారిపుత్రులధికారితో సములకారా! ఇదియేను బలుమాఱు చూఁచితిని.

దుర్యో—దీనికుపాయము లెస్సగ నరసి చెప్పవలయును.

కర్ణ—ఈపని నాగోటిలోనున్నయది.

దుర్యో—(సగము తేది యానందముతో) దుశ్శాసన! కంటివా! కర్ణు నే నూరక వా
డెవననుకొంటివి. సమయోచితాలోచనము లితనిసొమ్ము.

కర్ణు—(ఆలోచించి)

గీ. బంతులాడఁ బిలువఁ బంపుము క్రీడిని, భీముఁ బొర్లిద్దుపోవుం వేళనిటకుఁ
భినవ నున్నయది సువిస్తరమానాదు, కన్నుగడ వచింతుం వారినొంప.

దుశ్శా—వారియిరువురిలో నెవ్వరికి కందుకక్రీడలో నైపుణ్యమున్నదో.

కర్ణు—అందఱు సమానులే కాని వీరియిరువురం గొంచెము పదుచుండనప్రమాటలచేఁ గ
న్నాకులవలెఁ బల్కుచుందురు.

దుర్యో—ఇది బాగుగానున్నది. వీరింగూర్చి యేనను వినియుంటిని.

గీ. గురుఁడు మున్నునాఁ తంగూలినబంతిని, బాణరజ్జువునం బైటకుఁ దెత్తె
నాఁడుగోలె వీరుం నానావిధక్రీడ, లలవరించుచుండిరఁ గట్టిరీతి.

తమ్ముఁడా! యీవిషయముం జెప్పి కందుకక్రీడగావించు స్థలమునకుం బిలిచికొనిరమ్ము.

దుశ్శా—ఈపని తలంచినపుడే కావలయునా?

దుర్యో—ఏవిధముననో శీఘ్రముగ నవమానింపనున్న నాకుఁదోఁపదు. ఏమందువా

గీ. గర్వముననేని దుర్వివేకముననేని, బరులొనర్చెడు దుష్కార్యం మరసినయము
ననొ భయంబుననో తెల్పఁజనును వారు, మానెదరు మానమందు రాం హైనఁగలదు.

కర్ణు—భీమార్జునుల నవమానించుట యెంతపని.

దుశ్శా—(తనలో) ఇతనిపోటుమాటలు మాజీఁతే యన్నగారిం జెఱచుచున్నవి. (ప్రకా
శముగ)

గీ. ఒరులనగడు సేయుం నూహించునప్పుడు, తమకు నెవరు దెబ్బం తగులకుండ
వేగపడక మంచిం వెరవున నొనరింప, వలయుఁ నేఁటికేలం త్వరపడంగ.

దుర్యో—తమ్ముఁడ! కర్ణుఁడు లెస్సగ విచారించి చెప్పినమాట గాని వేఱొకటి గా
దు. ఏవంకఁ జూచినను వారికన్న యన్నిలోపములు మనకుఁ గనఁబడవు. చూడుము

చ. ఒకఘులపంచఁ జేరితి మొం యున్నతి గర్వము వాఁదిషాము వే
ఱొకరికిఁ బుట్టిపాండుతనం యోక్తిని లోకుల మోసపుత్తుమో

కర్ణు—ఒకవిషయంబ కాదు బలంయుంద్రము మేనమామ పెద్ద బెట్టు నిం
చుకపనితోన తప్పణసం శూన్యము చేయుట మేలువారికెక్క.

దుర్యో—అల్పజన్ముల కహంకార మెక్కుడుగదా!

దుశ్శా—(అపహాసించి) ఈమాట నీవు కర్ణునియెదుటఁ బరులంగూర్చి సైసఁబలుకరా

కర్ణ—అడవిలోఁ బుట్టినవారగుట మృగప్రాయులు. వారియహంభావమును దుదము ట్టించు టెంత.

దుశ్శా—మాటలతో నేమిప్రయోజనము. ఎవ్వరికిఁ దగిన మాటలు వారికుండను. వా రడవిలోఁ బుట్టలలోఁ జెట్టులలోఁ బుట్టిరి మనము మేడలమీఁద మిద్దెలమీఁదఁ బుట్టితిమి. ఇంతియవాసి.

దుర్యో—మనకేలోపములున్నవియో వ్రేలుమడఁచి చెప్పుము.

దుశ్శా—మాటపడినవా రేదియో పోటుమాట యాడకమానరు. కావున నాచార్యునకుఁ దెలియకుండ నశ్వత్థామతో మంత్రనము చేయుటమంచిది.

కర్ణ—అరణ్యోత్పన్నులగుటను బాండుశాపము ప్రకటమగుటను వారి జన్మమునం గూర్చి సందేహమున్నదా లేదా!

దుశ్శా—(కోపముతో) తక్కినవారందఱుం దమతల్లిదండ్రుల బాగుగ నెఱింగియే యున్నారా! చాలింపుము. (కోపముతో)

చ. కుమతివిఁబోలె నాడదవు కూడదు నీ వెటువంటి ప్రాణమి
త్రమువయి నం బృథాసుతులు ప్రస్ఫుట శాత్రవులైన మాకుఁ దే
కుమ యిట వారినింద పగ గొందురుగాక సహింపఁజాల రె
ట్టిమనుజులైన నన్యప్రకటించెడు బాంధవనింద కింతయుఁ గా.

దుర్యో—కర్ణా! కాండోకయగుపీని వాక్యములం బాటింపకుము.

కర్ణ—దానికేమి; పాండవుల—కాదు కౌంతేయులఁ జిన్నపుచ్చపలెనన్న బంతులా డునపు డోరోరి కుంతులార! యని సంబోధించినం జాలును.

దుశ్శా—(కోపముతో) ఏటిమాట! చిన్నపుచ్చుట యెంతపని చిన్నవోవుట యెంతపని.

గీ. ఉన్నమాట యున్నను లుకెవ్వరికి నెక్కు, డట్టియెడలవారి నటయేల
గోరి మీరుగ్రుడ్డి వారిపుత్రులు కారె, యన్నఁ జాలు మనకు భిన్నతకును.

దుర్యో—ఇంతలోన మనకేమి హాని. దాని నెఱుఁగనివారెవ్వరు ?

దుశ్శా—ఏననునదియు నదియే వారి నెఱుఁగనివా రెవ్వరు?

కర్ణ—నీవీమాటలోనికి రామానెదవు గాని వారిం బిలిచికొనిరమ్ము.

దుశ్శా—మనమే గడుసువారము. నాకేమి పిలిచెదను. (అని వెళ్లుచున్నాఁడు.)

దుర్యో—మనముఁ గూడఁ బరికరములతో వత్తము, రమ్ము. (అని కర్ణునితోఁ బోవుచున్నాఁడు)

(పిదప భీమార్జునులు ప్రవేశించుచున్నారు.)

భీము—వీరలహంకారపరులనుట స్పష్టమైనదా!

అర్జు—కాకేమి! సుయోధనుని చూపోపమి యంతయు నీపైఁ గనఁబడుచున్నది.

భీము—అది యటుండనిమ్ము. సంబంధములేని రాధేయుని చూడ్కి యంతయు నీపై నున్నది. ఇది నీ వెఱుంగవేమో.

అర్జు—అందఱుం గని పెట్టుచునే యున్నాఁడను.

ఉ. ఆటలలోన భోజనములందున స్యందనవాజివారణా
ఖేటవిహారవేళలను గీమున నూరక కూరుచున్నచో
మాటుగ నిన్నుఁ జూచి పలుమాఱును నాదెసఁ గాంచి యేమియో
మాటలు చెప్పుకొందురు విషమానసరూక్షనిరీక్షణాస్యులై.

భీము—నవనవగా నేను గనుఁగొనుచుంటిని. ఇంతన మనకేమిహాని.

అర్జు—నిరాయుధులమైన మనపై సాయుధులై వారు గవియలేరు.

భీము—వారి యసూయయు దురభిమానమును వారినేల చెఱపవు. నిన్ను నన్ను నేమి యన్నను బాటింపరాదు గాని యన్నగారిపై నీర్ష్యకనఁబఱచినపు డూరకుండరాదు.

అర్జు—అది మనయందుకంటె నెక్కుడుగానే యున్నది. పోటుమాట లన్యాపదేశగ నాడుచునే యున్నారు.

భీము—(కోపము తెచ్చుకొనియు) తమ్ముఁడా! వారు మనల మాటల నెంత యులయించినను మనసు నొచ్చుదాఁకఁ ద్వరపడరాదు.

అర్జు—మనోవ్యథకలుగకుండఁ గ్రోధము పుట్టనే పుట్టదు.

భీము—అట్లని వారి యెదుట మిన్నకున్నచో లోకువయగుదుము.

అర్జు—మన మెంత. తండ్రిని లోకువకట్టినట్లు తోఁచుచున్నది.

భీము—గురుతిరస్కారఫలము వ్యర్థముగఁబోదు.

అర్జు—రాధేయుని మూలమునఁ గొంత చేడ్పాటు వాటిల్లుచున్నది.

భీము—అది మనవారి గొప్పలోపము. తమకూహచాలక యతని నడుగ నేమేని దుర్మంత్రములు చేయుచున్నాఁడు. చెప్పినవారి దోషమందేమియున్నది.

అర్జు—అశక్తులు చెప్పినట్లాచరింపఁజాలక యుపదేష్టల కెగ్గుదెచ్చుచున్నారు.

భీము—లోకములోఁ జిరకాలమునుండి యిట్టిది కలదు.

గీ. అబలు లధ్యాంతరప్రవాహావతరణ, మునకు నొక్కని చేయూఁతఁ గొని నడిమికి
నేఁగి యోపంగ వేరకకాఁగిలించు, కొని యడంపరె తమతోన మునిచి యతని.

అర్జు—బంతియాటకై యింత ప్రయత్నముతోఁ బిలిపింపఁ గతంబేమియొ ?

భీము—కర్ణాలోచనమున కీమేని గావించుటకుఁ గావలయును.

అర్జు—అన్నా! ఇతఁ డింతవెఱ్ఱివాఁడేమి ?

భీము—అతఁడా, అతని ననినవాఁడు వెఱ్ఱివాఁడు.

అర్జు—స్వవినాశ మెఱుంగనివాఁడు వెఱ్ఱివాఁడు కాఁడా ?

భీము—అది పరవినాశమునకు ఘనోపాయమని విఱ్ఱవీఁగుచున్నాఁడు.

గీ. ఒక్క-వాచాలు వక్తృతం గుబ్బి చేర్చి, తమమనోహరవాక్యకోశము మఁగించి
యొరుల నాతఁడు గర్హించుచుండనవ్వ, కొనుచు నపకీర్తిఁబడువారిం గనుటలేదె.

(బంతిపట్టుకొన్న కర్ణదుశ్శాసనులతో దుర్యోధనుని ప్రవేశము)

దుర్యో—(ఎదుటఁజూచి) భీమన్నా! వచ్చితివా! మనస్సు వ్యాకులముగానుండఁ బ్రొద్దుపోకకై పిలిపించితిని.

భీము—మావలన నీమనోవ్యాకులము తీఱునా!

దుర్యో—కార్యాంతరమున మనసుకొల్పితిమా యేమఱుపాటునఁ దీఱ నేవచ్చును.

అర్జు—అది పుట్టుటకుఁ గారణమేమి ? ఇపుడు మనము చేయవలసినదేమి ?

కర్ణ—(తనలో) మీమూలమునఁ గలిగినది, కావున, మిమ్ము నవమానింపవలయును.

దుశ్శా—(తనలో) కర్ణునివలన నన్యాయముఁ గలుగుచున్నవి.

భీము—వ్యాకులోపశమనమునకుఁ గ్రీడావినోదము లుపకరణము లగునా !

కర్ణ—(పరిహాసపూర్వకముగ) వీరవినోదములం బ్రొద్దుపుచ్చు క్షత్రియకుమారులు బాలక్రీడలఁ గావింతురా.

దుర్యో—ఇప్పుడదియే ప్రస్తుతముగా నగపడుచున్నది.

దుశ్శా—(తనలో) ఈకర్ణుఁడేదియో యుపక్రమించినాఁడు. దాని కన్నగా రపుడి బలే యని తాళము వేయుచున్నారు.

భీము—గీ. చతురచతురంగబలసమన్వితుఁడు దుర్భ, రాహవవిజేతచదరంగమాడునట్లు
బాలురట్టుల మనమిప్డుకేళినలుప, డేగచెడి మిడుతలను బట్టినవిధమగు.

కర్ణ—(జనాంతికముగ దుశ్శాసనునితో) నేతిబీరకాయవంటి క్షాత్రమున కెంతెంతలు ప్రగల్భములు గొట్టుచున్నాఁడో!

దుశ్శా—(తనలో) ఈపలుకు భీమునిగూర్చిన దైనను మాయందఱకు వర్తించును.

అర్జు—(తనలో) ఈకర్ణుని గుసగుసలు దుశ్శాసనునితోఁగాన సరిపడినవి. ముఖవైఖరిం గన మమ్ముఁగూర్చియైన నిందవలెఁ గనఁబడుచున్నది.

శా. క్ష్మాపాలాత్మజు లాచరించెడు ప్రసంగప్రౌఢి నోకర్ణుఁడా
యేపాటింగొలఁగాని ప్రేలరి యొనర్తేమేని దుర్యోధన
శ్రీ పెల్లో మనమేనడంచెదను గానీ చూతుగా కెన్నఁడే
న్యాపంబు ల్పొలివోయిన న్విడవు నాచాపంబుఁ దూపుల్చినక్.

దుశ్శా—(తనలో) రత్నకుండలకర్ణుఁడై జనించినకతముననో యొకరియుత్ప్రేక్షయును విని పెంపఁజాలని కర్ణములుగల వాఁడగుటనో కర్ణుండని యీరాధేయునకన్వర్థ నామము కలదు. పైఁగానిపు డన్నగా రిచ్చిన కొమ్మలు ముదిరి కన్నులు మూసికొని తిరుగుచున్నాఁడు.

దుర్యో—సాభిప్రాయముగ భీమన్న! మనమాడునది బాలక్రీడవంటిది కాదు. ఆహవమున కొకయంగమువంటిదే.

కర్ణ—వినోదమునకే యాటయైన నేమి. క్షత్రియులందఱు యుద్ధము చేయుచునే యున్నారా యేమి?

భీమ—ఏమిమాట! యుద్ధము చేయకున్నంతనె క్షాత్రము చెడునా.

దుశ్శా—క్షత్రియధర్మము రాధేయునకేమి తెలియును.

అర్జు—(తనలో) జ్ఞానవంతుల కీమాట శూలమువంటిది.

కర్ణ—మరున్నందన! ఏమనుచుంటివి?

భీమ—(కోపముతో) యీప్రసంగమునకు నీవడ్డురావల దనుచుంటిని.

దుశ్శా—(తనలో) ఈకర్ణుఁడు కార్యకౌశల్యము చూపక వాక్యకాటిల్యముచేతనే తన నీచత వెల్లడించుకొనుచున్నవాఁడు.

అర్జు—(తనలో) అన్నగారు భీమనామమునకుం దగినట్లు కర్ణునవలింపలేదు.

దుర్యో—కర్ణా నీవూరకుండుము, భీమసేన, నావాక్యములకే ప్రత్యుత్తరమిమ్ము.

దుశ్శా—(తనలో) నీముఖమున నుచ్చరింపఁ బడినంతనె కర్ణవాక్యములు నీవాక్యము లగునా!

అర్జు—(క్రోధముతో) మీరెవ్వరివాక్యము లయినవినుటకేవచ్చితిమి. అందఱును శెప్ప వచ్చును.

దుశ్శా—(తనలో) ఏదియో గొడవఁ బెంచుటకే యన్నగారు వీరలం బిలిచిరి గదా కానిమ్ము.

కర్ణ—అర్జునా! మాటలు వినుటయే కాక మీవలనఁగాఁగల కార్యమేది?

దుర్యో—కర్ణా! నీవూరకుండుము. భీమార్జునులార! నామాటలు వినుండు.

భీము—(కోపముగ) మమ్మెందులకని పిలిపించితివి?

అర్జు—(కోపముగ) ఈరాధేయునిచే నుల్లికుట్టుమాటలాడించుటకు.

దుర్యో—విస్మరిపించుట నన్ననిపించుకొనుటయే గదా.

కర్ణ—(తనలో) ఈమాటలు పెదవులతుదినుండి వచ్చినవి. కాఁబట్టి నేనూరకుందును.

దుశ్శా—(తనలో) నిజముగా నిట్టియూహాకలవారు చెప్పుడుమాటలు విని చెడిపోరు.

భీము—చెప్పు చెప్పుము. విందుముగాక!

దుర్యో—మనము తన్ను బంతి యాడుకొనవలయునని రప్పించితిని.

భీము—మావైపున మూఁడవవాఁడేఁడీ ?

కర్ణ—ఏ సెందును జేరను. మీరునలువురేయాడుఁడు.

భీము—నీవున్నంతన మాకేమిభయమూ, ఇంకనిద్దఱు కర్ణులురండు. నాముమునున నే నొక్కఁడఁజాలుదును

అర్జు—(కర్ణునితో) మనమిరువురమాడుదమురమ్ము.

భీము—(దుర్యోధనునితో) మనమిరువురమాడుదమురమ్ము.

కర్ణ—భీమసేన! ముందుగ మీయాట కానిండు.

దుర్యో—బాగుగానున్నది. మనమే మొదట నాట ప్రారంభింతము.

అర్జు—(తనలో) ఎట్లయినఁ గర్ణునిమాటపై నిలువవలెనే కాని మననడుములోసత్తువలేదు.

దుశ్శా—(తనలో) ఇక్కడనే కాదు. ఇట్టివారు ప్రత్యాస్థానమునం గలరు.

భీము—ఈపాటిపనికీకర్ణుని యుపోద్ఘాత మేమిటికి ?

కర్ణ—ఉపోద్ఘాతములేని గ్రంథముండునా?

అర్జు—వెఱ్ఱివాఁడ! ఉపోద్ఘాతము చేతఁగాని గ్రంథకర్తకు సామర్థ్యముడుగవలయునా!

(అని లేచి యందఱితో నిష్క్రమించును)

ఇది ద్వితీయాంకము.

శ్రీమదుమారమణాయనమః.

దుర్యోధనాభిమానము.

తృతీయాంకము.

(అంతటఁ గుంతియు భీముఁడును బ్రవేశింతురు)

కుంతి—బిడ్డా! పిమ్మట నెట్లు ప్రవర్తిలినది?

భీము—అతండు మాచేతులం దూలించిన నేనును మాచేతులన భుజాంతరమ్మునకైన నేను నట్లన యీడుదీయక తూలించితిని. అపుడతనికిం గించిత్తయినను బలుక సందు లేకపోయినది.

కుంతి—ఏమెఱుఁగనా! అనభ్యస్తవిషయమైనను నెదుటివానింగాంచి సుపరిచితునట్లు నటింతువు.

భీము—కర్ణుండట్టె చూచుచుండెను. దుశ్శాసనుండు వికాసవదనుండై కనుఁగొను చుండెను.

కుంతి—దుశ్శాసనుండు చిఱుతవాఁడు. కాని దుష్కార్యమునైనఁ బెద్దవారు చెప్పిన చోఁ దనకుఁ దోఁచినదానికంటె శ్రద్ధగఁ గావించును.

భీము—పిమ్మట నోజననీ! దుర్యోధనుండు కందుకముం గేలఁగొని యిదిలెస్సగ నెగయు టలేదు. వేఱొండు గొనిరమ్మని తమ్మునిబలికెను.

కుంతి—కందుకపరివర్తనంబున నేమైన భేదముండునా యేమి?

భీము—ఏమియునులేదు. దుశ్శాసనుండు రెండవచెండుఁ దెచ్చులోపలఁ గర్ణునితో నేమో మంతనముం జేసెను.

కుంతి—(తనలోఁ గర్ణునుద్దేశించి) తనయా! తెలియక యేమైన నిందింపుమంటివా! తిరిగివచ్చును జూమా. (ప్రకాశముగ) ఓగాంధారి! ప్రచురనామమేనియు విరసముగా నుండునని ప్రేమచే దుర్యోధనా యనుటకు నోరాడక సుయోధనా యనినీబిడ్డం బిలుతునే! అట్టిచో నీపుత్రునకు మాపై నింత యసూయ యేలాకో.

భీము—గీ. కలినమాపించుచుండిన • కతనజనని!, యాత్మబుద్ధిసుఖంబని • యరయలేక
నమ్మి చెప్పుడుమాటలు • నమ్మతించి, చెడఁదలంచెను గాఁబోలుఁ • జిత్తమందు.

కుంతి—కుమార! బంతితెచ్చిన పిదప నేమిజరిగినది?

భీము—మేలుమాటగా రాధేయుఁడు "మూఁడుతడవలలో నెవ్వరికైన జయాపజయంబు" లని యుగ్గడించె.

కుంతి—నిజముగా నిది యనర్థమునే తెచ్చును.

భీము—అట్లేయగుంగాక యని ముం దేనేదానిం బుచ్చుకొని మీఁగాలితోఁ ద్రుళ్ళించితిని.

కుంతి—నీవు విడిచిన బంతి యాతనికిఁ దొరకినదా?

భీము—మొదట దొరకనిచ్చితిం గాని రెండవసారి యెగఁజిమ్మిన నదియెందోపోయినది. ఎల్లవారు నాకసంబునకై తలలెత్తిరి.

కుంతి—అనంతర మేమియయ్యెనో?

భీము—అనంతరమున సుయోధనుఁడు—

చ. ఇఁగఁ బడు నింకఁ గ్రిందఁ బడు నింకఁ బడు న్నహియించి చూతమం
చుఁగడు నభఃప్రదేశమునఁ జూడ్కులు వెట్టిరి కొంద ఱింక నెం
దుఁగనఁబడున్ గ్రహించినవి తోరపుఁబక్షులటంచుఁ గొందఱుం
డఁగ వెలఁబాటు మోమునఁ గనంబడ నిల్చెను గర్ణుఁ జూచుచున్.

కుంతి—ఆమొనగాఁ డేమిచేసినాఁడు?

భీము—ఏమియున్నది. నలువురితోఁ దానును గందుకాన్వేషణమునకై యొకవంకకుఁ బోయెను. వారెవ్వరును మరలిరాక మున్నె గాఁకవలదు, పోనిండు, చండాలవాటికలోఁబడిననే కూడదు, చర్మకుండమునం బడినదియేల? మహారాజుల కిట్టివి వేనవేలుండునని యొక్కయులివు వినవచ్చినది.

కుంతి—అది సుయోధనుండు వినియెనా?

భీము—వినుటయే కాదు—పిమ్మటఁ దనపాండిత్యమంతయు వినియోగించి నన్నుద్దేశించి "యోరోరి! పాండవ! చెండును జండాలవాటికలోని కుండులోఁబడవైచి నీకుండత్వమును వెల్లడించుకొంటివిరా!" యని శబ్దాలంకారముగాఁ బలికెను.

కుంతి—నీవేమైన సమాధానముం జెప్పితివా? (తనలో) వారిట్టివారని యెఱుఁగఁడా?

భీము—మాటకుమాట యొప్పఁజెప్పకుందునా! వారిలోపములు వెదుకవలయునా!

కుంతి—తండ్రీ! యేమంటివి?

భీము—ఓరోరి! నీగోళకపాండిత్యముం గట్టిపెట్టుమంటిని.

కుంతి—ఆయభిమానశాలి పిదపమాటలాడెనా?

భీము—ఇంక నెక్కడిమాట—

గీ. వాయి తెఱచియుఁ బలుకఁడు ప్రస్ఫుటముగఁ
డయ్యెఁ జూడఁడు నాయన్న యట్టిమాట
బెడిదముగఁ జెవులు నిండఁగ వినఁడు నొకటి
నిలిచెనిర్జీవపుత్త్రికవలె నతండు.

కుంతి—ఇపుడు కర్ణుఁ డుండిన నేమగునో !

భీమ—ఏమగునో గాని యించుకవడి నిలుపంబడి యున్నట్టి మీఁదికిఁ దలయెత్తి యాలో చించి, 'ఛీ, మానహీనురాలా ! ఇదె నిన్ను ఖండింతు' నని తల్లిపైఁ గాతాళం బె త్తి పదుగుపదుగున బంతియాట సంగతి నాతో నేమియుఁ జెప్పకయే యరిగెను.

కుంతి—(తనలో) సంతానహీనులు చెట్లుకుఁ జేమలకు మ్రొక్కి సంతతి వడయుచుం డ మునివరప్రసాదమునఁ గొడుకులం గన్న యేను దోషురాలనా ! (ప్రకాశముగ) తండ్రీ ! అతఁడు తల్లియొద్దకేగి యేమిచేయునో విచారింతము రమ్ము.

(ఇరువురును నిష్క్రమింతురు.)

(కన్నుల వాసనకట్టుతో గాంధారియుఁ గత్తితో దుర్యోధనుఁడును బ్రవేశింతురు.)

దుర్యో—(తల్లియెదుటఁ గత్తిపట్టి కోపముతో నిలుచును)

గాంధా—తండ్రీ! నీకీకర్ణుఁ డెక్కడ దొరకినాఁడు. నీచదివిన దంతయు నేమాలఁబ డినది. ఒకరికిఁ జెప్పఁదగినవాఁడవు నీవొరులమాటలు విని చెడుచుంటివా !

దుర్యో—హీనవాక్యములతో మఱింత క్రుద్ధుం జేయకుము. ఆనాటంకమే లేకపోయి న నీవిప్పటికి సగము దూరము పోయియుందువు.

గాం—కొడుకుల చేతిలోఁ జనువారు మావంటి నిర్భాగ్యులు గారు.

దుర్యో—(కోపముతో)

ఉ. సంతతి గోరి చెట్లులకుఁ జెట్లులకుం బడి మ్రొక్కి పుత్త్రులం
గాంతురు వింతయేమి ! మునికాంతువరంబున దేవదత్తులా
కుంతికిఁ బుట్టి రిట్టిది తగున్న నువంటి వితంతు వేధరా
శాంతుని బెండ్లియాడి కులకల్మషకారణ యయ్యెఁ జెప్పుమా ?

గాంధా—పుత్త్రకా ! నీకీవెడఁగుఁదనం బెవ్వరు నేర్పిరి !

దుర్యో—నీవు కర్ణునిపై ననూయకనఁబఱచుచున్న దానవు. అతఁడుండిన కతంబునన నా కీగుట్టంతయు బైలుపడినది. చక్కనిలుము. నిను ద్రుంచి కుల మకలంకము చేసెద ను. (అని కత్తి చేతితోఁ దునుచుచున్నాఁడు.)

గాంధా—బిడ్డా ! మొదటిది శాపప్రతిషేధమునకై యొనర్పఁబడినది గాని నిక్క

పెండ్లి కాదు.

దుర్యో—(ఆలోచనతో) శాపమా! ఎవ్వరికి?

గాం—అట్లు జగును. పూర్వాపరంబు లరయమి యవివేకము.

దుర్యో—అవివేకమో సువివేకమో యభిమాని యిది విని సహింపఁడు.

గాం—నామాటలు విని సహింపకున్న నెట్లయినఁ గావింపుము.

దుర్యో—ఇష్టము లేనివి వినినను మదికెక్కవు.

గాం—సత్యాసత్యములను విచారించు తలంపు లేక వినినంతనె తనవాదమున కేమిభంగ మువచ్చునో యను భయముగల దుర్వైదుషీవిదగ్ధులు గాని రెండుపక్షములును వినక ఘంటాసురశిష్యులు కారు.

దుర్యో—నన్నట్టివారిలోఁ జేర్చితివా? ఎవరిపక్షము వారు నిల్పుకొను యుక్తులు చెప్పుటలోకములో నున్నదియే కదా!

గాం—వినువారు మూఢులైనచో నట్టి కువాదము స్థిరపడును.

దుర్యో—అట్లయిన నేదీ నీవాదమును విందును, జెప్పుము.

గాం—ఒకమహాత్ముఁడు నన్ను బాల్యమునం గాంచి యీమెం బెండ్లియాడినాతఁడు మృతుండగునని వచించెను.

దుర్యో—మరలఁ బెండ్లి చేసికొనుమనియుఁ జెప్పినాఁడా?

గాం—సాంతముగ నాలకింపవేమి?

దుర్యో—ఉన్నకొలఁది నాకుఁ గ్రోధ మధిక మగుచున్నది.

గాం—ఇది యితరులవాదము విన నిష్టము లేకపోవుట కాక యేమిటి?

దుర్యో—చెప్పుము. చెప్పుము.

గాం—అకార్యకారణమున నాతండ్రి మిగుల వగచి యమంగళపరిహారమునకై నన్నొక మగమేఁకకుఁ గట్టిపెట్టి దానిం దునిమించెను.

దుర్యో—ఛీ. శాపఫలము గనుంగొనం నోపికొన్ని, దినము లామేఁకనుంపకం ద్రెవ్వనేసి నంతనే శాపమేగనేం యుచియె సత్య, మైన మృతిఁ బొందదె తనంతఁ దానె వేగ.

గాం—అంతటితో నాజనకుని సంశయము తీఱెనదా! లేదు.

దుర్యో—మేఁకకుఁ బ్రతిగా నీకంఠముం దునిమినఁ దీఱిపోయియుండును.

గాం—ఇట్టినిందలకు నోఁచిన నాకట్టి మరణమేల కలుగును!

దుర్యో—ఆమహాబుద్ధిశాలియగు నీతండ్రి సంశయ మెట్లు తీఱినది?

గాం—భీష్ముఁడు మీతండ్రికై నన్నడిగినపుడు నాసుమంగలీత్వమునకుఁగా నిందొకతె

యైనఁ బతిని రక్షింపఁజాలినది యుండదా యని నా చెల్లెండ్రను బదుండ్రఁ గూడ నాతో నీజనకునకిచ్చెను.

దుర్యో—అక్కటా! మఱికొందఱికినిఁ గష్టము తెచ్చిపెట్టినాఁడే!

క. నినుఁ బెండ్లి యాడునాతఁడు, చనునని ముని చెప్పినపుడె చాలింపక యి
చ్చెనె నీతోఁ బుట్టులనుం, బెనుదుఃఖాంబుధి మునింగి విధవలు గాఁగన్.

గాం—ఆతఁడెట్లాలోచించెనో యట్లె యింతకాలమీరీతి నున్నారము గదా!

దుర్యో—మావారిది యెఱిఁగియే నిన్ను సమ్మతించిరా?

గాం—నాకుఁ దక్క నా చెల్లెండ్రకే తెలియని విషయము వారికిఁ దెలిసి యుండునని చెప్పఁజాలను.

దుర్యో—ఛీ, సుబలరాజంత దరిద్రుఁడా?

గీ. కులములో వన్నె చెడునని•కొంకులేక, శాస్త్ర మొప్పదటంచను•జంకులేక
ఛల మొనర్చినఁ బాపమ•న్నంకలేక, వెఱ్ఱిపనిఁ జేసె నీతండ్రి•విత్తకాంక్ష.

గాం—వెఱ్ఱిపనియో గడుసుపనియో మేమిట్లుండుటకుఁ గారణమైనదిగదా!

దుర్యో—ఇట్లున్నవారమను సంతసమేనా యవమానముం బొందుచుంటి మను సిగ్గైనఁ గలదా?

గాం—మొదటివివాహము మనుష్యునితోనైన సిగ్గుపడవలసినదే.

దుర్యో—పశుభార్యకు నీకు సిగ్గెక్కడిది.

గాం—స్వాతంత్ర్యములేని విషయములో నన్నేల నిందించెదవు.

దుర్యో—నిందించుటతోఁ గుదిరెనా ఖండించెదను.

గాం—ఖండింతు ఖండింతునని బెదరింపనేల. కన్నులు మూసికొనియున్న నన్నప్పుడే మడియింపకపోయితివా! నీయట్టి కష్టాత్మునికిఁ దల్లినగుటనే నాకిట్టి యవమానము సంభవించినది.

దుర్యో—ఇంతటిఘనకార్యమును స్వతంత్రించి చేసినవాఁడెవ్వఁడు?

గాం—నాతండ్రిసుబలరాజు.

దుర్యో—మావంశమును బుద్ధిపూర్వకముగాఁ జెఱుపఁదలంచిన యాక్రూరుని ముందుఁ గాఁ జంపెదను.

గాం—మాతండ్రి చేసినది క్రూరకార్యమును నీవు చేయఁబోవునది యక్రూరకార్యమున. వేగముగ నాచరింపుము.

దుర్యో—అంతటితో నూరకుందునా?

గాం—అంతకునుమించిన నీవు చేయఁబోవు ఘనకార్యమేది?

దుర్యో—ఇట్టియులజడిందెచ్చిపెట్టిన భీమునిగూడఁదెగటార్చెదను.

గాం—కర్ణునేల చంపవు? భీముఁడా కర్ణుఁడా దీనికిఁ గారకుఁడు.

దుర్యో—(ఆలోచించి) ఎవ్వరును గారు, నీతండ్రియే ముఖ్యకారకుఁడు. నన్నేల వెక్కిరించెదవు. ఇదిగో వానిపైఁ బోవుచున్నవాఁడను. (అని వేగముగ నరుగును)

గాం—ఈతనిజనించిననాఁడె దోసంగులు పోసంగును గాన విడిచిపెట్టుమని పెద్దలు చెప్పినను వినుపనిఫలం బింకమున్నఁ గట్టికుడుపును. ఇట్టివానియొద్దఁ జేరినవాఁడు కర్ణుఁడు. అడుగనేల! పట్టినపట్టువిడుచున్వభావము వీనిబాల్యమునుండియుఁ గానము. వీనిగర్వభంగ మెప్పటికైననాసహోదరులే చేయఁగలరు.

(అంతటభానుమతి పనికత్తెప్రవేశించి)

ఎన్నిచెప్పినను వినక నేఁటికిఁ బయనము మానుమనినను మానక యాగ్రహముతోఁ గొఁగిలిన్విడిపించుకొని పోయిన దుర్యోధనమహారాజు వార్త చెప్పుటకై వచ్చుచుండెకే కాఁబోలును భానుమతీదేవి "మురళా! అత్తగారేమిచేయుచున్నారో చూచిర" మ్మని యాజ్ఞాపించినది. అట్టియాలస్యముకాకుండ గాంధారీదేవిగారిక్కడనే కనఁబడినారు. (అనిసమీపించి) అమ్మా! రాజమాత! ఏనుమురళను.

గాం—ఏమే! కోడలేమిచేయుచున్నది?

ముర—అత్తగారేమిచేయుచున్నారో చూచిరమ్మని నాకు ముదలయిడి సౌధోపరితలంబునుండి సుబలపురము దారిచూచుచు నెద్దియో యాలోచించుచున్నవారు.

గాం—ఏనును నీవలెనే యాలోచించుచున్నదాననని చెప్పుము. నన్నునాశయనగృహమునకుఁ గొనిపొమ్ము.

ముర—చిత్తము. (అనియిరువురు నిష్క్రమింతురు.)

(అంతటదుర్యోధనుఁడు ప్రవేశము)

దుర్యో—(ప్రవేశించి) పలువురుతలఁచినట్లు కర్ణుని నిందింప వలనుగాదు. వానిలేనియపుడు భీమునట్లుపలుకుట నాతప్పు. దుశ్శాసనుఁడు చెప్పుచునేయున్నాఁడు.

గీ. ఒకరినన నేల పడనేల♦యూరకుండ, గౌరవంబని బల్మని♦బోరుచుండెఁ

దగదెబాలాదపిసుభాషి♦తమ్మటనఁగఁ, గదపినను గండిరీఁగలు♦కదుపుగాదె.

తీఁగకదపినడొంకయంతయుఁగదలును. ఇపుడు నాకెన్నియాలోపములుకనఁబడుచున్నవి.

మ. తనకన్యాత్వమునంద సత్యవతి వైధవ్యంబునందామె నే

ర్పినఁ గోడండ్రను నీతిమాలిరి బలా♦రే వారిమెప్పించి మా

ర్మనుము౦ గొన్నది వారికోడ లగును♦స్మన్మాత పితాజ్ఞ చే

సమసెంబో కలికాలసంధిని కులాంచారంబు మండెట్లొకో !

ఏను నాతల్లిని ఖండించి యుంటినా మున్ముందు భయంబుకతన నోరులలో నిట్టి యసత్కార్య మొనర్చుటకెడము లేకుండును. ప్రజలెల్లరు బెదరుచుందురు. ఇస్సీ! ఇంక నాప్రభుత్వ మెట్లుండునో! ఇంట గెలువఁజాలనిది రచ్చగెలుచునా! తల్లినిఁ బ్రాణప్రాయముగఁ ద్రుంచుట జామదగ్న్యునకే చెల్లినది. ముందాపని జరపి యిక్కడకు రావలసినది. (ఆకర్ణించి) సరిసరి! యిది యొకటియా!

చ. ఒలసినభక్తి భర్తపయి నుంచుట కన్నులపట్టమేర్పడం
దెలుపుమునుండె; మానము నస్త్రీత్వము నాబిడసామ్ములట్టిచోఁ
బలుచనివారలుక్ ద్రవిణ వాంఛినులు న్విషయాభిలాషిణుల్
తలపడి యాచరించుటకధర్మమునుం దెగి చేసె నేకటా!

అట్టితల్లిని మడియింపక యిఁక నడవిలో ముక్కు మూసికొని కూర్చున్న ముసలిరాజు నా యిప్పుడు చంపఁబోవునది. ఇది యకృత్యము. కృతపడినదానికై యింతయేల. అక్కడ నెంతో యిక్కడ నంతియు యని తిరిగిపోవుదునా! (ఆలోచనతో) నాపౌరుషము యెక్కడవోదా. (మీఁదికిఁజూచి) ఇదిబాగని నాకుఁ దోఁచుచున్నది. కులముం జెఱచిన తల్లింజంపఁ జాలనినావలెనే తోడఁబుట్టినదానికిఁ బునర్వివాహము గావించిన తండ్రిం జక్కాడని నా మేనమామల నేమందును! ఈయవసరమున నాకు మేనమామపోలికలు వచ్చినవి. మనుజులకుఁ బుత్రులచేతులలోనో దౌహిత్రుల చేతులలోనో యుత్తమగతి కలుగును గనుక యీసుబలరాజునకు మేమిరువురమును గారకులమగుదుము. ఎట్లన :—ఏమారయొ పాయంబుననో నామాతులులం జంపితినా పుత్రశోకమున నాతండు త్రెళ్ళును. బలె! యిది తగినయుపాయము. ఎవ్వరికిని నాహృదయము తెలియకుండ సంచరించుచుఁ గార్యము నిర్వహింపవలయును. (ం గుటికినడచి చూచి) సుబలపురమే ప్రవేశించితి నే! (అనినిష్క్రమించును.)

కర్ణు—(ప్రవేశించి) ఎవ్వరైననేమి. చెప్పినదాని నౌచిత్య మెఱిఁగి నిర్వహింపవలయును. ఇదినావెఱ్ఱిగాని యింతకు నాతని నే నేమనుమంటిని! అభిభవించుట కిట్టిమార్గములనేకములున్నవనికనఁబఱచితినిగాని నీవేపలుకుమని స్పష్టపఱపలేదే. ఆమాట నేననఁ లసినది. భానుమతితెల్పకుండిన నాకీగొడవయే తెలియకపోవును. తమ్ముఁడైన నెంటఁ జనలేదే పిలువకుండ నేనెట్లుపోవుదును. సుబలరాజింతకుమున్నె తపంబున కేగనని వింటిమి. అతనిం జూచినపుడైన క్రోధోపశమనము గాఁగూడదా! ఏమొ చూతము. (అనినిష్క్రమించుచున్నాఁడు.)

ఇతితృతీయాంకము.

శ్రీమదుమారమణాయనమః.

దుర్యోధనాభిమానము.

చతుర్థాంకము.

(అంతట మణిమాలయను బ్రాహ్మణస్త్రీ ప్రవేశించుచున్నది)

మణి—(ప్రవేశించి) నాపాలిటికి దేవతాసమానయగు నాయత్తగారికి నమస్కారము. ఏలయంటిరా! అత్తచాటుదాననైనను నన్నుఁ బదిమంది యౌవనపురుషులఁ గనుఁగొనుట కనువగునటుల నేదోపనికల్పించి యీహస్తినాపురము వీథులవెంబడిఁ దిరుగనిచ్చుచున్నది. కాలుగాలినపిల్లివలె దేశాటనము చేయు బుద్ధిహీనుఁడగు నామగనికొకవేయి వందనములు. ప్రోషితభర్తృకల గతి యేమి కావలెను? ఎవరిసంగతి వారికేఁ జక్కఁగాఁ దెలియదు. కాని నాసంగతి నాకు బాగుగాఁ దెలియును. తిట్టుఁబోతులలోఁ దిరుగుఁబోతులలో నగ్రతాంబూలము నాకు రావలయును. మామగారు జ్యోతిషము నేర్పినారు కాఁబోలును, నేను బుష్యమినో పునర్వసునో ప్రథమమార్తవనైతిననియు నాకారణమునఁ బరపురుషాభిలాషిణి ననియు మాయత్త నాలోఁ దూరి చూచినట్లే చెప్పను. మీమామగారు బహురసికుఁడని చెప్పి నన్నూజించుచుండును. దురదృష్టవతిని గాకున్న నేనడుగువెట్టినప్పటికే యాయన నడతురా! ఎంతచెప్పినను మాయత్తబొంకిన ట్లెంకను నాకుఁ జేతగాదు. అష్టావక్రసంతతివాఁడగు నామగఁడు ముందెవ్వతెయైన నడచుచుండెనా దానిముఖము చూచుటకై సకిలించువాఁడు. నాకది కొంతపట్టుపడినది. నాయందమునకుఁ దోడు చూచిన పురుషునెల్లఁ బలుకరింపనె మనసు. (నవ్వుచు) ఊఁ ఊఁ మనసుపుట్టుచుండును. నేను జదువుకొన్న చదువులోని యొక్కశ్లోకము జ్ఞాపకమువచ్చుచున్నది.

"శ్లో॥ కృశః కాణః ఖంజః శ్రవణరహితః పుచ్ఛవికలో
వ్రణీపూయక్లిన్నః క్రిమికులశతైరావృతతనుః
క్షుధాక్షామో జీర్ణః పిఠరకకపాలార్పితగళః
శునీ మన్వేతి శ్వా హతమపిచ హంత్యేవమదనః"

బలె! బలె! హతమపిచ హంత్యేవమదనః। న హతహననమన్యాయ్యమితి విచారయతి! (నవ్వుచు మాయత్తకు మనస్ఫూర్తియగు మణియొకనమస్కారము.

ఏమిటికి? గోపవాటిక లోనికేగి యపుడు కాంచిన నేయి తీసికొని రమ్మని పంపిన ది కావున. (చూచి) ఇప్పటికే చాల యాలస్యమయినది. దీనికి సమాధానము వెన్న కాంచుటలో నైనదనిబొంకిచెప్పెదను, కాని యా బాణపంజరము పైదిండుదిరుగుచుఁ బరశురామునియొద్ద నేర్చుకొనిన విద్యను సాధకముచేయుచున్న కర్ణునిం గనుంగొను చు వానిపై భ్రమకలిగి యొడలు తెలియక నేతిగిన్నె చేఁబూని వచ్చుచు బాయి తగిలి బోరగిలఁబడిన నేయి యొలికినది. దీనికేమని బొంకను! ఇంటి కేగున ప్పటికే కైన నూహాకుదురును. కాని రాధేయుని నాయొద్దికి రప్పించుకొను నుపా యము మాత్ర మింతలోఁ గుదురదు. (మీదికిఁ జూచి) అగుఁగాక! నేఁడింకను జా లఁబ్రొద్దున్నది. ముందింటికిఁ జని పిదపఁగర్ణునితో మాటలాడుటకుఁ దగిన యుపా యము చింతించెదను. మాయత్త మిగులఁ జెడ్డది.

(అంతట నామెయత్త డిద్ధప్రవేశించుచున్నది.)

డిద్ధ—(ప్రవేశించి) నాలోనామాట, అత్తమంచిదైనం గోడలును మంచిదగును. దాని నే నెట్లు చీవాట్లు పెట్టఁగలను. ఎవరికొడుకు వారికిముద్దు. నాకొడుకు బడిద్ధుఁడు వేద ము చదువనీ, కాసిలో ముష్టియెత్తనీ, గంగలో మునుఁగనీ వాని బుద్ధి కుదుటఁబడ దు. ఆదేశద్రిమ్మరి పెండ్ల మీకోడలు. ఈయిద్దఱుఁ జేసిన తప్పులను దిద్దుకొని వ చ్చుటలో వాదుంపతెగుచున్నది. ఎవ్వరికిని నేను దొరకను. నామగని బ్రతికియుం డినన్ని దినములు నానిమిత్తమై యిరుగింటియరుఁగుమీఁదఁ బండుకొనఁబెట్టుదానను ఇట్టి గుణగణసంపన్నను నాకోడలి నాజ్ఞపెట్టఁగలనా! మాయిల్లు బెల్లము వండిన ప్రొయ్యి. అయినను నేనెన్నింటికని పోదును. నేయి తెమ్మని దీనిని బంపునపుడే పెద్దవీదిని బోవలదని చెప్పియుంటిని. సిగ్గులేనికట్టె పదిమంది కనఁబడుదురని యా దారినే రాకపోకలు చేయును. ఇప్పటికి మరలి వచ్చుచుండెనా యిచట నాకెదు రు పడఁగలదు. ఇంతసేపేమి చేయుచున్నదో! (బిగ్గరగా) ఓమాలీ! మాలీ! ఎక్కడ నున్నదానవు. నిన్నటిదినము దారిలో నేసెందటితో మాటలాడలేదు. నీకంటెపమం దుగా రాలేవఁటే.

కోడలు—(అత్తనుజూచి తనలో) మృత్యువు వలె మాయత్త యెదురువచ్చుచున్నది. (ప్రకాశముగ) అత్తా! నీవెక్కడికి?

డిద్ధ—(అదరిపాటుగ) ఏమే! నీకు దారిలో దుర్యోధనుఁడు కనఁబడినాఁడా యంత టివాఁ డగుకర్ణుఁడు కనంబడినాఁడా!

కోడలు—(తనలో) ఈమెయెంచనాలకు నేనేమిచెప్పిన బాగుగానుండునో! (ప్రకాశము) అత్తా! నేయి కాఁచి కొలువఁబోయినది. వేఁడిది కొలువవలదు చల్లార్చుమంటిని. ఇందుచే నాలస్యమైనది. (దిక్కులు చూచును.)

డిద్ధ—ఏదీ, నెయ్యి, కమ్మగానున్నదా? పూనకట్టినదా చూడనిమ్ము.

కోడ—(బోరగిలించి గిన్నె చూపును.)

డిద్ధ—అప్పుడే యింతగట్టిగాఁ జేసికొన్నదా? గేదె నేయి కాఁబోలును.

కోడ—అయ్యో! ఆవు నెయ్యి. సరి! యింతదూరము పోయి—

డిద్ధ—ఏదీ! లోనఁజూడనిమ్ము. పచ్చగానున్నదేమో.

కోడ—ఇత్తడిగిన్నెలోఁ బచ్చగా నుండకేమి!

డిద్ధ—అయ్యో! నేయియుండఁగా నడుగు కనఁబడునఁటే.

కోడ—నేయి యెక్కడిది! వట్టి గిన్నెయే.

డిద్ధ—నీయమ్మచచ్చిపోను! నేయి తేకుండ దారిలోనే యాడుచున్నదానవా?

కోడ—పట్టుకొనివచ్చుచున్న క్లిందటిని సాక్ష్యము పలికింపను?

డిద్ధ—నీకు సాక్షులకుఁ గొదవయేమి. పైకమేది?

కోడ—గొల్లదానికి నేతికిచ్చితిని గాదటమ్మా?

డిద్ధ—మఱి నేయి యెవ్వరి మొగముమీఁదఁబోసితివి?

కోడ—భూమిదేవి మొగముమీఁద.

డిద్ధ—దిక్కులు చూచుచు వచ్చితివా! నీకెవ్వరైన నడ్డువచ్చినారా?

కోడ—(తనలో) నాకార్య మీమె మాటలచేత నే సానుకూలమగునట్లున్నది. (ప్రకాశముగ) కర్ణుఁ డడ్డువచ్చినాఁడు. (అని నోరు మూసికొనును)

డిద్ధ—(కోపము) ఓరోరి నీచుఁడా! నీకెంత రాజావరము కలిగియున్నను మేమెంత చెడిపోయినవాండ్రమైనను నీయాటలు మాబ్రాహ్మణులదగ్గఱ సాగవు. ఇంకను నగరిప్రవేశింపలేదు. ధృతరాష్ట్రమహారాజుగారితో మనవిచేసి నిన్నేమి చేయించెదనో చూడుము. నా నెయ్యినాకిమ్ము లేదా దానివెలని-(ఆలకించి) గోడదెబ్బ చెంపదెబ్బ మాకేనా! మాసరకుఁ బోయినదిగాక పైఁగా మాకు మావలనఁ జీవాట్లా! (విని) ఆఁ! అంగరాజైన నాకేమిభయము. వాపైక మైనఁ బాఱవేయఁడా!

(తెరలో)

ఓ పౌరులార! ఈవార్త యెవ్వరివలననో విని కర్ణుఁ డీవంకకే వచ్చుచున్నాఁడు. ఆ బ్రాహ్మణస్త్రీని నోరు సదుకొమ్మని చెప్పఁడు.

అత్త } కాని భయమేమి ?
కోడ }

డిద్ధ—కర్ణుని గుర్తెఱుంగుదువంటే ?

కోడ—గిన్నెఁడు నేతినొలుకఁబోసినవాని నింతలో మఱతునా ? (తనలో) కర్ణునిదర్శనమైన దొరకును రానిమ్ము. నామగనికిఁ గుట్టుపోగులైనలేవు, చింకిగుడ్డయైనఁ గట్టకొనలేదు. ఇతనికి సహజకుండలములుఁ గవచముంగలవఁట. ఎంత చక్కనివాఁడమ్మా.

కర్ణ—(ప్రవేశించి తనలో) ఒక్కొక్కని జన్మకాలమహిమ కాకున్న నేమిటి ?

మ. కురునాథాత్మజుకూర్చు నెచ్చెలికి నా కున్నిప్రతాపంబులుం
గురునిందల్పరివాదముల్వారసె లోకుల్లోకుశేమందున
ద్దిర ! నన్నాఁడుది తిట్టుకాలమును బ్రాప్తించెన్విచిత్రంబుగా
నరుఁడొక్కండును దలంపదైవము తదన్యంబుం దలంచుంగదా !

ఆబ్రాహ్మణవిధవ యిక్కడనున్నదో ! ఆమెకే నేమి యుగ్గుచేసితినో కనుఁగొనెదన.

డిద్ధ—(ఎదురుగావచ్చి) ఓరోరి రాధేయ! నీ గౌరవము వెల్లడియగు దినములువచ్చినవి జాగ్రత్త !

కర్ణ—(చూచి యామెమాటలువిని) ఓహో ! ఎవ్వరో యపూర్వస్త్రీగాని—సౌమ్యత యే లోకమునను గనఁబడదు. (ప్రకాశముగ) ఓయమ్మ ! ఏ నేమి యపరాధముఁ జేసితిని ?

కోడ—(తనలో) అద్దిరా ! ఇతఁడు ధర్మరాజునుబోలియున్నవాఁడు. నావంకఁ జూడనైనఁజూడకున్నవాఁడు.

డిద్ధ—నీవేనా కర్ణుఁడవు ? నాయెదుట నీ బెట్టుసరి విడువుము. నీవేమి చేసినదియుఁ జెప్పెదను. ఇంతలో నే మఱచితివిగా !

కర్ణ—వనితామణీ ! అది కలిగినజేకదా !

గీ. దాత యర్థి కిడిన దానిని మఱచుఁ గృ, తఘ్నుఁ డొనరఁ గొనిన దాని మఱచుఁ
జెనఁటి సుందరాంగిఁ గని వావి మఱచును, మఱచు నెగ్గొనర్చి మందబుద్ధి.

కోడ—ఏప్రసంగము చేసెనో యీతేజశ్శాలిని గొంతసేపు నాయెదుట నీయత్త నిలిపిననాకుఁ జాలును.

డిద్ధ—(కోపముతో) జ్ఞప్తికివచ్చునట్లు చెప్పెదను. బ్రాహ్మణులను గౌరవమైన లేదా!

కర్ణ—ఆ తారతమ్యహీనుఁడగు పాపి యెవ్వఁడో !

డిద్ధ—నీవుగాక యొరు లెవ్వరు ?

కర్ణ—మీకు నేనొనర్చిన యుపకారమును దానికిఁ బ్రాయశ్చిత్తమును నీవే చెప్పుము.

డిద్ధ—పెద్దపేరు పెట్టుకొన్నవాని యిల్లాలనై యంతమాత్రముం జెప్పలేనా!

కోడ—(తనలో) నిజము గ్రహించి నేరము నాపైఁ బెట్టఁజాలదు గద! అమాత్రము తెలివితేటలా!

కర్ణ—ఓబ్రాహ్మణి! వేగమున నను నిర్దోషిం జేయుము.

డిద్ధ—యాచకుఁడవు గావుగదా నీసామ్ములు చట్టుబండలు రాజమార్గమున నేల పెట్టితివి?

కర్ణ—దానివలన మీకేమైన నొగ్గుకలిగినదా! అట్లయిన నాశ్చర్యమే!

ఉ. ఏసినయమ్ము తప్పి చనం నిచ్చెను శాప మొకండు మేలుగాఁ
జేసినసాధకంబు వృథం చేసె నొకం డెటులెంత గ్రుచ్చినం
గోసినహాని చేయ విం గోమదధీనము లస్త్రశస్త్రముల్
(అని ధనుర్బాణములు చూపించి)
దోసము నాకుఁ గట్టునె వం ఘూవధముం బొనరించి యక్కటా!

డిద్ధ—ఆవెఱ్ఱివారిచ్చినశాపములు పురుషులను బాధింపనీయవు గాని యాఁడువారిని బాధింపనీయవా?

కర్ణ—హరహర! నాబాణము లేవారికి నపకృతి చేయవు.

కోడ—(తనలో) నీబాణములు కావుగాని మన్మథబాణములు నాకపకృతి చేయుచున్నవి.

డిద్ధ—నీతో నేనట్టె మాటలాడను. నా నేయిగాని దానికైన రొక్కముగాని యచటఁ బెట్టి తొలఁగిచనుము.

కర్ణ—(ఆశ్చర్యముతో) నేయియేమి? రొక్కమేమి?

కోడ—(తనలో) పాప మీతఁడా గొడవయే యెఱుఁగఁడు.

డిద్ధ—నాకోడలి కడ్డువచ్చి గిన్నెలోని నేయి యొలుకఁబోయలేదా?

కోడ—(తనలో) ఈతనిం గాంచి నేనొలుకఁబోసికొంటిని.

కర్ణ—శివశివ! నాకెంతటి యపవాదము సంభవించినది! ఓయింతీ!

గీ. కలరు కొందఱు దౌర్భాగ్యశాలిలను దమకు, వనిత యొంటిగఁ గనఁబడం గలిమి సేయు
వారు! లారీతిగాఁ దనం భార్యనొరులు, పఱతురను బుద్ధి చాలని మొఱకువాండ్రు.

కోడ—(తనలో) ఈతఁడు నామగని చరిత్ర మెఱుఁగునా యేమి యిట్లు చెప్పుచున్నాఁడు

డిద్ధ—(కోడలితో) ఏమే, నేయి యెట్లొలికినదో చెప్పవేమి.

కోడ—(ఆలోచించి) బాణపంజరము పై దిండుతిరుగు నీయనం గాంచుచు నడచు నా

కాలికొక రాయి తగిలి బోరగిలం బడితిని. గిన్నెలోని నేయి —

కర్ణ—(తనలో) ఇక్కాలమునఁ గలియుగద్వాపరమును మనుష్యులై పుట్టెదరను వచనం బు యున్నది. వారిపుడే కాఁబోలు వీరు. (ప్రకాశము) ఇదియేనా నావలన మీకుఁ బొడమిన యొగ్గు ?

వృద్ధ—ఇది యేమి నీ ప్రాణమునకు స్వల్పముగా నగపడుచున్నదా ?

కర్ణ—ఆహా ! బ్రాహ్మణివి, ఇన్ని ట్లాడుట నీకుఁ దగినదేనా ? జరగిన దొక్కటియు నీవు చెప్పినది యొకటియునా !

వృద్ధ—ఏ వేళకు రాకున్న నాకోడలి మూలమున నొడలు మండినది.

కర్ణ—పరమభాషణములుమాని నేయియిమ్మన్న నిచ్చెదువాఁడనుగదా ?

కోడ—(తనలో) దానకర్ణుఁడవు. ఇట్టివాఁడవు నాకొక్క కౌఁగిలియీరాదా ?

వృద్ధ—నాయేమి పేయది. నా నెయ్యి నాకిచ్చిన నీగోడవ వదలిపోవును.

కర్ణ—నిరాపనింద తొలఁగివచ్చునో ! రారండు, నాతో రండు—

వృద్ధ—పెద్దచిట్టెడు నేయి. మేము పదిమంది సొంతము. అందరికి గిన్నె చూపించి నెల వాడుకొందును.

కర్ణ—రారండు. మీ నేయి మీకిచ్చెదను. (తనలో) ఆహా ! దుష్టాత్ము లిట్లే యొకదాని కొక్కటి కల్పించుచుందురు !

(అని యాస్త్రీలతో బరిక్రమించుచుండ.)

అత్త, కోడ } (ఆజ్యపూర్ణమగు పాత్రముతో వచ్చుచున్నారు)

అత్త—ఓసీ నీకును నీమగనికిని బుద్ధివచ్చుట యెప్పుడో. మీరొనర్చినవానిం దిద్దుకొని వచ్చుటతో నాపని తీరుచున్నది. ఇంకను నయము— ఆతఁడు బలవంతుఁడు గావున నొలికినచోటి మట్టిపెళ్ల బాణముతో మీఁదికెత్తి పిండియిచ్చినాఁడు, మఱియొకఁడైన రొక్కము నేయి రెండును దండుగ యేనా—

కోడ—దిక్కుమాలిన బుద్ధి, యిన్నేండ్లు వచ్చి మాకుఁ బుద్ధివచ్చుటయేమిటి. మేము కుదుటఁబడినపుడే. ఇంక నిక్కడ నాలస్యమేల ? ఇంటికిఁ బోవుదము.

(తెరలో)

ఓరోరి కష్టాత్ముఁడ ! అడఁగఁ ద్రొక్కినకొలఁదిఁ జెందువవై నీగర్వమంతయుం శాపములచే దిగఁదీసినను దూలిపడుచున్నాఁడవు. ఎంతో యాసతో రసగ్రహణలోలనై యాకులకు బుద్ధిచెప్పటకై యొఱుకఁబోసిన నన్ను నీవుపిండి యిచ్చితివి శా

వున నన్నెంతలోఁతు త్రవ్వితివో యంతలోఁతు నీరథచక్రము ఘోరయుద్ధములోఁ గ్రుంగును గాక!

అత్త—(విని) ఓసీ! ఇదియేమే! కర్ణునే యంతకోపముతోఁబల్కిన భూమిదేవిమనల నేమిచేయునో. చల్లఁగాఁ బోవుదము రావే- రావే- తొత్తుకూఁతుర! నీమూల మున నాకొంపకేఁమువచ్చునన్నదో—(అని నిష్క్రమించును.)

కర్ణు—(ప్రవేశించి) ఓపరమేశ్వరా! నేనేపాపపువేళజన్మించితినో కాని నాపైనిందతి కి నింతచలమేమెకో! దుర్యోధనుం డూరలేఁడు. ఆతండక్కడ నేమిచేయుచు న్నాఁడో యనుదిగులు మిగులుచుండఁ నడుమునాకొక సెగులు సంప్రాప్తమైనది. ఏమిచేయుదును. నిన్నటినుండియు రాజమందిరమునందలి వార్తలు వినుటలేదు. సుబలపురవిశేషము లేమైనఁ దెలిసినవేమో విచారింపవలయును. (నడచిచూచి) ఏమీ! రాజమార్గమున నాకలకలము!

క. తిన్ననిపీఁఠినరంగులఁ, దిన్నెలఁ గూర్చున్నఁ జనులు•దిగాదరదపుతో డన్నిలుతు రిరు గెలంకుల, సన్నిధివిహుచుగతి మ్రొక్కి •సమధికభక్తిన్.

దీనికిఁ గారణమేమైయుండవచ్చును. ధృతరాష్ట్రుం బొడఁగాంచుటకై మునీంద్రు లెవ్వరైన ద్వైతవనమువారు లేక కామ్యకవనవాసులు వచ్చుచున్నారా,— తాతగారియూరినుండి దుర్యోధనుఁడుమరలివచ్చుచున్నాఁడా—(ముందువంక నడచిచూచి) ఓహో! నారదపురస్సరులైన మునివర్యులే! ఇపుడు వారిం గలసికొందును. (పరిక్రమించును.)

నారదుఁడు—(ప్రవేశించి) పెద్దలు భవిష్యత్కాలవేదులు. వేదాక్షరములవంటివారి మాటలు వినినవారు చిక్కువడుట వింతకాదు. ఈమానులు చర్వితచర్వణముగాఁ జెప్పవచ్చిరిగాని తండ్రిగాని తనయుఁడు గాని వినునట్లు నాకుఁ దోఁపదు.

కర్ణు—(ప్రవేశించి) నారదమునీంద్రా! కర్ణుఁడు నమస్కరించుచున్నాఁడు. (అని నమస్కరించుచున్నవాఁడు.)

నార—(చూచి) ఓహోకర్ణుఁడా! పిమ్మట నడచిన వార్తలేమైనవింటివా?

కర్ణు—మానివర్య! పూజ్యపాదులవలన వినఁగోరియే యిటువచ్చితిని.

నార—ఎటుఁగనే యెటుఁగవా?

కర్ణు—చర్మదృక్కులకుఁ బరోక్షజ్ఞానముండునా!

నార—అట్లయిన నాలకింపుము.

మ. సుబలాధీశ్వరుఁ డగ్రపుత్త్రకు మహీశుం జేసి నిర్లిప్తుఁడై
నిబిడారణ్యనివాసముం జలుపమౌనిశ్రేష్ఠులం బిల్వఁబం
ప బహూకారము సేయు వారు బహువిప్రశ్రేణితోఁ బోవవే
డబ మొప్పన్వని యేను వెంటఁ జనినాఁడం జూడ నచ్చోటికిన్.

కర్ణ—ఇంక నేను కృతార్థుఁడను.

శా. ఏమాలం త్రిజగంబులో నెచట న్నేయే కార్యముల్ సాగనో
యామాలాగ్రముగా వచించెదరు మీ రచ్చోటలేకున్న నిం
కేమీ చెప్పఁగ లేరె మీ యెదుటివారే రేమని గావింప ; మా
భూమీశాత్మజు చేఁత లెల్ల వివరింపుండో మునిశ్రేష్ఠమా !

నార—కర్ణా!

క. మానక తాల్పుడఁ బఱచెదు, వానిం గలసికొన సంపెపరరథ మొకఁడా
భానుమతి యుంతవఱకుం, దీని నెఱుంగుదువె కామదిన్నమ్మను నీవున్.

కర్ణ—(చేతులు మొగిడ్చి) ఎఱుంగుదు.

నార—పిమ్మట మాతామహు నగరుసొచ్చి మీరాజు పసులకింతయుఁ దనయభిప్రాయంబు వెలిపుచ్చకుండ నెవ్వరికి ననుమానరహితముగు గతిఁ గొన్నినాళ్లు మామలం గలసియుండెను.

కర్ణ—పైలు దేఱినప్పటి యుద్రేకము రథ మెక్కఁగ నే కొంతతగ్గుచు. మామలంగూడి యాడువపుచు చాలవఱకు సన్నగిలు నని తలంచెదను. ఏమో! యతని యూహ లెవ్వరికిని దెలియవు.

నార—నిన్నటిమాపు వినోదాగారమున దక్షిణదిశను దన మేనమామలు—

ఉ. నూఱుగు రన్నదమ్ములును నున్నని తెమ్మెర లేచి వీచుచోఁ
బాఱఁగనిద్ర వారికడఁ బండినవాఁడును బోతె యుండి వే
మాఱును బున్పకొట్టినలిమంబును డిగ్గి శితాసిఁ గొంచుఁదాఁ
దీఱిచివైచుచుండె నెడఁద్రెవ్వకయందఱ నొక్కరొక్కరిన్.

కర్ణ—శివశివ! కోపము రెండురెట్లు తగ్గినదని తలంచుచుండ నూఱురెట్లధికమైనది గదా! ఒకముసలివానిం జంపవచ్చి నూర్గురం గెడపినాఁడు. సంఘమరణము!

నార—కడపటికతని తప్ప నందఱు మడిసిరి.

కర్ణ—వంశమున కొక్కని విడిచినాఁడా! యోగీంద్ర! దానికి గతంబేమి?

నార—ఆతని మునుమునం బడినవాఁడు బ్రతుకుట కష్టమే కాని యాయుశ్శేషమున నిరు

పదియుప్పదిమంది మిగిలినయపుడు మెలఁకువవచ్చి యల్లుఁడు చేయుదుష్కార్యముం
గాంచి వెఱఁగంది వానికిఁ దెలియకుండ సన్నసన్నగలేచి తండ్రియొద్దికిఁ బోయెను.

కర్ణ—తపోధన! దుర్యోధనుండంతటి యకృత్యముంజేసి పిమ్మటఁ నెందేగెనో.

నార—రథంబెక్కి యిక్కడికే వచ్చినాఁడు.

కర్ణ—ఎప్పుడు? ఏనుదలంచినట్లు మునులు దుర్యోధనుఁడును గూడ వచ్చిరి. ఈవచ్చిన మునులు సుబలునియొద్ది నుండియే నా!

నార—అగును—ధృతరాష్ట్రునితో.

క. మున్నీతనిపుట్టుకయప్పు, డెన్నియుఁ గీడులాదవం నెఱిఁగింపమె వీ
నిన్నీవువిడుము పెక్కురఁ, గన్నాఁడవు సుతుల నని ప్రశస్తిగ ననుచున్.

మరల నిపుడును బోధింపవచ్చియున్నాము.

కర్ణ—మానివతంసము!

గీ. నిన్నుఁబలికినట్టులెన్నకమన్నించి, వినుము మానుకెల్లవిశ్వవేత్త
అయ్యు నెఱుఁగఁజాలరాత్మజాలను బాయ, వానిపంతయింతపట్టటంచు.

నార—విననేరనివారలకుఁ బలుమాఱు చెప్పుట యాయాసకారణము.

కర్ణ—అటమీఁదివృత్తాంతంబెట్లు చెల్లెనో యానతీఁగోరెదను.

నార—ఇపుడిక్కడ నడచు రాజస్థానవార్త ముందువిచారింపవలయును. కావున నీవుఁగూడ రమ్ము. పిమ్మట నేమిజరగినదియు శకునివలన విందువుగాక.

కర్ణ—(తనలో) ఇదియంతయు నలజడికేవచ్చినది. చెప్పినదానిని సరిగ నడపిన నింతరాదు. (ప్రకాశము) దేవ! ఆజ్ఞ కావింతము.

(ఇరువురును నిష్క్రమింతురు)

ఇదిచతుర్థాంకము.

దుర్యోధనాభిమానము.

పంచమాంకము.

(అంతట ద్వాపరమును గలియును బ్రవేశించుచున్నారు.)

ద్వాప—(ప్రవేశించి) ఇంకను గలి రాఁడేమి! వచ్చినదాఁక నిక్కడఁ గూరుచుండుమని చెప్పినవాఁ డేల చనలెనో!

క. జవముడిగి లావుచెడి కడు, నవిసితి నరకంబు వోయెఁ బ్రాప్తించెను సం
ధివికలత గడపదాఁటను, గవయైతిని గజ్జవట్టెఁ గంచుకితోడన్.

ఇక్కాలంబున నా యంశంబునం జనియించిన సుబలపుత్త్రుఁడు శకునియందు నా గుణసందోహము సంక్రమింప నేను విశ్రమించితిని. నా యధికారాంతము కూడ నైనది. కలిప్రభావమింక వెల్లడియగు కాలమువచ్చినది. పోనీ—

గీ. కృతయుగముఁ ద్రేతయట్టి సత్కీర్తిఁ గాంచ, కున్నఁ బోనిమ్ము తర్వాతనైనఁ దగిన
వర్తనంబున మెలఁగితిఁ బ్రజలు చెప్ప, కొనెదు కలికాలవార్త నే వినఁగఁజాల.

లోకాపవాదమును నేనీవార్ధకదశలో విని సహింపలేను.

గీ. కృతయుగంబును ద్రేతయుం గతమగుటనె, కీర్తిఁ గాంచెను జగతి సుకృతులు మెచ్చ
వర్తమానగుణంబులం బ్రజలు చూడ, రగుటను గతంబు మేల్భవిష్యత్తుకంటె.

ఈ కలిదురభిమానము చూడఁగాఁ గడుఁ దీక్ష్ణముగానున్నయది. దంభములు చెప్పువారి నెందఱినెఱుఁగను!

కలి—(ప్రవేశించి తనలో) పూర్వకాలపు వేషములు నాయొద్దఁ బనికిరావు. అందఱివలె నన్నుం దలంచువారు కేవలమూఢులు.

గీ. దురభిమానంబు క్రౌర్యంబు దుష్క్రియాప, రాయణత యోర్వలేమి లోభావిలాంత
రంగమును గల్గు జనులను బ్రకటముగను, నాదు సేల్బడిఁ జూచిన నరుఁ డెఱుంగు.

గీ. బోడిపసులకుఁ బోటుమప్పదుగు బోడి, తలలకును బోటవ్రేళ్ళకు మెలులిడుదురు.
తలఁచినది బ్రహ్మదేవుఁడు వలదటన్నఁ, జేయఁజూచెద రదియెంత హేయమైన.

అబ్బ! నా ప్రభావమును గవులుద్గ్రంథములు వ్రాయవలసినంతయున్నది. ఏనొక్క వెలుఁగు వెలుగఁ దలఁచియుంటిని. పిడుగువలె నొక్కమాఱెవచ్చి పడితినా లోకులకని

ష్టము పుట్టవచ్చును. కాఁబట్టి ముందుగఁ గొందఱుశిష్యులను దిగ్దిలోకములోఁ బడ వైచి వారిజయాపజయములం బట్టి నావేషము బైలుదేఱఁదీయవలయును. ఇప్పటినటనకుఁ దగినట్లు దుర్యోధనుఁ డొకఁడు గజ్జెకట్టి కొంతకలాపము వినిపింపఁగలఁడు. వానికి సరిపడిన యంగుచేయువాఁడంగరాజుగా నియోగించితిని. ఆటలోని గుణాగుణములను దెలిసికొనలేకున్నను జెప్పినపనిఁ జేయుటకై యుపాంగముం బూరించువానివంటి దుశ్శాసనుఁడు మూఁడవవాఁడు. డోలుగొట్టుటకెవ్వరాయని వెదకుచున్నవాఁడను. నానత్యకాలపుఁ జెలికాఁడు ద్వాపరమును గూర్చుండఁబెట్టివచ్చితిని. కావున నాతనివలన నెఱింగికొందును. (అని నడచి ద్వాపరముంగాంచి) ఆలస్యమునకు క్షమింపుము.

ద్వాప—ఇదె వచ్చుచున్నాఁడ నంటివి. ఎంజేగితివి?

కలి—నీకేమి నీముప్పు గడపుకొని పోవుచున్నాఁడవు. కాఁబోవువాఁడను నేను, నాకు జనవశ్యత కావలసియున్నది. దానికై తిరుగుచుంటిని.

ద్వాప—నాల్గునాళ్ళు గడచినే నందఱును వశ్యులే. కాని నగము చెప్పివిడిచితివి. సుబలరా జేమిచేసెను.

కలి—మ. కొడుకుల్నూర్వురు కాలనుం బడయ నాఁకు న్శాంతివాటిల్లదీ
జడదాయల్నను గాంచి నవ్వొదరు నేఁజాలం దపంబుండఁగాఁ
గొడుకుల్గాసిన పాడుకొంప నెటుమేఁకొందుం బ్రవేశింప ని
య్యెడ నేరెంటికిఁ బాసితిం గడపుమాయావొక్క ఖడ్గాహతిన్.

అని శకునినెంతయేని బతిమాలెను.

ద్వాప—నారాయణ! తండ్రిని జంపుటయన్నఁ దన్నుఁదాఁజంపుకొనుటయేగదా! కుడిచేయి యెడమచేయి యెఱుంగకుండ.

శా. పుట్టంధుల్వికలాంగు లార్తియొకయప్పున్విడకున్నట్టివా
రెట్టుంజూచిన నిప్పుయోజకులు నేరెనిం గడుం బిడ్డలం
బెట్టంజాలరు మృత్యువక్త్రమున సంప్రీతాత్ములాతండ్రులం
గొట్టన్నక్కఁ డెలెన్నఁగాఁ బెరిఁగియొక్కొండైనఁ జేసేతులన్.

కలి—బిడ్డా! తండ్రిమాట నిరాకరించితివనుపేరే నీకుండుంగాని నాప్రాణమెట్లు నీదేహములోనుండదు.

గీ. ఆత్మహత్యకుఁజాలక యుడవిఁదువకుఁ, గడపి నారాయణా యనఁగాఁదలంప
నిద్దివిని నిల్చునే దగ్ధనేని నూడు, ముక్కుతున్మిన నుండునే ప్రుతయోదు.

అని కొంతభయ పెట్టియుఁ బ్రోత్సాహపఱచెను.

ద్వాప—అద్దిర! ఇది గురుతిరస్కారమని భయపడఁడుగద!

కలి—తండ్రీ! నన్నేల సందిగ్ధసాగరమునఁ బడవైచెదవు. మిగిలినవాఁడ నొక్కఁడ ను. వినుము—

ఉ. చచ్చినవారితోఁ దుతను జావక పోయితి నిద్రలోనసీ
యుచ్చెము నాకు రాదుగద యూరక తండ్రిని జంపుకొందునా
రచ్చల మెత్తురే గురుతిరస్కృతి సంశయ మెట్లు తీరునో
యెచ్చట ధర్మసూక్ష్మము లివే తెలియంబడ వేమి సేయుదున్.

(అని శకునిమిగులవగచెను)

ద్వాప— తరువాత? తనంతటఁదానే మృతినొందెనా! చావు మనచేతులలో నున్నదా! అట్లనరాదు, ఎంత క్రొత్తవాఁడైనను దాపసుఁడు గదా.

కలి—అపుడు సుబలరాజు ధర్మసూక్ష్మమో యధర్మసూక్ష్మమో యిది తోఁచకున్న నిఁకొక టైన నేఁ బలికి నట్లాచరించెదవా యని కొడుకు నడిగెను.

ద్వాప—అది యేదియో?

కలి—పుత్రుం జూచి "కుమార! నాకెపుడైన నాత్మహత్య తప్పలేదు. ప్రాయోప వేశమున నసువులు విడుతును. పిమ్మట నెగ్గని తలంచక నా వెన్నెముక సంగ్రహించి దానితో మూఁడు పాచిక లొనర్చుకొనుము. వాని యుపయోగముం జెప్పెద" ననియెను.

ద్వాప—రాజ్యము చేసి కొమ్మనక వ్యసనములలోనికి దింపుచున్నాఁడు.

కలి—సుబలుఁడు త్రికాలవేది.

ద్వాప—వాని యుపయోగ మెట్లని వచియించెనో.

కలి—నీయన్నల నూర్వురం జంపిన దుర్యోధనుఁడు నూర్వురు తమ్ములతోఁ పాటు నీచేతఁ జచ్చునుపాయ మిందున్నదని పలికె.

ద్వాప—అది యేరీతినో! ఇది వింతగా నున్నది. పాచికలతో నెట్లు చత్తురో! దధీ చివలె వెన్నెముక నాయుధము చేసికొమ్మనలేదు సారెలతో రాజ్యమోడుదురు క్షే దపడుదురు గాని మృతియెట్లో నాయూహకు బొడకట్టుటలేదు.

కలి—పలువురు నిన్ను నిరభిమానివని తలంచునట్లు దుర్యోధనునొద్దఁ జేరి—

గీ. తండ్రి మడిసెను భ్రాతలు తండ్రికంటె, మున్నె గెడసిరి రాజ్యమా మొన్న వచ్చె
నెన్నివంకలఁ జూచిన నేను జాల, నధములకు నిందులకు నీవ యాదరు వికఁ.

అని మచ్చిక చేయును. అతండు చూపోపనివాఁ డగుటచే బాండవుల యున్నతికి సహింపక నిద్రించు వారిని నీటఁ ద్రోయించి విషాన్నముం దినిపించి యింటికి నిప్పుముట్టించి బాధించును. అని యిపుడు మనము కన్నులార వీక్షించిన వన్నియు ముందే చెప్పియున్నాఁడు.

ద్వాప— దుర్యోధనుం డెంతవెఱ్ఱివాఁడో! పాండవులం జంపఁగలఁడా తాను. కానిమ్ము. పాచికల యుపయోగ మేమని.

కలి— ఇంకను మయసభయఁట, జూదమఁట. వస్త్రాపహరణమఁట, వనవాసమఁట మైత్రేయశాపమఁట యుద్ధమఁట యేమేమో చెప్పినాఁడు. ఇవి ముందు నేను గనుఁగొనవలయును.

ద్వాప— జూదమంటివి! ఎవ్వరితో నెవ్వరికి? నీయడ్డసాళ్లైన నిపుడు తనిచేయునేమో.

కలి— ధర్మజునకు జూదమాడుట మిగులఁ బ్రియము. చేతఁగాని దుర్యోధనునితో నిప్రుణుఁడగు ధర్మరాజునకు జూదము పొసఁగించి శకుని తనయొద్దనున్న పాచికలతో నాడింపఁగా వానిలో లీనమైయున్న సుబలక్రోధము దుర్యోధనుని గెలిపించునఁట.

ద్వాప— ఇఁక దుర్యోధనాదుల కాపాచికలు మారణకారణము లెట్లయినవి. సుబలుని యభిప్రాయ మేమియో!

కలి— నీవు వృద్ధుఁడవైవకొలఁది నీబుద్ధిబలము తగ్గుచున్నది.

ద్వాప— నిజమంతటిదే కాని నీప్రౌఢప్రజ్ఞనుపయోగించి వారికపకార మెట్లుజరగునో చెప్పుము.

కలి— తమకుఁ గావించిన యపకారమునకై కనలి పాండవులు యుద్ధము చేసి దుర్యోధనాదులం జంపుదురని తోఁచుచున్నయది.

ద్వాప— ముసలిరాజు కోపమెంతవాఁడియున్నది! (తనలో) ఏమో నాకోపిక లేదు. నాప్రతినిధియ. శకుని కాలానుగుణముగా నుండును. నావలె నడచుకొమ్మనిన నట్లునడచును.

గీ. కాలమును బట్టి నడతురు చాలవఱకు, జనులు; తొల్లింటి వర్తనల్ జరగకున్న
నింద సేయుఁగ రాదని పొందుగాను, బలికెను బరాశరుఁడు మును కలిని గూర్చి.

(ప్రకాశముగ) అడుగఁదలఁచినది మఱచితిని. నీవేమో మాటలాడవలయునంటివి శకుని కనఁబడినాఁడా? అతఁడిపు డెక్కడనున్నాఁడు?

కలి— తండ్రి మృతినొందినపిదప నింటికడ దుఃఖించు నెల్లవారినోదార్చి రాజ్యము మం

త్రులకప్పగించి యిపుడు హస్తినాపురము వెళ్ళియున్నాఁడు.

ద్వాప—అట్లయినఁ గ్రమముగ నన్నియుం దెలిసికొని నాకెప్పుడైనఁ దెలియఁజెప్పెద వా లేక మనస్సే హామింతటిదేనా.

కలి—ఎంతమాట! అట్లే చెప్పెదను. రమ్ము పోవుదము.

(నిష్క్రమించుచున్నారు)

(అంతట దుర్యోధనాది దుష్టచతుష్టయము ప్రవేశించుచున్నది)

దుర్యో—(ప్రవేశించి) అక్కటా! దైవము నాయెడలఁ బక్షపాత మగపఱచుచున్నాఁడు. ఆటంకపఱుపని తల్లిదండ్రిలు గల మఱియెవ్వరికైన నుండవలసిన యభిమానము నన్నాశ్రయించి తనపరువు పోఁగొట్టుకొనుచున్నది. మాటపడి సహింపలేని నన్ను వృద్ధజననీజనకులు వారించుటతో నేమితీరినది. యుధిష్ఠిరుఁడు—

మ. నను సభ చూడరమ్మని మనంబునఁగుత్సితనిశ్చయంబుతో
ననుజుల చేత నేయనకయెదు నురుందగులంబుగొన్న దా
సిని దలఁపించు నాద్రుపదుసిగ్గుల చేటగు కూఁతు చేతను
న్వాను వెనుకన్మలంగి వెఱపింపను నవ్వను జేయునిచ్చలున్.

గీ. మానుషము నిల్పుకోలేనిమందునన్ను, నందఱు సుయోధనుండనునక్లై నేతి
బీరకాయను బోలినపేరుగలిగెఁ, బ్రజల చేనాతనికి ధర్మరాజటంచు.

(తలవాంచి కూర్చుండును.)

దుశ్శా—(ప్రవేశించి) ఏమీ! యన్నగారేదో నేఁడు క్రొత్తపుంతలో నడుగువెట్టినట్లుఁ గనఁబడుచున్నారు. తాను చేయించుకొనుచున్న సభానిర్మాణము నచ్చలేదేమో.

ఉ. శిల్పులఁ జూడమే యొకరుచేసినదానిని బట్టి చేయ; రే
న్వల్పమొ లోశమెంచి పనివానితనంబు గనంబడంగ నేఁ
గల్పన చేసి తెత్తు ననిగంతులువేయుదు రామయుండు నీ
యల్పులు పాటియూ వృథగనర్థ మపాత్రుల కిచ్చుకొందురే.

అంతటితోఁ దీరినదా!

గీ. సొమ్ముపోవు మదికిస్సుతరాము నచ్చదు తృప్తి కాదు తప్పులెంతురొరులు
చూచి దానిమీఁదసొగసులు దిద్దుచో, నయ్యావారు క్రోతియగుట నిజము.

(అని యట్టె యాలోచించుచుండును)

శకుని—(ప్రవేశించి దుర్యోధను నుద్దేశించి) అల్లుఁడా! ధర్మజపరిచారికానీతంబులగు ధౌతవస్త్రంబులు ధరించి నీవు ప్రాతస్సంధ్యావిధు లొనర్చుకొనుచున్నప్పుడు గదా

నేను కర్ణునియొద్దికిఁ బోయియుంటిని. భోజనము చేయకుండ నితరవస్త్రములం దాల్చుటకేమికతము ?

దుశ్శా—(తనలో) ఈతఁడు సంకల్పము చేసినాఁడు.

దుర్యో—(వినిపించుకొనకయుండును)

కర్ణుఁడు—(ప్రవేశించి శకునింజూచి) ఇదియేమి ?

శకు—(నీవడిగి తెలిసికొనుమని సంజ్ఞ చేయుచున్నాఁడు)

దుశ్శా—(తనలో) వీరిగుప్తమంత్రజపమువలన నన్నగారికావేశము కలుగవచ్చును.

కర్ణ—దుశ్శాసనా! ముందు నీవా? కర్ణుఁడాపచ్చినది ? ఈతనికిట్టిస్థితి యెట్లువచ్చినది ?

దుశ్శా—నేనేవచ్చితినిగాని కారణము నాకుఁ దెలియదు.

కర్ణ—అడిగి తెలిసికొందును. (సమీపించి) రాజా! ఇదియేమి యిట్లుంటివి.

దుర్యో—(పెడమొగముపెట్టి) నాపట్టు నేను విడువను. ఇప్పుడు బ్రహ్మతోనైనను మాటలాడను.

కర్ణ—నీవుపట్టినపట్టేది ? ఎవరిపైనీకుఁగోపము ? నేనుగర్ణుఁడను. (అనియెదుటికిఁజనును)

దుర్యో—కర్ణుఁడుచెప్పినను వినువాఁడనుగాను. నన్నుఁ బలుకరింపవలదు. (రెండవవైపునకుఁ దిరుగును)

కర్ణ—(ఎదుటికిఁజని) ఆపంతమేమో తెలియఁజెప్పరాదా. రాజా!

చ. వలతులమేని నీవెనుకవచ్చెదమింతయొ యంతయో పనిం
దలనిడి మోచికొందుము హితంబహితంబనిపల్కి వేళకుం
బలుకక నూలమూలలకుఁ బాఱెడువాఁడను నేనుగాను నా
వలెనె మెలంగు మాతులుఁడుం బ్రాతిగఁదమ్ముని నీవెఱుంగవే.

(అనిచేయిపట్టుకొనును)

దుర్యో—(విదిర్చికొని) మీరునాతోఁ జావవలదు. నావలె మీరల్పాయుష్కులుకారు.

కర్ణాదులుముగ్వురును—(గుండెలపైఁ జేయుడికొని వింతపడి యొకరినొకరు చూచుకొందురు)

కర్ణ—మేముజీవించియుండఁగా నీకాపాడుమాట యెట్లువచ్చును. అట్లుకానీయము.

దుర్యో—మీవిషయమై యట్లుగాకుండఁ జూచికొన్ననన్నుం గాపాడినట్లే.

శకు—నీవులేనినాఁడు మాకావిచారమేల. మేమును నీతోడివారమే.

కర్ణ—ఈమాటలకేమిగాని నీయభిప్రాయమేమి ?

దుర్యో—ఓయికర్ణా! ఇంతస్పష్టపలచినను దెలిసికొనలేని మీకాగోడవయేల.

కర్ణ—నీవు మరణప్రయత్నములో నున్నాఁడవని గ్రహించితిమి కాని దానికారణమర యఁ జాలకుంటిమి.

శకు—మేమొక క్రొత్తమార్గముం జెప్పవచ్చి నీయొద్దనొక క్రొత్తమార్గముం గనిపెట్టితిమి.

దుర్యో—మామా! మీక్రొత్తమార్గమిపుడు కాదు-

మ. వనిత పరాభవింపఁ బడి ప్రాణములెట్టులు నిల్పెనా సుయో
ధనుఁ డనులోకనింద చెవిఁ దాకక యుండఁగ నాత్మహత్య నేఁ
డునిసిన; దుస్ససేనునకుఁ బోడ్పడి చెప్పఁడు క్రొత్తమార్గ మా
తనికిని నన్నుపైఁ బ్రియము తద్దయుఁ గల్గిన వైరమీగుతన్.

దుశ్శా—అన్నయ్యా! నీపైఁ బ్రియమున్నవాఁడవైనచో వీరిమార్గమేల యవలంబింతును నీవొంటిగాఁ బోఁజూచుట నరయ నాపైఁ బ్రియమున్నట్లు తోఁపదు.

శకు—ఓహో! కర్ణా! వీరిద్దఱు నీడుదీఱుని బంటులు. ఒఱలుదూసినకత్తులమని పల్కుచున్నారు.

కర్ణ—రాజా! పూర్ణీభవించిన యభిమానమూర్తులగు మిమ్ముం గాంచిన వెఱపుపుట్టుచున్నది. నాపైఁ గినియవలదు-

చ. ఇది మొదలా పరాభవము లింతికతంబున రాకకున్; బలే
మొసలిటిదానిలోన నిది పోలఁగ నెన్న వవంతు తాతఁ జం
పుము నని పోయి మామలను మొత్తితి వప్పుడె చావరాదొ! పో
టుఁదనము మాన మత్తటి నెటుల్ చవె నియ్యది యంత కెక్కుడే?

దుశ్శా—(తనలో) కర్ణుఁ డన్నగారి హృదయశల్యము నూఁడ బెఱికినాఁడు.

శకు—కర్ణా! ఇందు వీరు కినియుట కెడమెక్కడ? వాస్తవమే చెప్పినాఁడవు.

దుర్యో—అంగరాజ! నీవాక్యము లనాలోచితములు.

కర్ణ—ఏకారణమున నట్లంటివి?

దుర్యో—మూల మెఱిఁగినచో నీవిట్లనవు.

కర్ణ—దేనికైనను మూలము తెలియకయే చిక్కు పడవలసి వచ్చును.

శకు—ఈముసుఁగులో గ్రుద్దులాటయేల.

దుర్యో—ఇది ప్రస్తుతాంశమునకు దూరము.

మ. నను సామాన్యపభూపరాభవనితాంతజ్వాలికామాలికా
శన సంసిద్ధ నిరర్థదేహు ననువాంఛాత్మక నిర్వాణము

త్త్వనిఁగా లోకమశేషముం దలఁచుచుం దూషించువాక్యాళిచే
తను నుద్ధారముఁ జేయఁ జూచెదరె మీదర్పోద్ధతుల్గాల్ప నే.

శకు—(జనాంతికము) దుశ్శాసనప్రసంగములోని కెట్లు దిగినాఁడో చూడుము.

కర్ణ—ప్రస్తుతాంశమునకు సమీపమైన ప్రసంగమేది?

దుర్యో—మీమాటలకుఁ జెవియీక నాప్రయత్నము నేను జేసికొనుటయే.

కర్ణ—మా యొజ్జయంతయు నరణ్యరోదనమునకు సాటియైనదా!

దుర్యో—మీది కానినాఁడు నావిచారమట్టిది కావలసివచ్చును.

శకు—నిష్ప్రయోజనప్రసంగమేమిటికి—

చ. అనవలువోలె యత్నము నిరర్థమొ నిష్ఫలమో యొనర్చుట
ల్మన కుచితంబుగాదు పరమార్థము నారసి లోఁగువాటుగాఁ
గ నెఱతనంబుఁ జూపుము ప్రకాశము చేయుము లోనివంత మా
మానముల నున్న నూతనపుమార్గము దానికిఁ దోడు చేయుమా.

దుర్యో—నేస్సు! మీమార్గము మీదియే నామార్గము నాదియే.

కర్ణ—రాజరాజ! ఎన్నటికైన మీమార్గమే మాకనుసరణీయమని నమ్ముము.

దుశ్శా—(తనలో) కర్ణా! ఎంత బేలవు! నీమార్గమే మాకుఁ బ్రాపగుచున్నది.

దుర్యో—ఏమో! నన్ను విడిచిపెట్టుము.

కర్ణ—ఏమి యట్లంటివి?

గీ. కర్ణుడంచు నొకఁడుం గలఁడనునూహనీ, లోన లేక యున్నఁ బూనుకొనుము
నీకుఁ దోఁచినట్లు నీదారి నీది నా, దారి నాది కలఁడుం దైన మనల.

(అని మోము త్రిప్పుకొనున్నాఁడు)

దుర్యో—(కర్ణునకుఁ గ్రోధము కలిగినట్లెంచి లేచి) కర్ణా! ఇంతదాఁక నేను పెట్టిపుస్తకములోఁగూడియుంటిని. అది నేటితోఁ దీరినది.

చ. ముదుసలులౌటనో యనుజపుత్రుల కగ్గగునంచునో మనం
బొదువును దుఃఖమన్న వెఱపుట్టుటనో తలిదండ్రము లడ్డువ
ల్కెదరెది చేయఁబోయిన సంకృత్రిమపౌరుషశాలివయ్యు నీ
వు పలఁచి తట్టులేల పొలివోవదు నీపయి నమ్మకంబిఁక౯.

ఎట్లును నాపంతమును విడుచువాఁడను గాను. కాని మీహృదయము వేధింపకుండ నాయభిమతముం జెప్పి మీయాలోచనలు వినియెదను. మీయనుఁగుకొన్నప్రాపులు నన్నుద్ధరింపఁజాలవు.

కర్ణ—నీవు నన్ను మునలివారితో సమము చేసితివి. మిత్రధర్మము నీకింతగాఁ దెలిసిన దా! నిజమైననన్నే హితుఁడు-

క. తలిదండ్రు లన్నఁదమ్ములుఁ, దెలియంగారాని మనుగుఁ దెలిసి సుఖంబు
ల్గలిగింపక యున్నిటికిం, దలయూచుచుఁ జూచునే మొదట చెడిపోఁడా.

ఏమన్నను నీయభిప్రాయము వినుదాఁక విడువను.

శకు—ఈతని భల్లూకపుఁబట్టు విడిపింప నెవ్వరితరము!

దుశ్శా—(మెల్లగ) దేనికైన విడుపుఁ బట్టు నుండవలదా! (కొంచెము బిగ్గరగ) అప్పఁగాదంచు వచించువారి పలుకులు, వారెవ్వరైనను విని విచారము సేయవలయును.

గీ. తనకుఁ గలపట్టు నిల్పుకోఁ, దలఁచి సఖుఁడు పలికినను పట్టుపట్టక పదటఁగలపి
మీకు నావెట్టిపుట్టెనా, మేలటన్న నొకనితో బనియేమి వేఖ్యొక్కనికిని.

దుర్యో—ఈరట్టు నాకేల? చూడుఁడు. నామాటలవలన మీయందఱికి గినుక పుట్టించి నావెంటఁ గొనిపోదును.

కర్ణ—కినుక పుట్టింపుము. కాని ప్రాణములపై నిరాశ పుట్టింపకుము.

శకు—కినుక పుట్టియో నిరాశ చేతనో వెడలఁగక్కిన బాగుగదా.

దుశ్శా—అటనుండి నటకుకొనిరమ్ము. పిమ్మట నాలోచించుకొందము.

దుర్యో—తెలిసియుఁ దెలియనివారికి బ్రహ్మదేవుఁడు చెప్పలేఁడు.

శకు—ఈమాట యందఱి యెడలను వర్తించును.

కర్ణ—(నీవద్దు పెట్టక చెప్పనిమ్మని సంజ్ఞ చేయుచున్నాఁడు.)

దుర్యో—చ. ననుఁనభ జూడ రమ్మని (అను పద్యమును జదువుచున్నాఁడు.)

కర్ణ—బాలురు, నాఁడువారును వెఱపించిన వెఱచినవాఁడు నట్టివాఁడే.

శకు—అల్లుడా పిమ్మట నెట్లు జరిగెను?

దుర్యో—గీ. మానుషము నిల్పుకోలేని మందు (అను పద్యమును జదువుచున్నాఁడు.)

శకు—ధర్మజుఁ డట్టివాఁడు కాఁడు.

దుర్యో—నేనట్టి వాఁడ ననుట సత్యమేనా?

దుశ్శా—మామా! నడుమ వ్యాఖ్యానము వలదు. తుదముట్ట వినుము.

దుర్యో—పిమ్మట జపములని తపములని యిష్టులని మంత్రములని రహస్యములని రాజనీతులని నన్ను దనవలలోఁ బడవైచుకొని యీనడుమ గమ్మము కదులనీయక నేఁడని తేపని యాపినాఁడు.

కర్ణ—ఇందనకార్యమేమి? అన్నదమ్ముల పరస్పర క్షేమానుబంధము లట్టివే.

దుర్యో—ఓయీ! కఱవునఁ బడినట్లు నాతో మీరును గుడిచి కూర్చుండి యింకను దె
లిసికొనిసిగ్గుపడరేమి!

శకు—తన నల్వురు తమ్ములవలెనే మనల నల్వురం జూచినాఁడు. తప్పేమి?

దుర్యో—బాగుగాఁ జెప్పితివి. తనతమ్ము లూరలేనపుడు మనకుఁ దిండిపెట్టి దగ్గఱదీసి
నాఁడని దీనియర్థము.

కర్ణ—(ఆలోచించుచుఁ దనలో) తప్పు లెన్నదలంచువారికి నిలిచినఁ దప్పుపలికినఁ ద
ప్పుగా నగపడును.

దుర్యో—(కోపముతో) మీ పౌరుషము లెక్కడకుఁ బోయినవి? కత్తి యొఱ
దూయరేమి!

శకు—అంతయు వినకయే! అట్లయిన నీవలె మేమును నిష్ఫలప్రారంభుల మగుదుము.

కర్ణ—(ఊరకుండుమని శకునికి సంజ్ఞఁజేయుచున్నాఁడు)

దుర్యో—ఆధర్మరాజు చర్యలు వినుండు. బోధయని గాథయని నన్ను బంధించి పడ
వైచి నాతోడి వేసములైన మిమ్ము నోరుఁ గట్టి తాపసవేషధారి యగు కలహదేవత
నారదుని మాటలను బట్టి దేవుఁడని చుట్టమని పిలువంబడు కృత్రిమదైవమగు కృష్ణుని
దురాలోచనలోఁ బడి తమ్ములను జాఁటుచాఁటున దేశములవెంటఁ బంపి ధనము గ
డించి యీనడుమఁ జేసినఁ యాతని రాజసూయయాగమును మీరు కన్నారు గదా!

(కర్ణుఁడు మొదలగు మువ్వురును దెల్లపోయి యొకరినొకరు కనుగొందురు)

దుర్యో—ఇపుడు మీనవనాడులుడిగినవిగద, నాకంటె ముందు మీప్రాణములూడిపో
వు నింకొక్కమాట చెప్పెదను. నామనస్సులో నెల్లపుడును "పాండవులకును మన
కు నెప్పుడైన యుద్ధము రాకమానదు. అందు—

గీ. పాండవులతోడ నెపుడు కృష్ణుండుదిరుగు, శత్రువాతని కాజరాసంధుఁడగుట
నతఁడు నాపక్షమునఁబిల్వంవంతివచ్చి, యుద్ధమునఁ గృష్ణపార్థులంనుక్కడంచు."

అని లెస్సగా నమ్మియుండ మాయచేసి యాదవదుష్టుఁడు వానిం జంపించినాఁడు.

(కర్ణాదులు దిక్కులుచూతురు)

దుర్యో—ఇంకనువినుండు.

కర్ణ—ఇందాఁడుదానిచేఁ గలిగిన పరాభవమును నీవు ప్రాణములు విడువఁబోవుటకుఁ
గలకారణము నెక్కడనున్నది?

దుర్యో—వెఱ్ఱివాఁడ! భోజనము చేయకముందె వస్త్రపరివర్తనమునకుఁ గారణమేమని
మాను మొదటనే యడిగినాఁడు.

శకు—అగును. దానికిగతం బేమి?

దుర్యో—పయిగొడవ మీకు బెదరుపుట్టించుచున్నది. కావున వేఱొకప్రసంగములోని కి దిగెదను. పాండవులను గృష్ణుని నారదునిఁ బల దన్నినవాఁడు మయుఁడని గుర్తెఱుఁగుదు.

గీ. ఖాండవం బేర్చినప్పటిఁ గనలు లోనఁ, బెట్టుకొని యింద్రుఁడే పార్థుఁ బిలువుమర్త్యుఁ
బంపెనో తానుగా మాయఁ బన్నికొనియొ, తెచ్చెనో దీని సభయఁ దెలియకుండ.

ఇట్టిసభలో నెన్నిమాయలున్నవో మనకుఁ దెలియదుగాని నేనిప్రొద్దు—

గీ. నీలమణికుట్టిమంబులఁ నీటిపట్టు, గాఁగ భావించి పైకెగఁ గట్టిబట్ట
నడిచితిని; నీటిపట్టులఁ నడుమనైతి, జానుదఘ్నజలంబులఁ జారెఁ గాలు.

కర్ణ—వేఱొండు వస్త్రముం ధరించుటకుఁ గారణము తెలిసినది. ఆఁడువారి వెఱపింపు లెక్కడ?

దుర్యో—గీ. నీలములచేత నొకచోటఁ నీటిచేత, నొక్కచోటను మోసము నొందినట్టి
నన్నుఁ గని నవ్వె ద్రోవది నకులుఁ డాది, నవ్వఁ జొచ్చిరి యదినాకఁ నానగాదె.

శకు—ఇపుడు దీనికై నీవు చేయఁబోవు ప్రతీకారము ప్రాణత్యాగమా?

కర్ణ—మొదట నట్లు తొందరపడి తలంచెను.

దుర్యో—తొందరపడ నేలేదు. వస్త్ర మెగఁగట్టుకొని నడచినప్పుడు నవ్విన ద్రౌపది వస్త్రము విప్పి పరాభవింపఁ దలఁచియు నాతలిదండ్రులు నీవంటిధర్మదేవతలు క్షమిన్పలగుదురని యెవ్వరికి నిబ్బందిలేని యీమార్గ మాలోచించుకొంటిని.

కర్ణ—ఇదియా యెవ్వరికి నిబ్బందిలేనిది?

శకు—కర్ణా! మనము దృష్టాంతులము. నిష్కారణము మృతినొందియుండును.

కర్ణ—అనాలోచితులగతి యట్టిదేయగును.

దుర్యో—నాయాలోచనముం జెప్పితిని. ఇఁక మీక్రొత్తమార్గ మేది?

కర్ణ—మేము త్రొక్కినమార్గము క్రొత్తది కానే కాదు. నీవెంట నుంటువారమని మొదటనే చెప్పియుంటిమి.

శకు—నీకిష్టము లేనిదగుటచే గమనింపలేదు గాని యీనమునునే గదా యుధిష్ఠిరుఁడు "సహ సావిదధీతనక్రియా" మని చెప్పినాఁడు.

దుర్యో—కర్ణా! ఏదీ మీ విమృశ్యకారిత్వముం గనఁబఱచి తొందరపడకుండ నాలోచించినమార్గము?

దుశ్శా—(తనలో) ఏనెఱుఁగనిది యిది! కర్ణుఁడు లేనిదే మనకుఁ దోఁచదు.

కర్ణ— శకునియొద్ద మూఁడు పాచిక లున్నవి. ధర్మజునకు జూదమాడుట మిగుల ప్రియము.

దుశ్శా—(తనలో) ఇఁక జూద మొక్కటి తక్కువవచ్చెనా.

శకు—(ఏమేమో చెప్పబోవును.)

దుర్యో—రాధేయ! నాకందుఁ బరిచయము లేదుగదా!

కర్ణ—నాకుమాత్రమున్నదా! శకునిమామ ప్రవీణుఁడు.

శకు—నేనైనను బైనుండి మీచేత నే యాడించి గెల్పించెదను.

కర్ణ—సాగుటకు యుధిష్ఠిరునిం బురిగొల్పుటలో నున్నది గాని గెల్పించుటలో నేమియు సందేహము లేదు.

దుర్యో—పందె మేమి నిర్ణయింతము.

శకు—వెనుకటి పన్నియు వలదు. ఆలోచించి చెప్పుము.

కర్ణ—ఎన్నియైన ననుకొంటిమి. వానితో నేమి., యిది వినుండు.

దుశ్శా—(తనలో) అన్నగారి ప్రాణమిత్రు డిపుడేదియో విశేషవిషయము నే తలఁపెట్టియుండును.

శకు—(లేచియేమో చెప్పఁబోవును)

కర్ణ—చ. తలఁచితి నెన్నియేనియు విధంబులు వాని ప్రసక్తి యేల నీ
కు లలన నొంచు పంకము విడుచితి మేని బణంబురీతిగా
గెలిచినవారిముందటను గెల్వనివారి సతి ప్రయాంబున
న్నిలుపఁగఁ జేయుటే యని వినిశ్చయ మొప్పఁగ నాడఁజాలుదే.

దుశ్శా—(తనలో) ఈతఁడు కానీనుఁడైనందులకు ఫలముగా నాఁడువారి నంగడిఁ బెట్టుచున్నాఁడు.

దుర్యో—యుధిష్ఠిరునితో నీపందెము వేసి నేను జూదమాడవలయునా! మీరిది చక్కఁగఁ దొందరపడకుండ నాలోచించినదేగద.

శకు—భానుమతి నలువురిలోనికి రావలసివచ్చునేమో యను భయమువలదు.

దుశ్శా—మామా! ఇదియేనా క్రొత్తమార్గము.

దుర్యో—ఎదుటికి ద్రౌపదివచ్చినంతనే మన పరాభవానలము చల్లాఱునా!

దుశ్శా—(తనలో) అప్పుడె ద్రౌపది వచ్చినట్లే యన్నగారు పొంగుచున్నారు.

కర్ణ—ఎదుటికి వచ్చినట్లు చేసికొందుమేని పిమ్మటఁ గర్తవ్యమెట్లో నెఱవేర్పవచ్చును.

దుర్యో—పాండవుల యెదుట మనమామె నేమి చేయఁగలము.

కర్ణ—(ఆలోచించి) ఉండుముండుము! ధర్మరాజు ప్రాతస్సవనము ముగింపకమున్నె నిన్నుఁ బాంచాలి నీలమణికుట్టిమంబుకడఁ జూచినట్లు పలికితివే! ఆమె రజస్వలయైనదా?

శకు—(ఏమో చెప్పవలెనని లేవఁబోవును)

కర్ణ—(వారించి) తాళుము. నామాటకుఁ దగినసమాధానము దుర్యోధనునిచే విననిమ్ము.

దుర్యో—అట్లేతలంచుచున్నవాఁడను.

శకు—అట్లయిన ధర్మరాజు నోడఁబఱచుట జూదమాడుట యొక్కటే లేకుండ—

గీ. ఎవరియింటను వారుందు రిపుడు పార్థు, లెక్కడో మూలమూలలఁ గృష్ణుఁ డుండు
నచ్చటికిఁ జని నిన్నోడెద రనుచుఁ జెప్పి, పరిభవం బొనరించిన బాధయేమి?

దుశ్శా—ఆహా! మామగారి యూహాలు కన్నులుమూసికొన్న పిల్లియూహాలువంటివి!

దుర్యో—మనమందఱ మక్కడికిఁ జనిన నల్లరియగును.

కర్ణ—పోనిండు, ద్వారకనుండి కృష్ణుఁడువచ్చెనని చెప్పి పిలిచికొనివత్తమా!

దుర్యో—ఎవరుపోయి పిలిచిన నమ్మివచ్చును?

శకు—(దుశ్శాసనువంక దిరిగి) చిన్నవాఁడును మంచియు నని దుశ్శాసనుని పల్కులు నిజవచ్చును.

దుశ్శా—తుదకు నేనా మీకగపడితిని!

గీ. దున్నయును దున్నయును బోరి దూడకాలు, విఱుగఁ ద్రొక్కినరీతిఁ గావించినారు
మీరుమీరును నూహించి మిక్కుటంపుఁ, గార్యమునఁ బెట్టి నన్ను నిష్కారణముగ.

కర్ణ—ఏమీ! మీయన్న చెప్పినపని నీకు సమ్మతముకాదా!

దుశ్శా—మాయన్న చెప్పినదా, మామ చెప్పినదా?

దుర్యో—తమ్ముఁడ! ఒక్కవిషయమైయాలోచించువారెవ్వరేది చెప్పిన నదిసంఘవాక్యముగా భావింపవలయు.

దుశ్శా—అన్నా! అనర్థకారి యగు నీపనిలోమాత్రము దీర్ఘాలోచన మక్కరలేదా!

కర్ణ—ఓయి! ఇది ధర్మరాజు ప్రాతరగ్నికార్యములు ముగియకుండ నెఱవేఱవలసియున్నది.

దుర్యో—చేసినపిమ్మటఁగదా ఫలాఫలములం గూర్చినవిచారము. జరగినదేయేల యింతవఱ

దుశ్శా—అయ్యో! ఈసంకల్పసిద్ధులు తలఁచినది నిష్ఫల మెన్నఁడును గాదు.

శకు—విచారముతోఁ బనికాదు. వేగిరింపవలయును.

దుర్యో—తమ్ముఁడా! నీవింక భిన్నాభిప్రాయుఁడవేని నాయత్నము సాగదు.

దుశ్శా—మీయందఱిలో నేనొక్కఁడను బ్రతిచెప్పిన సాగునా! ఏమి జరగునో చేసి
యే చూచెదను. (అని నడచుచు) ఆమెయా మహాపతివ్రత! వీరా మహామూర్ఖులు;
పాండవులా దైవవరజనితులు. చేయుకార్యమా తలంపరానిది. శివశివ!

గీ. నాకు దుశ్శకునంబు లనేకములు క, రీరమున మార్గమునఁ దోఁచి కీరుసేయు
చున్న వుల్లంబు వృథకాదు చిన్నవోదు, రిందఱును నోరుదెఱచి యీకృత్యమునను

అంతవఱకేల ఆమె యిక్కడకువచ్చునా! ఏమో- కృష్ణాగమనము చెప్పినరానేవచ్చు
ను. అక్కటా! పాండవులలో భీము డధికబలుఁడని బలసత్వసంపన్నులగు తండ్రి
గారె చెప్పుచుందురు. అట్టివాఁడు నాస్వభావ మెఱిఁగియున్నను నేనొనర్చినకృ
త్యము పరప్రేరితమైనను గినియక తునియలుసేయక యూరకుండునా! ఓమహాదేవ!

గీ. పరులప్రేరేపణనొ స్వకల్పననొ యిట్టి, దుష్టకార్యంబునకు నేనుఁ దొడఁబడితిఁ
బలుకులేటికి నీసహవాసదోష, మేమిసేయఁగ నున్నదో యేమిగతియొ!

ఈనాయవస్థ పెద్దవారిమాట జవదాఁటుటకుఁ జాలదు. కాఁబట్టి చేయుపనిలో నొడ
లు దాఁచుకొనరాదు. ఓయుమారమణ నీవేకలవు.

(అనిపరిక్రమించి దూరముగానడచివచ్చు ద్రౌపదితోఁ బ్రవేశించుచున్నాఁడు.)

ద్రౌప—మఱంది, శ్రీకృష్ణభగవానులెక్కడ? నీవుదర్శించినావా?

దుశ్శా—నేనుదర్శింపలేదు. అన్నగారు నినుబిల్చుటకై పంపిన వచ్చితిని.

ద్రౌప—(తనలో) ఏయన్నగారు! నాకుఁ గృష్ణదర్శనమన్న నెన్నఁడులేని జంకపొడ
ముచున్నది! (ప్రకాశము) కృష్ణుఁడేమికారణమున నింతలోనె వచ్చెనో! వారంద
ఱు నెచ్చట నున్నారు? కానిమ్ము, అతని నెన్నిసారులు చూచినఁగ అవుదీఱదు. (అ
ని నడచుచు దుర్యోధనాదులున్నచోటికివచ్చును.

దుశ్శా—(దుర్యోధనాదులయొద్దకువచ్చినిల్చును.)

ద్రౌప—దుశ్శాసన! మీయన్నగారెక్కడ?

కర్ణ—ఏమీ! మదాంధత! ఎదుటివానిం గానకుంటివి!

దుశ్శా—(తలవాంచియుండును.)

ద్రౌప—ఏఁడీ! శ్రీకృష్ణుఁ డెక్కడ?

దుర్యో—ఓసిగ్గిఁడి?

క. మను నూర్వర నూఱవతా, రము లని దశరూపధరుఁడు ప్రాకృతగతి బీ
రము దొలఁగి దాఁగియుండుఁ, ధను నెఱుఁగవె యింక నతని దాఁచెమిటికిన్.

ద్రౌప—(తనలో) కటకటా! ఇది చూడ మోసమువలె నున్నయది. పతులేవురుఁ గ్ర
తరగ్నికార్యములలో నున్నారు. వారిని బిలిచిన ప్రతిభంగము. మఱియు నా
పవిత్రధ్వని వారిచెవిం బడదు. ఏమి చేయుదును. (ప్రకాశముగ) దుశ్శాస
శ్రీకృష్ణుఁ డెక్కడ?

కర్ణ—ద్వారకలో నామూలసౌధములో నున్నాఁడు.

దుర్యో—(పరిహాసపూర్వకముగ) కర్ణా! ఆఁడువారితో నసత్యము లాడఁదగదు.

ద్రౌప—ఇదియేమి మీవాక్యములు వింతగా నున్నవి.

దుర్యో—వింతయేలేదు, నిశ్చయమైనమాటయే చెప్పెదను.

సీ. ధార్తరాష్ట్రుల దర్పంబుఁ నలఁచి యింకఁ, దనదుగంతులు సాగవన్నకనముతోడ
జౌబనమువోయి కృష్ణరూపంబు విడిచి, యడఁగెఁ గృష్ణాకృతిగొని నీయందతండ

ద్రౌప—(నిరాకరణముగ) ఇంక నేమి, స్త్రీపుంసవివక్షతలేనట్టియు సర్వాంతర్యామియ
నగు నప్పరమాత్మ నాయందున్నట్లు మీరు తెలిసికొన్నారు. దైవమున్నచో నెట్టి
గియు నేల యీవెఱ్ఱిపనిఁ జేయఁదొడఁగిరి.

దుర్యో—నన్నవమానించిన నీకు బుద్ధిచెప్పుటకు.

ద్రౌప—(నిర్లక్ష్యముగ) అన్నియు దైవము చేయవలయును. నరులేమి చేయఁగలరు.

కర్ణ—ఓసీ! నీవానమ్మకము మీఁద నేయుండుము. నరులు చేయునదియుఁ బరులు చేయ
నదియుఁ దెలిపెదము.

ద్రౌప—నన్ను మీరేమి చేయఁగలరు.

దుర్యో—తమ్ముఁడా! దీనికొంగూడిసిపట్టుము.

ద్రౌప—ఆతఁడేమిటికి? చిన్నవాఁడు. బలదర్పితుఁడవగు నీవేల రావు?

కర్ణ—మేమిందఱుండ నాతఁడేల రావలయును.

దుర్యో—మామా చూచెదవేమి?

ద్రౌప—చూడక చేయుదేమి?

దుర్యో—ఈయల్లురాలి ప్రతాపమేమో చూతము. కర్ణా! మామా! ఊరక
దురేమి?

(అందఱు నొక్కసారి పైఁబడుదురు.)

ద్రౌప—హా సర్వాంతర్యామి! కృష్ణా! కృష్ణా! ద్వారకావాస!

(అని యుంతర్ధానము నొందును)

దుశ్శా—(చేయిమీఁదికిఁబట్టి) అన్నా! కొప్పుపట్టుకొనఁబోయిన నాచేయి క్రిందికివాలదు. కాలుకదలదు!

దుర్యో—(వంగి) తమ్ముఁడా! వస్త్రము విప్పవలయునని కటివలువకు వంగిన నాస్థితియునట్లే యున్నది.

శకు—(నిలువుగనిలిచి) కర్ణా! ఇదియేమి, మనయాలోచనమునకు భంగము వచ్చినదే! మఱియు నాయొడలు నాకు స్వాధీనములేదు.

కర్ణ—మీవలె నేనును గదలలేను సరిగదా పైఁగా దేహమంతయు మంటలు పుట్టుచున్నవి.

దుశ్శా—అన్నయ్యా! నాశరీరము కదలదేమి.

దుర్యో—నేనెవ్వరితో జెప్పుకొందును. కర్ణా! మమ్మేదో క్రొత్తమార్గమాలోచించి యుద్ధరింపవేమి? మామా మిన్నక చూచుచుండుట తగునా! నన్నుఁ జావనీయక చేసిన యుపకారమా యిది!

నారదుఁడు—

చ. తెలిసెనె యాఁదుకృష్ణుని యుదీర్ణపుఁబౌరుష ముక్లిపౌరుషం
బులు గలమీఁదు స్త్రీత్వమును బోలదుచాలును జాలులెండు మీ
తలఁపులు నెగ్గనేని నిఁక దైవముతోఁ బనియేమి స్త్రీలమా
ర్గులవలె నిట్లు చేయుదురొకో మిముఁబోటులు వేగిరించుచున్.

(అనుచు ప్రవేశించి) దుర్యోధన!

క. ఎవ్వరుఁ జూచుట లేదని, యెవ్వనిపనిఁ జేయఁజూతురో మీ రిపిరో
నవ్వదెలోకము దైవం, బెవ్విధమునఁ జూడకుండు నీకృత్యంబుల్.

విద్యావిహీనులా కారు, అజ్ఞానులా కారు, ఏటికీయనాలోచిత కార్యము జేయఁ బోయిరి!

దుర్యో—స్వామి! నారదమునీంద్ర! కోటితో మీకు నమస్కారముఁ గావించుచున్నాఁడను. మామయుఁ గర్ణుఁడును జక్కఁగ నాలోచించియే చెప్పినారు.

నార—ఆత్మబుద్ధిసుఖము, పరబుద్ధివినాశకారియని యెఱుఁగవా!

దుర్యో—నేనెఱిఁగియే నాకుఁదోచినట్లు చావఁబోయిన పేరు మానిపించిరి.

నార—దానికేమిగాని—

ఉ. ఇది శ్రీకృష్ణకృతంబు దీనిఁగడవం న్నీలోకమందెవ్వఁడున్
వెపఁ న్నేఁ డదియుండనింక ; విని యీవృత్తాంతముం బాండవు
ల్పదిలు ల్వచ్చుచునుండి రిట్టిమిముఁ ద్రుంపంపవ్వారి కేపాటి నా
మది శ్రీకృష్ణుఁ దలంచితిం జనుఁడు క్షేమంబౌత మీకింతటన్.

గీ. వారితో మీరుపోరంగఁ వలఁతురయ్య, వచ్చుచున్నారు సృక్కుస్సంపమ్ముఁ గొనుచు
నవియె మీపాలిటికిని వజ్రాయుధమ్ము, లిట్టిమిముఁ జంపఁ బాణాదులేటికయ్య.

ఆవాసుదేవపరమాత్మకు నాయందలి కారుణ్యంబున మీకు బంధమోక్షంబుగలుగుఁగాత!
మెలఁకువగలిగి చరింపుఁడు. నేను పాండవులకో పోపశమనముం గావింపఁబోయెదను.

(అని నిష్క్రమించును)

(అందఱును నిష్క్రమింతురు)

ఇదిపంచమాంకము.

శ్రీమదుమారమణాయనమః.

దుర్యోధనాభిమానము.

షష్ఠాంకము.

(ధృతరాష్ట్రుఁడును దుర్యోధనుఁడును ప్రవేశింతురు)

ధృత—పుత్రా! నీవింతవెంగలివేమి! నీబలమును నాయధికారము నేమిపనికివచ్చుచున్నవి. కాలబలమని గ్రహించి యూరకుండవేమి. పరిభవింపఁబడినకొలఁదిఁ జలమెక్కుడగుట సహజమేకదా!

దుర్యో—తండ్రీ! నీకు నేను బుత్త్రుఁడనా శత్రుఁడనా?

మ. జననంబప్పుడె వీని వీడు మనుమన్ జ్యోతిష్కులాడన్ ద్యజిం
పనిదే హేతువు నన్నుఁ; నాయెడలఁ బ్రేమంబున్నచో సౌఖ్యము
ల్గన నీవేటికి రాజపుత్రుఁడయి భిక్షంబెత్తఁబో సిగ్గు వా
రనిదుఃఖంబిది యింకనాకు నుభయభ్రష్టత్వమే దిక్కగున్.

ధృత—బిడ్డా! (దిక్కులకుఁ దలద్రిప్పి) నీవుగాక యిక్కడఁ బరులెవ్వరును లేరుగదా!

దుర్యో—లేరు, నేనొక్కఁడ నేయున్నాఁడను

ధృత—మ. వరసంజాతుఁడ వంచు నేనెఱుఁగుదున్ బౌరవ్యవంశంబు నీ
తరమం దెంతయు వర్ధనంబు గనునన్ ధైర్యంబు నాకుండె ని
ర్భరశోకంబున ముద్దుముచ్చటలు తీర్పన్లేక నేఁ బ్రుంగితిన్
బరనిందల్పడలేను గొంతయిటు సైఁపన్వోలు నీ కాత్మజా!

దుర్యో—రాజద్రోహకులకు శిక్షాస్మృతి దండమును విధించుచున్నదిగదా!

ధృత—పరులనఁగా దండార్హులయినవారుకారు.

గీ విదురుఁడొప్పుకొనఁడుభీష్ముఁడు నతనికి, ముందెసమ్మతింపఁడెందరైన
మంచివందురనుచుఁ మక్కువపడియున్న, ప్రజలఁద్రిప్పలేను వ్యత్యయముగ.

దుర్యో—మనకీద్వీపాంతరాచారము లెప్పుడువచ్చినవి. సగుణుండు నిర్గుణుండై పూజింపఁబడు నీశ్వరునట్లు సర్వాధికారమును నీయందుఁబెట్టుకొని యశక్తునివలె నీవారు లాడించిన ట్లాడుమంటివా!

గీ. పరులఁ గాంచి నీవు • భయపడియెదవేని, బరులఁ గాంచి దుఃఖి • పడుచునంటివి
మనశ్శక్తి లేదు • మనలోనె మనమిట్లు, క్రుళ్ళి చావవలసె • నగత్యముగ.

మొదటినుండియు మనలోపమె యెక్కుడుగానున్నది.

ధృత—అదియెట్లు పుత్రా!

దుర్యో—నీవే యంటివిగదా! యెండలోఁ గప్పుకొనినను ప్రజలను ద్రిప్పలేనని.

ధృత—అగును ధర్మజు యౌవరాజ్యమునుండి మరల్ప నిపుడు నాతరమా!

దుర్యో—తండ్రీ నేను మరలించెదను నీవూరకుండువా? వేఱుపాటిన పిదప నూడఁ బె ఱుకుట కష్టముగాని నాటుకొనుచున్నపు డది సులభమే.

ధృత—మరల విషభోజనము పెట్టుదువా!

దుర్యో—రాఁబోవు గంగాపుష్కరమున కని నీవు వారణావతమునఁ గట్టనాజ్ఞయిచ్చిన భవనమునందే నేను నీకుఁ దెలియకుండ లక్కగోడలు నాజ్యకల్పితచారువులుగా నొన ర్పించి యున్నాఁడను.

ధృత—వారి నేయుపాయముచేతనో యక్కడకుఁ బంపఁగలను. కాని నిన్నుఁ గన్న గప్పి విదురాదు లాకీలెఱింగియు నెఱుఁగనివారివలె నటింపవచ్చును.

దుర్యో—కృతకృత్యుఁడనైతి నేని యిపుడు పాండవులున్న యైదుచోట్లు మీకిచ్చెదన ని యాసపెట్టియున్నాఁడను. శిల్పులున్న మోసము చేయుదురా?

ధృత—ఇందునందేహమే తోఁచుచున్నది. అనపాయ మగు నుపాయ మొక్కటి వెదకఁగలవేని బాగు.

దుర్యో—తండ్రీ నాకొక్కటి తోఁచుచున్నది.

ఉ. ఏమిషపెట్టియైనను బం•దీకృతులు వారిని దూరమంపిన
న్భూమియు నీతవాతములు•బొంపడ కీర్తి నశిల్లవచ్చు తో
దా మఱితోడి తెత్తుమను•మప్పటి కీ ప్రజ యెల్ల నాపయిం
బ్రేముడి గల్గు వారినిగఁ•ద్రిప్పుకొనంగల నేఁ బ్రవర్తనన్.

(అంతట శకుని ప్రవేశించుచున్నాఁడు)

శకు—(తనలో) మనస్థిమితము లేక పిచ్చిపట్టినట్లు తిరుగుచున్న సుయోధనునకుఁ దండ్రి మాటలు రుచించునా! ఒకప్పుడు తేలిపోయినను మాయోపాయములే, కించిత్సహాయమైనను గావింపవలయును. ఇపుడు నాకొక క్రొత్తయోపాయము పొడకట్టుచున్నది. దీనిని నష్టునకుఁ గూడఁ జెప్పకుండ నేను సుయోధనునకు బోధింపవలయును.

గీ. ఒక్క కార్యమునకు వచ్చి యొక్క కార్య, మాచరించుచునుంటి ననర్థమగను
జానమాడించి యెట్లొ దుర్యోధనాఖ్యు, లనగెడపఁ జేయుకొ ల్లనఁగొనటమేలు.
ఇపుడు పెద్దరాజువద్దనునకై చనియెదను (సమీపించి) రాజేంద్ర! సౌబలుఁడు నమ
స్కరించుచున్నాఁడు.
ధృత — బావ! నీవుఁగూడ నల్లుని మనస్సు త్రిప్పలేకపోయితివా!
ఉ. నామది నెట్లు గాఁదలఁచి వాఁడనొ మీరరణంగఁ జాలరే
మే మిఁక యనర్థముల్ వలిపి యెల్లరిలో నగుఁబాట్లు; వారితో
సామము మానియుండుట విచారమునంబడి కుందుచుంట మీ
కేమిటి కేమి యుబ్బ గ్రహింపఁగలే రిసుమంతయేనియున్.
దుర్యో — తండ్రీ! గాఢానురాగులగు ప్రజలనెట్లు మరలింతురా యని బెదరువాఁడ వే
మి చేయఁగలవు?
ధృత — ఇపుడు బెదరుటకుఁ గారణమున్నదిలే
మ. ఒక ధైర్యమ్ము నున్నవాఁడనిఁక వాయుర్వీనివాసం బొకిం
చుకయే యున్నది; యప్డురాఁబఁచి మెచ్చల్పాపియౌ పుత్ర నా
దుశమారుల్ పసివారు రాజ్యమెటు తాల్తు రీక్షఁద నీవుండి చూ
డక యున్నంగొఱగా దఁటన్న విని యాడంజాలఁ జేమాటయున్.
నా కాయుధిష్ఠిరునిపై నట్టివిశ్వాసమున్నది. ఇమ్మట నూరకుండక మిగుల మెచ్చినవాని
వలె — కొన్నఁటిని జేరుగుచ్చి —
ఉ. ఇది నాబిడ్డలకిచ్చి; నీవు గయికొమ్మీభాగమం చేదయో
వదరంబోయి తటాల్నవా కుడిగి చెప్పన్లేని యట్లూరకుం
డుదు నాపై మతి లోకులెల్లరును నన్నుంగూర్చియే దేశమో
నవయుండై యొసఁగందలంచెన యదృష్టంబేది యువ్వారికిన్.
అని యుగ్గడింపఁజొచ్చెదరు. ఇమ్మట మీరెల్ల ధరాభారమును వహింతురని యున్నది.
దుర్యో — ఏమో తనువుల శాశ్వతములు. ఎవ్వరుముందో!
శకు — పాపము శాంతము! పాపము శాంతము!
దుర్యో — తండ్రీ.
గీ. ధర్మజుఁడు నీదుమాటను దాఁటఁడనుము, వానికీలోపునని చేసినాయు గిటయొ
పట్టినేమియు భీమునిఁ బట్టువిప్ప, నీవు గామిందా బ్రహ్మ చేపుకొనమె!

ధృత—(భీఘుండవలం ముకొని కొంతసేపూరకుండి) పుత్రులార! చక్కఁగా జ్ఞప్తికిఁదెచ్చినారు. అపుడట్టి యవస్థయేపట్టును. (ఆలోచించి) ఇంతకంటె మంచియుపాయమేది?

శకు—(తనలో) నాపాచికలసంగతి జ్ఞాపకము చేయుటకు సమయమే దొరకలేదు.

దుర్యో—(ఆలోచించి) పాండవాగ్రజునకు జూదమన్నఁ బ్రియము; నాకు బరిచయము లేదు. వెనుక మామ చెప్పినరీతిని ధైర్యమూని మాయిరువురకు నొకయాట కల్పించెదను.

శకు—(తనలో) బలే మంచిజాలులోనికి వచ్చినాఁడు.

ధృత—తనయా! యుధిష్ఠిరుఁడంతయవివేకి కాఁడు. చేతఁగాని నీతో వాఁడెట్లును దీనికి సమ్మతింపఁడు.

శకు—అతఁడెంతనిపుణుఁడైనను నే నల్లుని గెలిపించెదను. మాయింట ననుశ్రుతముగ వచ్చుచున్నవి; ఎన్నఁడును బరాజయ మెఱుంగని యడ్డసాళ్ళు. (అని రొంటినుండి తీసి యెదుటఁ బెట్టును.

ధృత—నిన్ననే కదా వారిని నీపైఁగలకోపముడిపినది. మరల నేఁడే వన్నఁగడ చేసిన లోకులు నిందింపరా!

దుర్యో—మనకెప్పుడును లోకుల భయమే పట్టుకొన్నది.

ధృత—తనసొమ్ము తాను దినుచున్నను లోకులకు భయపడుమని లోకోక్తి కలదు గదా! కానిమ్ము చెప్పుము.

దుర్యో—ఎవ్వరోడిన, వారు తన తమ్ములతో భార్యలతో నితర రాజ్యములు వనములుం గ్రుమ్మరి రావలయు నని నిశ్చయింపవలయును.

శకు—ఇది లెస్సగా నున్నది. ఓడినవా రెవ్వరైన బందెము సమానముగా నేయున్నది.

ధృత—మనకే గెల్పువచ్చునని యెట్లు చెప్పవచ్చును.

శకు—రాజేంద్ర! ఇన్ని దినము లైనది.

గీ. సారె ముట్టించె నాకుఁ బంచాంగశుద్ధి, గల్గు దినమునఁ జచ్చి స్వర్గంబునందుఁ
గలఁడు నాతండ్రి యాతనిఁ దలఁపువేళ, కావుట యెఱుంగ నోడుటఁ గలనెఱుంగ.

ధృత—అట్లయిన నిది యెన్నఁడు జరగవలయును.

శకు—ధర్మజుం డొంటిమై రాజకార్యనివేదనకై నీసన్నిధికి వచ్చినపుడు మంచి సమయము.

ధృత—అతనితో నే నేమని యుగ్గడింపవలయును?

దుర్యో—(తనలో) ఇపుడె నీవు యౌవరాజ్యభారమును మాదుర్యోధనుని పైఁ బెట్టుమని. (ప్రకాశముగ) నీవు చెప్పినట్లు ననునని ధైర్యమున్న పురుషుఁ డెవఁడును గనవచ్చును.
ధృత— నేనిది పాండుపక్షము లోపల మీరేమియు వారితో వైరము తలపెట్టఁ దగదు. సంధ్యాసమయము కావచ్చినది. మీరు పొండు.

దుర్యో } శకుని } నిష్క్రమించుచున్నారు.

ధృత—చూచి చూచి వీనిపైఁగల ప్రేమను మానఁజాలను. చెప్పినమాట వినఁడు. ఒరులఁ గాంచి యోర్వఁడు. పాండవు లతిబలాఢ్యులు, ఆలోచనాపరులు. నాయుపేక్ష యొకటి కాలానుగుణముగా జరపుచున్నది. ఏమిచేయుదును! ధర్మోజయతి! ఎవ్వఁడురా! నన్ను లోనికిఁ దీసికొనిపొమ్ము.
సేవకుఁడు—(వచ్చి తీసికొనిపోవును)
(పిదప వనవాసవేషములతోఁ బాండవులు ద్రౌపదీసహితులై ప్రవేశము.)
ధర్మ—తమ్ముఁడా! నీవు శాంతించి యుండవలయును. (అని భీముని చేయిపట్టుకొనుచున్నాఁడు)
భీమ—మేము శాంతించియుండవలయును. మీరొరులు చెప్పినదానినెల్ల త్వరపడిచేయవలయును.
ద్రౌప—మీయన్నగారు జూదమన్నఁ జెవికోసికొందురనునది మనకేమి క్రొత్త!
ధర్మ—మీరంతా చెప్పుడు ఎన్నఁడైన నోడితినా!
అర్జు—అన్నయ్యా! ఎల్లప్పుడు మనలను జెఱుపనే చూచువారేమి పన్నఁజాలరు. అట్టి వారితో కలనైన నాడవచ్చునా!

క. చలముననో బలముననో, యిలువెడలం గొట్టి నెత్తుటెప్పుడుఁ దలఁచుం
దులువల సహవాసంబును, దలఁప న్నేరయితి కిట్టితరుణమునందున్.

ద్రౌప—లోకము గొడ్డువోయినదా! మనమేవిధముననో విడిచిపోయినంతనె రాజ్యమంతయు దక్కునని సంతసింపవచ్చునా!
నకు—అట్టియభిప్రాయము వారికున్నట్లు మన మెఱిఁగియుంటిమిగదా! ధృతరాష్ట్రుఁడే యొద్దనుండి దానికిఁ బణంబిది యని చెప్పినప్పుడు మీరు—

గీ. ఈవుకొడుకులపైఁ బ్రేమ నిట్లు చేయుచుంటివేని భయంబేల యొసఁగు మెల్ల
యౌవరాజ్యంబు ; వినుము మా కవల కెక్క, లున్నవని చెప్పివచ్చినవాఁడు గాఁడె!

భీము—అంతమాటయని యొరుల మనసు నొప్పింతురా! ఎంతయైన మనమే కష్టపడవల
యును. ఇది యంతయు నేల. ఒక్కముహూర్తము నన్ను విడిచిపెట్టుఁడు.

చ. మనలఁ బితృవ్యపుత్రులనమాయికుల న్నయిపంగ లేసియా
చెనఁటులఁ ద్రుంచి దోర్బలముఁ జేవయుఁ జేర్పడ దుస్ససేనుపు
త్రుని కిడి సర్వరాజ్యము విరోధములక్షణమునందుఁ గూర్చెదన్.
వెనుకను వారువారు నురిఁ బెట్టుకొనంగల రానిమిత్తమే.

ద్రౌప—అయ్యో! బిడ్డలకు వారిద్దఱికి శత్రుత్వముం గూర్పవలదు. అందఱును మనవలె నేయుండవలయునా!

సహ—అన్నయ్యా! తండ్రిలేనిబ్రదుకువలని ఫలము మనమనుభవించుచుంటిమిగదా!

భీము—"అవశ్యం పితురాచార" మ్మని యున్నదిగదా!

ద్రౌప—నాథా! తలిదండ్రులులేని బ్రదుకు పసివాండ్రకుఁ గష్టతరమైనది. మనమిందఱముండియు బిడ్డలను శత్రుమధ్యమున విడిచిపెట్టితిమిగదా! తండ్రిలేని యాబిడ్డలకుఁ బ్రాపెవ్వరు?

భీము—నీనువలంచినట్లు చేసితినా మనకుఁ బిమ్మట నడవియే రాజ్యముకాన మనబిడ్డలు మనతోడనే యుందురు

అర్జు—అప్పుడు మనపిల్లలకు "అవశ్యంపితురాచార" మ్మను న్యాయము పట్టును.

ధర్మ—వారినడవికిం గొనిపోవునియమము లేదు కావున నిచ్చట విడువవలసివచ్చినది.

ద్రౌప—అక్కటా! నాబిడ్డలకేమి యెగ్గువాడమునో!

భీము—తలిదండ్రులొద్దలేని బిడ్డలని మనకువలెనే—

చ. వినుమను నన్నముంగుడిపి వేమఱుఁ బాములనాఁకొమ్మటం
చొనఁగి జలాశయంబులను నొప్పఁగ మజ్జనమార్పుముంచుచు
న్నిసువుల పక్కలోన శయనించినయప్పుడు నారిమీఁదనో
వెసఁ జలివేయకుండ గటింపించెదరెట్టినిచండ్రనిప్పులన్.

ధర్మ—తమ్ముఁడా! నీవు ద్రౌపదికి భీతిఁబుట్టించుచున్నాఁడవు. అట్లెన్నఁడును జరగదు. ఒక్కనియమమునకుఁ గట్టువడినవారది గడచువఱకు రెండవదానిదల పెట్టరాదు.

సహ—వారాన్యాయము నతిక్రమింపనివారు.

అర్జు—ఏదియో! అన్నింటికి సమ్మతించి యిల్లు వెడలితిమి.

ధర్మ—నిజమే, ఇంతవఱకుమనము వాదించినదంతయుఁ బాలకి పీడింబడి వాదంబొకటియా. ఒక్కనామాట వినవలయును.

మ. మిము నా ప్రాణము లట్లుగాఁ దలఁచి పేర్మిం జూదమం దోడితిన్
సముతున్యత్యయత స్సహించి వనవాసక్లేశ మీరున్నచోఁ
క్రమ మొప్పన్ ధృతరాష్ట్రజాధములఁ బాఱంద్రోలి యీరాజ్యభా
రము మీపై నిడకున్న నన్బిలుకుఁ డీధర్మరాజాఖ్యచేన్.

భీమ—ఇఁక మాకు నోరెట్లాడును. అట్లయిన నాప్రజ్ఞ వినుండు. రాజ్యము సంపాదించు భారము నీమీఁదఁ బెట్టుకొంటివి కావున నీకు సహాయుఁడనై—

చ. హరి సనుదెంచినాఁ డనుచు నార్తవభాష్యన సత్యమాడి పి
ల్చిరి సభ కంతఁ బోక మెయి చీర నడల్పఁగఁ డంగి రొంటిమై
దురితము నాక యట్టి కురుధూర్తుల నూర్వుర నన్నదమ్ములన్
వరుసగ నస్మదీయగద పాలొనరించిన నేను భీముఁడన్.

అర్జు—బళే! అన్నా! భీమన్నా! మఱి నా ప్రతిజ్ఞ యిదె యాలకింపుము.

మ. కురుసుతు నొద్దఁ జేరి తన కుంగల పాండితి యెల్లఁ జూపి యే
పుర మనలం దొలంపఁ బలుపోకలు వోయెడు కర్ణుఁ గిట్టు యా
పరశుధరుండు భూసతియు బ్రాహ్మణపుంగవు లిచ్చినట్టి శా
పరనము లూఁతగాఁ బుడమి పాలొనరింపక యర్జునుండనే.

ధర్మ—శ్రీకృష్ణభగవానుండు సర్వదా మన పంతములం జెల్లించును గాక.

నకులసహదేవులు—(ఏకకంఠ్యముగ) అన్నలార! మా ప్రతిజ్ఞలను వినఁగోరెదము.

చ. అతఁ డొనరించునట్టిది సహాయమె యైనను దోషదూషితం
బతికఠినస్వభావయుత మాటను భ్రాతలు నల్లురు న్హితుల్
కృతపడ నీకుఁ దోఁచ దిటు నేగుమటంచని యుల్లసంబుగా
మతిఁ గరగించి యాశకుని మామను ద్రుంతుము మీరు సాక్షిగన్.

ద్రౌప—అపుడు నాపరాభవానలము చల్లాఱిన దనుకొందును.

పాండవు లైదుగురును—ఇంకను సందేహపడుచుంటివా!

(అంతట గుంతి ప్రవేశించుచున్నది.)

కుంతి—(ప్రవేశించి) నాయన్నలార! ఇంతదాఁక నావిచారము నే చేయుచున్నా
రా. వనవాసమున నొక్క గడియ గడచినను గడచినదే యనుకొనుచున్నదానను.

ధర్మ—నీయభిప్రాయమున కన్యథా కావించువారము కాము.

ద్రౌప—(అత్తసమీపమునకు వచ్చి దీనముగ) నీపుత్రు లేవురు వనికేగుచుండ వారి ప్రతిబింబములను నీయొద్దఁ బెట్టితిని. కాన నాకు విచారము లేదు.

కుంతి—వెఱ్ఱికోడల! తల్లివంటి దాన నెన్నఁడును గాకున్నను నేమియు నపాయము రాకుండఁ గాపాడెదను.

ధర్మ—అమ్మా! ఇంక మాకు సెలవొసంగుము. (ద్రౌపదితో) ప్రాణేశ్వరీ! పదపద!

కుంతి—నాబిడ్డలార పోయిరండు. తాపససహవాసమున మిమ్ము మీరు మఱచిపోకుఁడు.

ధర్మ—తల్లీ! ఇపుడంతటి వారమగుటకు శాంతి యెక్కడ.

భీమ—జననీ! నన్ననుగ్రహించి వనవాససుఖ మనుభవింపఁబంపుము.

కుంతి—తండ్రులార! పోయిరండు.

ధర్మ—అమ్మా! నీమనముల క్షేమ మారయుటకై నకులునిడుము—

గీ. బ్రహ్మచారులట్లు ♦ వ్రతనిష్ఠులట్లువే దాంతులట్లు నీదు ♦ నంతికమున
కరుగుదెంచుచుందు ♦ రాటవికులు వారి, నరసియుచటివార్త ♦ లంపుమమ్మ.

కుంతి—ఇదియును నాకుఁ జెప్పవలయునా. పోయిరండు. సుఖులరై పోయిరండు.

అర్జు—సర్వజ్ఞుఁడైన కృష్ణున కిది తెలుపనక్కఱలేదు గాని ప్రపంచధర్మముగ నెవ్వరితోనైన వార్తయంపుము. నాకనుజ్ఞ యొసఁగుము.

కుంతి—అట్లే కావించెదను. పోయిరండు.

సహ } నకు }—అమ్మా! అన్నలతోఁ బోవ మాకు ననుజ్ఞయిమ్ము.

కుంతి—(దుఃఖముతో) బిడ్డలార! మీయమ్మను నేను గాను. మీయమ్మయే యున్న నిర్భాగ్యురాలనగు నావలెఁ గొడుకుల నడవికంపుకొనునా. (అని కౌఁగిలించుకొని కన్నులు తుడిచికొని) నాతండ్రులార! పోయిరండు.

నకు } సహ }—దీనులై ధర్మరాజునొద్దికిఁ జని నిలుచుచున్నారు)

ధర్మ—(పట్టుకొని) ఈమాటలతోనే విడిచిపెట్టిన దనుకొంటిరా. వగవకుఁడు. మన కామె యెక్కడనున్నను బెనుప్రాపగుచుండును.

(తెరలోఁ గలకలము)

ధర్మ—(ఆలకించి) అమ్మా! నీవుచనవలయును. చూడఁగా నీకలకలము మాస్థితికై వగచు ప్రజలదై యుండనోపును. వారి నోదార్చి త్వరితముగ మేమేగవలయును.

కుంతి—(కన్నీటిం దుడుచుకొనుచు) హా! నాబిడ్డలార! సుఖులై పోయిరండు.

(అని నిష్క్రమించుచున్నది)

(మరలఁ దెరలోఁ గలకలము.)

ధర్మ — (ఆలకించి) ఓ పౌరులార! ఏమిది? అపచారము చేయవలదు. ఏమియు నా కోపము వలదు. (విని) బాగు బాగు! మీకు వనవాస క్లేశమేల.

గీ. ప్రజల యనురాగ మెప్పుడు రాష్ట్రమందు, నిల్పవలయును పెక్కురు నేలఱేండ్రు
చనరె బహు చక్రవర్తులు శాశ్వతములు, తనువు లే నెంతవాఁడ మీ తలఁపు విడుఁడు.

(తెరలో మరలఁ గలకలము)

ధర్మ — మీ యభిమానము నాకు విఘ్నకారి యగుచున్నది. నిక్కముగ నాపై ననురాగము గలదేని నా యీమాట మీరు వినవలయును.

శా. జనపతి తోలువాఁడును బ్రజల్ వృషభంబులు భూమి బండికిం
పున నయమార్గమందయిన ముందటికి సూతుఁడు గాక తొట్టెలోఁ
గనఁబడ వింతవాఁ డదరి గట్టులు పుట్టల వీడ్చు నెద్దులం
దున శకటంబు ముక్కలగుఁ దోడనఁ జోదకుఁ డీల్గుం గదా!

ఓ ప్రియమైన పౌరులార! అంతటితోఁ బోదు ఆ క్రొత్తవాఁ డెద్దులం బట్టి-

గీ. భయము దీర్ప శోకపడి యున్న బండిని, దిరుగు దీయలేక తిట్టుకొనుచు
మోదె నేని రెచ్చి ముందటికం బెను, వశము గావు మొదటి వానికైన.

ఈ యర్థముం జక్కఁగా గ్రహింపుఁడు. మీవలన రాజ్యమునకే కాదు, నాకును భవిష్యత్తునందు హానియున్నది. నాకడ్డు రావలదు. నా బోధను వినవలయును.

(అని యంజలితో నిష్క్రమించుచున్నాఁడు)

ఇది షష్ఠాంకము.

శ్రీసుకుమారమణాయనమః

దుర్యోధనాభిమానము.

సప్తమాంకము.

(అంతట కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు)

కృష్ణ—అర్జునదుర్యోధను లిద్దఱు నొక్కనాఁడె యీద్వారకకు వచ్చినారఁట. వచ్చుటకు గారణము నన్ను యుద్ధములో సహాయము చేయఁ గోరుటకై యున్నది. ఏమి జరుగునో చూచుటకై నేనీ శయ్యపై నిద్రించువాడపోలె యుందును, నాతల యంపి నొకపీఠమును గాళ్లకడ నొక్క యాసనమును గలవు. ఎవ్వరెవ్వరెట్లాసీను లగుదురో యెవరిహృదయము లెట్లున్నవో దీనివలన దెలిసెదను. (అని నిద్రనభినయించుచున్నాఁడు)

దుర్యో—(ప్రవేశించి) ఈతఁడు నిద్రించుచున్నాఁడు. లేచునఱకును బలరాముని యింటనో కృతవర్మగృహంబుననో యుండి వత్తమన్నను నేఁడే యర్జునుండును గృష్ణదర్శనమునకై వచ్చినట్లు తెలిసినది. కాన నేనిక్కడనే యుండెద. ఇచ్చట రెండుపీఠములు పెట్టఁబడియున్నవి. ఇంతవఱకుఁ బడుచున్న యవమానము సహించి నిరభిమానివలె నున్నను సాగినపుడేల విడువవలయును. రాజాధిరాజను గాఁబోవు నేనీ శిరఃపార్శ్వమునందే యుపవిష్టుఁడనయ్యెదను. (అని కూర్చుండును.)

అర్జు—(వినయముగఁ బ్రవేశించి నమస్కరించి) ఇది నిదురించువానికి మ్రొక్కుటవంటిది గాదు.

గీ. అఖిలభువననియామకుం◆ డైనవారికి, నిద్ర కెడమేది యెపుడుని◆ర్నిద్రవతియె
భక్తపాలనపరత న◆వ్యక్తుఁ డయ్యె, నిక్కముగ స్వీకరించు నా◆మ్రొక్కు లిపుడు.

(చూచి తనలో) నాకంటె సుయోధనుఁడు మున్నుగ వచ్చియున్నాఁడు.

గీ. బంధువని భావయుం చని◆పరమపురుషు, నెడల నాలస్యమొనరించి◆ చెడితి మేము
ముందు వచ్చినవారికె◆ ముఖ్యముగను, దోడు చూపుట న్యాయ్యమెం◆దులకునైన.

కాని మ్రొపాదములవైపున నున్న పీఠముపైఁ గూర్చుండి లేవగనే కనఁబడియెదను. (అని కూర్చుండును.)

కృష్ణ—(మేల్కాంచుట నభినయించి) అర్జునా! ఎల్లవారు సుఖులే కదా! నీవెపుడు వచ్చితివి?

అర్జు—(చేతులు మొగిడ్చి) భగవత్కారుణ్యకటాక్షమున వందఱుం గుశలము. ఒక ము
హూర్తకాలమయి దేవర పాదమూలముం జేరితిని.

దుర్యో—ఈతని కొక్కింత ముందుగనే నేను వచ్చియుంటిని.

కృష్ణు—(తిరిగి చూచి) ఓహో! సుయోధన! క్షేమమె కదా! రాజరాజు సుఖియే!

దుర్యో—(తనలో) తన్నుం బరిభవింపఁబోయితిమని యెగతాళి కాదుగద యిది.
(ప్రకాశముగ) నీదయచే నెల్లవారికిం గుశలము.

కృష్ణు—చ. అరమర లేక మీరలిటు • లైక్యమతి న్ననుఁ జూడవచ్చుటం
బరమహితంబు నాకుఁ • బెఱవారలపోలిక నన్నదమ్ములు
ద్ధురులయి వాదులాడుటని • దోషము వెన్కటి పన్ని కార్యముల్
మరలఁ దలంపకుండుఁడు స • మస్తజను ల్సుఖియింత్రు మీగతిన్.

దుర్యో—అది యట్టిద కాని మాకు సంధి పొసఁగలేదు. అచ్యుతా!

చ. తెలిసియు తెల్వి లేమినొ వి • ధింగడు వంగను శక్తి లేకయో
పలువురు స్వైరరీతిఁ బ్రతి • బంధము చేయుటనుంటనో యటు
ల్జలిపితి నద్ది వారలకు • జన్మశతంబులకైన మానసం
బుల విడఁజాల దట్టి యెడఁ • బోరఘటిల్లక సంధియెట్లగున్.

అర్జు—సంధి చేయవచ్చినవారి మాటలు విననఁబోనఁగకపోవునా!

గీ. కర్ణుమాటలట్లు • కర్ణరంజకములు, పరులవయ్యె నేని • జరగ కేమి
తండ్రి లేదు దైవ • తంబును లేదు న, సేమిరా యటన్న • నేమిసాగు.

కృష్ణు—ఎట్లు! మీరిరువురును సఖ్యముగ నాయొద్దికిం జెప్పవచ్చిరని తలంచి సంతసిం
చుచుంటిని.

దుర్యో—విధిబలీయ మగుటచే మీవంటివారిమాట వింటిమి మఁటివను గౌరవము మా
కుఁ గలుగలేదు.

కృష్ణ—సుయోధన! నీవు చెప్పినది సమంజసముగా లేదు. నీవు వారియెడల నొనర్చిన
వి నీమనన్నన కెగ్గులనియే తోఁచియుండును. పాండవులకు మాత్ర మట్టితలంపు లే
దు. పరులు కూడ నిన్నెగ్గుచేయుచున్నాఁడవని దూషింపమొదలిడిరి గాని వారు
నీసహవాసదోషమునకు ఫల మిదియని వగచుచున్నారు. మనసా నీపై వారికిఁ గ్రోధ
ములేదు. ఈమాటలు సుదృఢం బనుట కొకటిరెండు మాటలు చెప్పెదను వినుము:—

మ. అనుఁగు మిత్రుల బోధమీఁదట నర • ణ్యావాసులం గేలిసే
యను మీ రేగిరి నాఁడు లోపడిరి దై • న్యంబందు; వారేవురు

న్మనమున్ దెట్లు తలంచిరో కనుము గంధర్వాళినోడించి ని
న్నను నీవారిని నుద్ధరించిరది యెందుం గ్రోధకృత్యంబొకో ?

మఱియు నేకళనుండి యట్లు కాపించిరో గాని మాపై వారికి జన్మశతంబులకైన విడువ రాని వైరముండినయందు వేని—

ఉ. వైరులు చేయు కార్యమెది ? వారివధించుటె యాఁగదా సదా
మీరలు చేతఁజిక్కి మిసిమింతులు గాకను జంపకుందురే
యూరక మోహనాస్త్రమున నుర్విఁబడం దలగోయఁజాలరే
చీరలు కోసి తెత్తురె సహించుము వారికిఁ గ్రోధ మెక్కడో !

ఇంకొక్కటి యాలింపుము—

క. నను నాఁడు సంధిసేయుం, జనుదెంచినఁ గట్టివేయ నమకట్టిరి నే
ననవనె మిము ఖండింపనె, కనకుండినఁ గ్రోధరహితగతి వారియెడన్.

పాండుసుతులకేకోశమందును నీపై నసూయ లేదు. ఇప్పటియుద్ధమైనను నీవు వారికిఁ బాలీనికారణమున దానిని రాఁబట్టుకొనుటకై కాని మిమ్ముఁ జంపవలెనని యెంతమాత్రమును గాదు.

దుర్యో—వాసుదేవ! జ్ఞాతిగుట్టు నరఁటికట్టును విడువవందురు.

కృష్ణు—పరులమాటలతో నేమి ప్రత్యక్షముగ నీవిషయములో నెట్లున్నదో చూడరాదా! అభిమన్యుని పెండ్లిలో నీమాట పుట్టినపుడు విరాటుపురోహితు సంధిమాట లాఁడఁ బంపునపుడె నేనువలంచితిని. నాతలంపున కన్నగారు విముఖులగుటచే నొండాడలేక నేన వచ్చితిని.

ఉ. మించినదేమి మీకు మఱి మీకును సఖ్యము గూర్చెదన్నమం
బంచిన భూమిలోసగము పాలనుమాటయులేదు తోఁచిన
ట్లెంచి యొసంగు మంతయుని యింతయటంచను వాదులేదు వా
రించుకయేని యొండనక యిష్టపడంగల రేనుజెప్పినన్.

సుయోధన! మఱియొక్కటి యాలోచింపుము. యుద్ధమున నెవ్వరు నొవ్వకుండఁ జావకుండ జయము రాదు.

శా. పాలీకుండ రణంబొనర్చినను సంబంధు ల్నపుత్రస్నిహితుల్
నేలంగూలెద రంతఁ బాడుపడమిన్నీవేమి వారేమి యే
లీలం బాలనసేయ సంతసము గల్గించుం జగంబెందునం
జాలున్నానిసి మిత్రుఁడాశ్రితుఁడుసేనల్సేవకుల్నిచ్చోన్.

గీ. ధనముపోయినఁ గ్రమ్మఱ ధనమువచ్చు, బలముపోయినఁ బదపడి బలమువచ్చుఁ
ప్రాణములుపోయె నేని నెవ్వరికినైన, రావనుచుఁ బోరఁగా ధర్మరాజు వెఱచు.

అని నిజమైనదియే.

ఉ. నీవిడకున్న లేఱుయువ నింగడియింతురు వారలేవురున్
వేవురుగూడిరేని నినుఁ బిల్కువఁ జేసినఁ జేసనార్థులే
నీవు నదేతలంపు మన నింబడఁ బార్థులఁ జేసి తెత్తువే
రేమపగఁ బ్రాణహానికి సహింతురె రోగులు వృద్ధులేనియున్.

ధర్మశాస్త్రములలోఁ గూడ నిట్లుండును—

ఉ. కప్పను బాముపట్టిన నొకానొకపోరము వెట్టి దానిచేఁ
గప్పఁ దొలంపనొప్పు నురగంబును జావదుఁ గప్పచావదున్
గప్పలు పాముమేఁతకె జగంబునఁ బుట్టినవంచు నెంచినన్
దప్పగుఁ బ్రాణరక్షణ విధంబులనేకగతిం గనంబడున్.

రాజులు శాస్త్రములు చదివియును రాజసగుణాధిక్యముచే వీనిందలంపరు. ధర్మజుండెట్టి నది క్షత్రియజన్మమైనను నితరరాజులవంటివాఁడు కాఁడు. ఎల్లవారు సుఖులైయుండవలయుఁ దమకు నైశ్వర్యాభివృద్ధి కావలయుఁ ననికోరును. పరులకు సుఖదంబులైన యైశ్వర్యంబులఁ దృణీకరించును.

గీ. అతనిహృదయంబు వేఱువేఱతనిసోద, రులదని తలంపకుము యేపురకును సమాను
లందు సందేహమనుచు నావంత లేదు, కలిగినను నాదుమాటకుఁ గట్టువడరె!

అర్జు—కృష్ణ! ఒకరిచేఁ జెప్పించుకొనుట మాలో మాకుఁ గూడదనియే యెల్లపుడుఁ దలంతుము. అట్టిచో నీవు చెప్పినపుడు ప్రాణములు పోవు పనియైనను మానుపలుకుదుమా!

దుర్యో—(ఆలోచించి) మాధవ నీవుచెప్పినది వాస్తవమే కాని—విరోధించి—

గీ మరలసఖ్యంబు సేయు నా మనసురాదు, లోకనిందకుఁ బాలౌదు నీకటాక్ష
మెట్టులుండిన నట్లగు నింతవఱకు, సర్వసన్నాహమయ్యెను సమయమునకు.

కృష్ణ—నీవు వెఱ్ఱివాఁడవు. విరోధించి కూడిన వారులేరా సన్నాహపడినను యుద్ధము మానుట మేలుకాదా! జనులు సుఖింతురు. మీయిరువురిలోఁ బూర్ణముగ విరోధమే లేదు. వారెట్లయిన నీతో సఖ్యపడనే మనసుపడుచున్నారు.

దుర్యో—నారాయణ! నామనసు మాత్రము మరలుటలేదు.

గీ. నీసహాయంబుఁ గోరుచు నీసమీప, మునకు వచ్చితిఁ బార్థుఁడు వెనుక వచ్చె
నెవరిపై నీకుదయ యున్న నవధరింపు, వారిపక్షంబు సంధికి వలను లేదు.

కృష్ణ—నీకు వలను లేదేమో కాని సంధికి వలను గలదు. తలంపుండిన నెట్లయినఁ గావింప వచ్చును.

గీ. ఎఱిఁగి యూరకయుండుట హితము గాక, పల్కుచున్నాఁడఁ జెడనాడ వలదు లెస్స
యోజనయొనర్చి చెప్పు మీ వొకటి రెండు, నాళ్ళలోపలనే జననాశమేల.

నీవు నాకంటెఁ జిన్నవాఁడగుటచే నొత్తిపల్కుచున్నాను.

చ. ఒడఁబడితేని సంధికి మహోచ్చగతిన్నిను రాజుఁ జేసి యే
ల్బడికి నకంటకంబుగను బాండవులం బయికాపు వెట్టి భీ
ష్ముఁడు గురుఁడు న్యుధిష్ఠిరుఁడు నూరెల నీకనువైనమార్గము
ల్నుడువుచునుండ నేనును ననూనమతిం బరికించుచుండెదన్.

దుర్యో—(తనలో) ఆది నాకవమానకరము గాదా! నేను నాతమ్ములు నంతయుం బేదలమా.
(ప్రకాశముగ)

ఉ. ఓడితి నేను మంచి విన నొల్లక నాసిలినట్టివారిఁ గో
వాదుకవత్తు నేను బెఱవారలు నన్నిని యట్లు చేయఁ బో
రోడక యుండ నాతరమె కోయది పట్టిది వట్టి మాటయే
గోడును లేకయుండునటు కుంతికుమారులఁ బ్రోవు మాధవా!

అర్జు—మేము జీవించియుండి యనుభవించునది యేమి.

గీ. ఇతఁడు మనవాఁడు భాగ్యమెంతేని గలఁడ, టంచుగనుఁగొని యానందమందు బంధు
లాప్తు లెందును లేకున్న యతని వైభ, వంబదేటికి జీవచ్ఛవంబు వాఁడు.

కృష్ణ—అర్జునా! ఇఁకఁ దెలిసినది. నిర్బంధించినను విని నట్లు లేదు. ఈతని కనిష్టముగు నీప్రసంగము గట్టిపెట్టిన మేలు. (దుర్యోధనునితో)

ఉ. భూమిభరంబు దీర్పుటకుఁ బోరొకఁ డౌనని యాలకించితిన్
నా మది నంతనుండియుఁ బెనం గొనె మీదు వివాద ఖేదము
ల్గోముగు రాజపుత్రులను లోకము గోరును దుష్టశిక్షకై
వేమఱుఁ జెప్పిన న్విడువ వేగద నీపెను వెఱ్ఱి కౌరవా!

ఇపుడు నీయభిప్రాయమేమి?

దుర్యో—నాపక్షమున రణంబునకుఁ దోడు రమ్మనుటయే.

కృష్ణ—ఇరువురు నొక్కసారి వచ్చి యడుగుచుండ నేమియుం దోఁచుట లేదు.

దుర్యో — ముందు నేను వచ్చియుంటిఁ గాన నాపక్షమున వచ్చుట న్యాయము.

కృష్ణు — నీవే ముందువచ్చియుండవచ్చుఁ గాని పార్థుఁడు ముందగపడెను. అదియట్లుండనిమ్ము.

ఉ. అన్నియుఁ జెప్పిన న్వినని యాతనిపక్షము వోయి చూచుచుం
బన్నము లందనేల; మును వచ్చినవారిని మాని పార్థులం
దున్నులువం జగంబునను దోషిగ నెంచును; మిత్రులంచు నే
నిన్నిదినాలనుండి యిపు డేగకయుండిన వారు నవ్వరే.

ఇంతకంటెను ముఖ్య మొక్కటి గలదు.

గీ. ఏను బాండవపక్షమం దెల్లజనులుఁ, బల్కుదురు నన్ను గారునీ పక్షమంచు
విదితమేగద యట్టిచోఁ గదనమునను, ముందు మాయిద్దఱికివచ్చుఁ బోరునిజము.

కావున నేనును నన్నగారివలె నెవ్వరిపక్షమునను రాను. వచ్చినను నాయుధముపట్టను. వలసె నేని పదివేలు నారాయణగోపాలురను నాబలముం దీసికొమ్ము. అర్జునా! రణధర్మముంబట్టి ముందువచ్చిన వారికిఁ దోడ్పడుట న్యాయము. ధర్మరాజు నీవిషయమున నన్నుక్షమింపఁ బ్రార్థింపుము.

దుర్యో — శుద్ధబుద్ధస్వరూపముగల దైవము వచ్చినను బ్రయోజనమేమి. ఏమూకయో సేనయుండుటమంచిది. (ప్రకాశముగ) మాధవా! యిది నాయెడలఁ బ్రసాదము. నాకు సెలవిమ్ము.

కృష్ణు — నాయందాగ్రహమువలదు. మీయయ్యగారిని సమాధానపఱపవలెను.

దుర్యో — దీని కాగ్రహమేల. (నిష్క్రమించుచున్నాఁడు.)

అర్జు — కృష్ణా! నిన్నాఱసి పల్కుటతగదు ప్రతిజ్ఞాభంగము చేసికొమ్మనుటకు నే నెంతటివాడను

గీ. నీవు నిలిచి యున్నచో నెలవున జయము మొందు, వలదు రణము సేయవచ్చి నాకు
నూఁతగాఁగ నిలుము యుద్ధపరిషీణుల, మేము గలుగ నీకు నేటి కయ్య.

ఉ. నీవటు చేతనే కదము నిప్రికరంబులు మెచ్చఁగాఁ దపం
బానటఁ జేయ నిందుఁడు భయంపడి నన్గొనిపోయి స్వర్గవు
త్యాదరుఁడై యొసంగె వివిధాయుధము ల్నరు లెవ్వరేని యుఁ
న్నాదగు ప్రాపులేక చన నేర్తురె స్వర్గము మానుషాకృతిన్.

ఉ. నీకరుణాకటాక్షమున నేఁగవ శంకరునంతవానితో
డీకొని బల్మి చూపినఁ గడిందిగ నాఁడయి మేలుచూపి గా
రీ కమలాక్షితోడను గిరీటి చుమా యితఁ డంచుఁ జెప్పియ
స్తోకముదంబున న్నిపురిఘాతన పాశుపతాదు లిచ్చుటల్.

ఉ. ఈగతి నీకృపారసము నీశ్వరు సత్కరుణామరందమా
యాగభుగీశ్వరాత్తము దయామృతముం గడుపార గ్రోలినే
నేగతిఁ గూల్పలేనొ రిపుబృందము నీవటు చూచుచుండుమా
సాగరణంబునందు బలసారము లెవ్వరి వెట్టులుండునో.

అమృతా! నీవాయుధము ముట్టననుటచే సంతసమే కలిగినది. కాని—

శా. నాపైఁగల్గిన వత్సలత్వమునఁ గర్ణప్రౌఢికిం గూర్చెఁ దా
శాపంబుల్ గవచంబుఁ గుండలములుఁ గత్తు దేవ రూపంబునన్
బాపెన్ముక్రుఁడు కర్ణుఁ ద్రుంచుట తృణప్రాయంబు నాకిప్పు డా
నాపూర్ణప్రతిభాఢ్యు మార్గణమికిన్ బ్రాప్తించు దుఃఖాశ్రువుల్.

కృష్ణ—ఏమి! కర్ణుఁ డెంతవాఁడో నీ వెఱుఁగవు. ఇప్పటి స్థితిలో నీవు గెల్చుకొనినఁ బూర్ణప్రతిభావంతుం గెల్చినట్లె సంతసింపవచ్చును. దుర్యోధనపక్షమునం గల వారిసంగతి దేవరవాక్యమైనం జెప్పుచున్నాఁడను.

చ. తొలి పదినాళ్లు భీష్ముఁడును ద్రోణుఁడు పిమ్మట నైదునాళ్లు నా
వల దివసద్వయంబు బలవంతుఁడు కర్ణుఁడు మీఁదినాఁడు శే
షిలిన బలంబు రాజును నిశీధమునందును బోరుచేయుఁగాఁ
గలరెటుకాచుకొందువొ వికస్వరధైర్యత నప్రమాదివై.

అర్జు—పదునెనిమిది నాళ్లుయుద్ధమా!

కృష్ణ—పార్థ!

చ. తెలిసినదే కదా మహిమదేవనిభుండగు భీష్ముఁ గూర్చి యీ
యిలఁగల శూరశేఖరుల కెల్ల గురుండు గురుం డటంచుఁ గ
ర్ణులసిత తేజమన్న నరుణుండె సముద్భవమైనయట్టుగా
దలఁపుము సైంధవుండు పితృవత్తవరుం డని నీ వెఱుంగవో.

గీ. కృపుఁడు కృతవర్మ శల్యుండుఁ గీర్తనీయు, బలులు సౌబలుఁ డసవృషసేనులతులోక్ర్య,
సోమదత్తుండు బాహ్లికుఁ డామహోద, యుండు భూరిశ్రవసుఁ డసాధ్యుండు బలిమి.

గీ. ఎంద ఱెందఱు సాహసమై యేగుదెంతు, రోమహీశులు వారికే భూమివారొ
మఱచినార మశ్వత్థామమాట యతఁడు, ద్రోణపుత్రుండు తలఁప రుద్రునకు సాటి.

మఱియుఁ గామక్రోధముల యేకత్వమునఁ బ్రభవించినవాఁడు.

అర్జు—అనంతా! ఇప్పుడు నాకీ ఓటికిమందు వోసి కలంపకుము.

కృష్ణ—ఇది భద్రముగా నుండుమని చెప్పుటగాని భయపెట్టుటఁ గాదు. సుయోధను నిఁకఁ రణంబుడుగు మనుటకును గాదు.

అర్జు—నీవొద్దనిల్చి నావీరవిహారముఁ జిత్తగింతువుగాక!

కృష్ణ—యుద్ధమున నీతోఁ దిరుగుచుండనా! అదియెట్లుపొసఁగును.

అర్జు—రథముపై ప్రక్కనుగూర్చుండి యూరయుచుండిన నీప్రతిజ్ఞకు భంగమగునా?

కృష్ణ—లేదుగాని యప్పుడపుడు నీకుఁ జెప్పఁదలఁచిన మాటలకు సూతుఁడడ్డువచ్చునేమో.

అర్జు—అట్లయిన సూతుని మాన్పి నేనే రథమును నడపుచుండుదును.

కృష్ణ—(ఆలోచించి) సూతకృత్యమాయుధరహితముగనుక నేనే యాపనిం గావించెదను.

అర్జు—ఇఁక నేమి! త్రిలోకములంజయించెదను. అప్పుడు నాకీకౌరవసేనయెంత. కౌరవులెంత? పైవారింగూర్చి వెఱపులేదు. ఏమందువా! భీష్మునికై శిఖండియు, ద్రోణునికై దృష్టద్యుమ్నుఁడును, కర్ణునికి నేనును, శకునికై నకులును, దుర్యోధనాది భ్రాతృశతమునకు భీముఁడును శల్యునకు ధర్మరాజును గాచియుందుము. తక్కినవారి కప్పటి కప్పుడు పోలినట్లు చూచుకొందుము. సంశప్తకుల, సింధురాజును నెక్కుడుగా నాముసునుమునఁ బడవైచికొందును.

కృష్ణ—మఱియెవ్వనిం బిలువఁ దలఁచినవారికై పోయిరమ్ము. నేనప్పటికి వచ్చెదను.

అర్జు—ఇంక నెవ్వరిం బిలువను. వారిదెసకుఁ బదునొకండక్షౌహిణులును మాదెస నేడక్షౌహిణులును జేరుపఱుకుఁ గష్టమైనది.

కృష్ణ—కావున నే మన మప్రమాదులమై యుండవలయును. మాయన్నగారెందును జేరక తటస్థులైయున్న కతన మీకంత యేసేనచాలును. (ఆకాశము చూచి) ప్రొద్దు లేదు. రారమ్ము. అవసరప్రయత్నములు గావింతము.

(అనినిష్క్రమించుచున్నారు)

(అంతట తొడలు విఱిగిన దుర్యోధనునియొద్దఁ గృష్ణుఁడు, ధర్మరాజును బ్రవేశించుచున్నారు)

ధర్మ—దుర్యోధన! నీపంతము నెగ్గినదా! ఇదియంతయు నీనహవాసదోషమునకు ఫలమని నమ్ముము.

కృష్ణ—యుధిష్ఠిరా! నేనీతనితో ద్వారకవచ్చినపుడు—

చ. చిలుకకుఁ జెప్పినట్టులు సచింపఁదుచింప వదేమిపాపమో
చిలుకలపల్కులట్టులు సశేషము లేకయ వ్యర్థమయ్యెనా.

పలుకులు; పాలుమాట భగవంతుఁ డెఱుంగును బోవమానుమా
వలనిఁక నీదు చిత్తమును వారలభాగ్యమునందు వేఁడెదన్.

దుర్యో—లోకమునం దెవ్వరి ప్రతిజ్ఞ వారు చెల్లించుకొనుట మంచిదని నా యభిప్రాయము.

ధర్మ—అన్యాయమునందును బ్రతిజ్ఞయేనా!

కృష్ణ—ఆహా! తనకుఁ దోఁచినదే కాని పెద్దలమాట వినరాదని శాసనము చేసి పోవుచున్నాఁడయ్యా!

దుర్యో—(తొడలు తాఁకికొని యుస్సురనుచున్నాఁడు)

ధర్మ—(దుఃఖముతో) తమ్ముఁడా! మొదటినుండియుఁ జలపాదివైతివిగదా! ఇది చూడఁగా—

మ. మదిమాపైఁ గలయీర్ష్యనుండ వచియింపన్ జాలఁ జూపోపకా
మమునల్లన్ గనులేనివారి మదియుం బ్రేల్పన్ ఘోరదుఃఖాబ్ధిలోఁ
బొవలింపంగఁ దలంచి కావలయుఁ; నీ పట్టిన్న దుమాటన్న వా
రెవరాడంగ నడుగులైరె యిది యేమీ దీర్ఘకోపంబయో!

కృష్ణ—సరియే. నీవనినట్లే లోకమునందు—

ఉ. ఎవ్వరు నీమశాసనము నించుకయేనియుఁ దాఁటకుండఁ దా
మెవ్వరు చెప్పిన న్వినక యేచరియించిన నిన్నుఁబోలె వా
రివ్విధినే ఫలంబు గడియింపఁగవచ్చును గాదె యేదినీ
వెవ్వరిఁ బాటిసేయక యహీనపుఁ బంతము నిర్వహించితే.

దుర్యో—భీముదుష్టగదాఘాతమున బాధింపఁబడు నన్ను రేపి మీరల్లనం బాడుటచేసి
మ్ము నేను మాలనాఁడనలసివచ్చుచున్నది.

ధర్మ—వెఱ్ఱితమ్ముఁడ! ఎన్నఁడు నీవు మమ్ము గౌరవించినావు. మాకా భయము లేదు. నేఁడైన మన మిరువురముఁ జాలసేపు సంభాషింతము.

కృష్ణ—ఏమి! కన్నులకంటెఁ జెడిపోయినామా! మనమాట యొక్కటివినిన నింతవఱకు రాదు.

దుర్యో—నా పంతము నేను న్యాయముగ నెగ్గించుకొంటిని. లోకమంతయు నన్నన్యాయముచేసెను.

కృష్ణ—ఏది మా యన్యాయముం గొంత చెప్పుము. ముందు జాగ్రత్తగా నుందుము. కృష్ణుఁడు వచ్చెనని ద్రౌపదిం బిలిచి రజస్వలం బరిభవించుట మీది న్యాయమే కదా!

దుర్యో—గౌరవముగాఁ బిలిచిన నన్నుఁ దప్పించుకొని హీనకార్యమైనను బార్థునకు సూతకృత్యము చేయుట నీది మొదటి న్యాయమేకదా!

కృష్ణ—దుర్యోధన!

మ. అది నేఁ జేయుచుంటినో మొదటన్ వైరియేల నన్గోరవో
కదనం బన్నను వీఁడు భీతిలియె నిక్కంబేల నాకంచు నీ
మది నూహించితి మాటకైన నను రమ్మంటివే కొంటివా
పదివేలుం బలఁగంబుఁ జాలు నిటు చావంబోవుచుం దూషణల్.

ధర్మ—భూశయనము చేసినప్పుడుఁ గూడ నారచూపినఁ బీచను మూర్ఖునివలె నీపలుకుట నాకు దుఃఖముం గలిగించుచున్నది. ఏదీ, మా రెండవయన్యాయము.

దుర్యో—అంతయు నన్యాయమే. మీరే కాదు, నావారు నన్నన్యాయము చేసినారు.

కృష్ణ—అది యెట్లో! ఆస్వామిద్రోహు లెవ్వరు చెప్పుమా!

దుర్యో—ఎవ్వరా! నారాయణుఁడు ధర్మరాజు నను నట్లే తీయుతీయని పేరులు గలవారె.

కృష్ణ—గుణము కనఁబడవలయు గాని పుట్టుకతో వచ్చినపేరు లానవునకుఁ దోడుపడును. అట్లయిన నేదీ మీదుర్యోధనసుయోధన దుశ్శాసనాది నామముల పౌరుషము?

దుర్యో—మ. తనగుట్టంతయు నిచ్చె భీష్ముఁ డటులీ ధర్మస్వరూపుండు వేఁ
డిన ద్రోణుండును వైదికంబు విడకుం డెన్ శల్యుఁడో పాండునం
దనపక్షంబయి పార్థుఁ గూర్చి యలయిం ద్రస్వామి యల్లేర్చి క
ర్ణుని గ్రుంగించెను, భీమ న్యాయమున నేనుంగూలితిన్ భూమిపై.

ధర్మ—తమ్ముఁడా నామాట వినుము.

ఉ. ఏగతి నెంచ జెండలో మహీశులు బంధువు లాప్తులున్ననుం
బాగుపడంగ జెప్పిన సెబాసని యన్నియునీవు నచ్చవే
యోగయినంజగంబునను యోగ్యులనుం బదిమంది సెప్పిరే
నాగతి మానుటొప్పదె వినన్సహియింపవుగాక యెప్పుడున్.

కృష్ణ—అంపతి మీఁద నన్నిదోషములుఁ గనఁబఱచినాఁడు గాని కర్ణుఁ డొక్కఁడె యాయనకు నిర్దోషిగా నున్నట్లున్నది.

దుర్యో—నిశ్చయముగ స్నేహితుఁడైనను బంధువైనను గర్ణుఁడే. కాని యాతనికి నన్ను గెల్పించవలెనని యున్న నింద్రునకుఁ గవచకుండలము లిచ్చివేయునా యని యొకసందేహము పుణ్యమో పాపమో తోఁచుచున్నది.

కృష్ణ—ఇఁక శకుని యొక్కఁడున్నాఁడు. ఇతఁ డెట్టివాఁడో.
ధర్మ—"సర్వనాశాయమాతులః" యని పెద్దలు చెప్పుదురు గదా!
దుర్యో—ఆతఁడు నాకేమి యొగ్గు చేసినాఁడో గ్రహింపఁజాలను.
శకుని—(జీఁకటి గ్రమ్మించి పిశాచాకారముగ నాకాశమున నిల్చి పెల్లని స్వరముతో) ఓదుర్యోధన! ఓకృష్ణ! ఓధర్మరాజ! మీసందేహమును విడఁజెప్పుచున్నాఁడను. ద్వాపరము మాఱుటయుఁ గలి ప్రవేశింపఁ బోవుటయు మీకుఁ దెలిసినదియేకదా! భూదేవి నాభారమును మాన్పుమని బ్రహ్మను బ్రార్థించుట విన్నారు గద! అందులకని మనమందరమును భూమిం బుట్టితిమి. గాంధారిపైఁ గ్రోధమున మాతండ్రిం జంపవచ్చి యీదుర్యోధనుఁడు మాయన్నల నూర్వుర నిద్రించు వారిం గడపినాఁడు. తపశ్శాలియగు మాతండ్రి ప్రాయోపవేశమున మృతినొంది తన వెన్నెముకచేత పాచికలు చేయించి జూదమాడించి పాండవులకు గోపము పుట్టించి నీయన్నలం జంపిన దుర్యోధనాది భ్రాతృశతమును పాండవులచేతఁ జంపింపుము, నీపగయుం దీఱును. భూభారముం దగ్గునని చెప్పినకతనఁ దండ్రియానతి నెఱవేర్చితిని. మనుష్యునకు జావు నిక్కమగుట నేనునుం గూలితిని. కీర్తి శాశ్వతము గాని ధనాదులు గావు. మీరీమాటలం బట్టి యన్నినీతులు నూహించుకొనుండు. నాకనుజ్ఞయిండు.
కృష్ణ—దుర్యోధన! వింటివి గద! ఇఁక నేవారిని నిందింపఁ దలఁచితివో చెప్పుము?
దుర్యో—సంసార మిట్టిదికదా యని యెఱుఁగఁజాలని నన్ను నేనే నిందించుకొందును.

(అని ప్రాణము విడుచుటకై నిశ్చేష్టుఁ డగుచున్నాఁడు)

(తెరలోఁ గలకలము.)

కృష్ణ—యుధిష్ఠిరా! ఒడలెఱుంగని సంతోషములో దుర్యోధనుండు పడినప్పటి నుండియు భీమాదులు నీకుఁ బట్టాభిషేకముసేయు సంభారములు సమకట్టుచున్నారు విను మదె వారి యుత్సాహధ్వనులు.
ధర్మ—ఇపుడు నేనేమి చేయవలయును?
కృష్ణ—పట్టాభిషిక్తుఁడవై హస్తినాపురమునకు జనవలయును.

(అంతట భీమాదులు నలువురును, ధౌమ్యుఁడు, పౌరులుఁ సాత్యకి పట్టాభిషేకసన్నాహముతో వచ్చుచున్నారు)

ధౌమ్య—యుధిష్ఠిరా! కృష్ణానుగ్రహంబున రిపుమర్దనం బొనర్చి జయముం గాంచితివి.
ధర్మ—గురువర్య! మీరును దీనిని రిపుమర్దనము క్రింద నే భావించుచున్నారా!
భీము—(తనలో) అన్నగారికి శ్మశానవైరాగ్యము కలుగుచున్నది కాఁబోలును.

కృష్ణ—ధౌమ్యాచార్య! మాటలకంటె ముందు మనసన్నాహము మనము చేయవలెను

ధౌమ్య—అన్నియు సిద్ధముగా నున్నవి.

మ. ఇదె వాఃపూరితకాంచనాంచిత ఘటంబు

(అని తన చేతిలోని దానిం జూపును.

ఈరెండుఁ బూవండ లీ

యదె సౌవర్ణమణిప్రకల్పితము దీప్యత్పట్టమాభీము చే
తిదె సౌభాగ్య కిరీటమల్లదె కదుం దీపించుదండంబు పె
ట్టెదు డా పార్థుఁడు పట్టె నాకవలు పాటించి ట్టి రారాత్రికల్.

(అని యుంపటిం జూపుచున్నాఁడు)

కృష్ణ—(భీముని చేతికిరీటమందుకొని ధర్మజు తలంబెట్టి పూదండలు మెడవైచి తా: దండము చేతికిచ్చి) ధౌమ్యాచార్య! జలంబులభిషేకింపుము.

ధౌమ్య—(మావిడాకుతోఁ జల్లును)

"శ్లో. యత్రయోగీశ్వరః కృష్ణోయత్రపార్థోధనుర్ధరః
తత్రశ్రీర్విజయోభూతిః ధ్రువానీతిమతిర్మమ."

(అనిచదువును)

(ఇప్పుట నకులసహదేవులు నీరాజనము నిచ్చుచున్నారు)

ధౌమ్య—నిత్యశ్రీరస్తు! నిత్యమంగళానిభవంతు!

కృష్ణ—హస్తినాపురాధీశ! అని మ్రొక్కుచున్నాఁడు.

భీము—(ధర్మజు నుద్దేశించి)

గీ. చిన్నతనము చేతఁ బన్నము ల్వడియుంట, దూరదృష్టి లేకఁ దోసమంచుఁ
దెలియలేక మిమ్ముఁ దిరస్కరించితిం గొంత, కరుణఁ జూచి నన్నుఁ గావవలయు.

(అని మ్రొక్కుచున్నాఁడు)

కృష్ణ—తనతప్పులన్నియు నీకు గానికపట్టిన యీభీమసేనునకు ధృతరాష్ట్రిసమక్షమున యౌవరాజ్యమిచ్చి గౌరవింపవలయును.

ధౌమ్య—తథాస్తు.

అర్జు—గీ. అధికగర్వమునను హంభావమున నొప్పు, లేని కాణమునఁ నేనొనర్చి
నట్టిలోపముల సమస్తము క్షమియింప, నీక చెల్లు మేదినీశ శ్రేత!

అని నమస్కరించుచున్నాఁడు)

ధౌమ్య—స్వాతిశయము పోనాడుకొనుటకై మీరను మాటలేకాని క్షమింపవేఁడుకొన వలసినంతటి యపచార మీరీరాజునట్ల నెన్నడు నొనర్పరు.

ధర్మ—తమ్ములారా!

చ. కదలిన నేమనుష్యుఁడను • గానను బెట్టుఁగనన్నుఁ బెట్టి నా
వెనుకను మీరె సర్వమును • భీకర లీలల నోర్చినారు నేఁ
గదనమునందుఁ జేసినది • కాన నొకింతయు మీరుగూర్చి రీ
పదవిని మీవశం బయితి • బాటిగ నన్నడపింపుఁ డింకే.

ధౌమ్య—పాండుసుతులార! అన్నగారంత భారమును మీమీఁదనె యుంచినారు.

కృష్ణ—ధర్మరాజునకు ధర్మార్థ కామమోక్షములవంటి మీ నలువురును దోడ్పడి రే
లించి సౌఖ్యపడుండు. పాండుపుత్రులారా! మీకష్టంబులు గట్టెక్కినవి.

చ. తలఁపకుఁ డీర్ష్యచే నొరుల • దండనసేయుఁగ దుష్టమిత్రులం
గలనయినం గడింపకుఁడు • గాఢపు నెచ్చెలికైన నేర్పునన్
దెలిసి బహిశ్చరిత్రమును • ద్రిప్పకు పెద్దలమాట పాటిగా
మలయుఁడు కూడు నేదురభి • మానము సఖ్యము నొంది యుండుఁడీ.

ధౌమ్య—కౌంతేయులార! యీమాధవు నీతివాక్యములే మీ కూఁత యగుంగాత!

సాత్య—యుధిష్ఠిరమహారాజ! సాత్యకి మ్రొక్కులస్వీకరింపుము.

ధర్మ—మీయన్నదమ్ముల యాదరణమే నాకీయున్నతపదవికిఁ గారణము.

కృష్ణ—ఇంకిట నేమిపని? మీమీవాంఛితములు చేకూరినవి. మీప్రతిజ్ఞలు చెల్లినవి-
మఱి మీకేమి కావలయును.

పాండవులైదుగురు—నీకటాక్ష మొక్కటియే.

ధౌమ్య—తథాస్తు.

(అ) యందరును నడచుచుండఁగా)

"యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోస్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్."

(అ ... ను స్మ్రరించుచున్నారు.)

ఇది శ్రీరామ ... మణచరణారవిందమిళిందంబగు
శ్రీ ... సూర్యరాయ విరచిత
దుర్యోధనాభిమాననాటకము
నందు సప్తమాంకము.